Published from Ananthapuramu

PRGI NO:APTEL/2023/90641

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




అనంతపురము ANANTHAPURAMU | సంపుటి:03 Vol.No.03 | సంచిక:44 Issue No.44 | శుక్రవారం Friday | అక్టోబరు 10, 2025 10, October 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor: Ankireddypalle Ramamohan Reddy | పేజీలు :12 Pages 12 | వెల: 3 రూ Rs 3\-

published from Vijayawada, Ananthapuramu, Eluru, Kadapa, Kakinada, Tirupathi Circulated at AndhraPradesh & Telangana

## ఓంక్యాప్ ద్వారా లక్ష బ్లూకాలర్ ఉద్యోగాల కల్పనే లక్ష్యం

### స్కిల్ డెవలప్ మెంట్ సమీక్షలో మంత్రి నారా లోకేష్



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- ఓం క్యాప్ ద్వారా రాబోయే అయిదేళ్లలో లక్ష బ్లూకాలర్ ఉద్యోగాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకు అనుగుణంగా స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ అధికారులు రూట్ మ్యాప్ రూపొందించి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఉండవల్లి నివాసంలో స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ అధికారులతో మంత్రి నారా లోకేష్ గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... నర్సింగ్, వెల్డర్స్, ట్రక్కర్స్, బిల్డింగ్ వర్కర్లకు యూరప్ తోపాటు జర్మనీ, జర్మనీ, ఇటలీల్లో మంచి డిమాండ్ ఉందని తెలిపారు. నర్సింగ్, ఐటిఐ, పాలిటెక్నిక్ విద్యనభ్యసించిన యువతీ యువకులకు ఆయా భాషల్లో శిక్షణ ఇచ్చి, విదేశాల్లో ఉద్యోగాలు లభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నర్సింగ్ ఉద్యోగాలకు సంబం ధించి కేరళ మోడల్ ను అధ్యయనం చేయాలని అన్నారు. యూరప్ జిసిసిలలో డిమాండ్ ఉన్న ఉద్యోగాలపై దృష్టిసారించండి, అందుకు అనుగుణంగా యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వాలని సూచించారు. ప్రస్తుతం ఓంక్యాప్ ద్వారా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో 2,774 మంది నర్సింగ్ అభ్యర్థులు విదేశీ భాషల్లో శిక్షణ పొందుతున్నారని అధికారులు తెలిపారు. జర్మనీ, ఇతర విదేశీ భాషల్లో శిక్షణ కోసం DEFA, TELC (The European Language Certification) జర్మన్ లాంగ్వేజెస్ ఎసెస్ మెంట్ సెంటర్ ను రాష్ట్రంలో ఏర్పాటుచేయడానికి ఎంఓయు చేసుకున్నట్లు చెప్పారు. నైపుణ్యం పోర్టల్ పై మంత్రి లోకేష్ సమీక్షించారు.



- మూడో కన్ను తెరిచాడంటే ముప్పతిప్పలు తప్పవ్...
- భవానిపురానికి భద్రత వచ్చిందంటున్న విజ్ఞులు
- వాడల్లో అంతా ప్రశాంతత భవానిపురం చరిత్ర తిరగరాసినట్లే...
- నాలుగో సింహం అంటే ఏమిటో చూపిస్తూ...
- చట్టమనేది చుట్టము కాదని నిరూపిస్తూ...
- అనుభవం విజ్ఞతతోనే ఇలా...
- శభాష్ అంటున్న భవాని పురం ప్రజలు...
- నకిలీల గుండెల్లో వణుకు పుట్టేలా...
- నకిలీ వెకిలి మీడియా పై బైన్డోవర్ తోబెండు దీసి...
- మీడియా మాఫియా పై ఉక్కుపాదం మోపాలని వెల్లువెత్తుతున్న విజ్ఞాపనలు...
- రౌడీయిజం పేరెత్తాలంటే బెండు తీస్తారని భయం కల్పిస్తూ...
- మహిళలకు భరోసా గట్టి భరోసా కల్పిస్తూ..
- కఠినత్వమే కాదు కరుణ కూడా చూపుతూ..
- కక్కుర్తి రాతాలపై ఓ కన్నేసి ఉంచుతూ...
- మీడియా ముసుగులో చేస్తున్న నేరాలపై ప్రత్యేక దృష్టి పెడుతూ...
- కోర్టులు సైతం నివ్వెర పోయేలా...
- సీపీ లు సైతం ఆలోచన చేసేలా...
- చిల్లర వేషాలకు చెల్లు చీటి పడేలా...
- లాఠీ ఎత్తకుండా .. అసభ్య పదజాలం లేకుండానే...
- బెయిల్ కూడా రావాలంటే భయపడేలా చేస్తూ...
- చట్ట భద్రతే లక్ష్యంగా సాగుతూ...
- ఉమామహేశ్వరుడి రూటే సపరేటు..

# ఉమామహేశ్వరుడు ...ఉమామహేశ్వరుడే..

(రామమోహన్ రెడ్డి)

"ఎన్నాళ్ళో వేచిన ఉదయం... ఈనాడే ఎదురౌతుంటేఇన్ని నాళ్ళు దాచిన హృదయం... ఎగసి ఎగసి పోతుంటేఇంకా తెలవారదేమి ఈ చీకటి విడిపోదేమిఇంకా తెలవారదేమి ఈ చీకటి విడిపోదేమిమంచిని పెంచిన మనిషిని... ఏ వంచన ఏమీ చేయదనినీతికి నిలబడు వానికి... ఏ నాటికి ఓటమి లేదనినే చదివిన జీవిత పాఠం నీకే నేర్పాలనివస్తేఇంకా తెలవారదేమి ఈ చీకటి విడిపోదేమినాగులు తిరిగే కోనలో ఏ న్యాయం పనికిరాదనికత్తులు విసిరేవానిని... ఆ కత్తితోనె గెలవాలనినేనెరిగిన చేదు నిజం నీతో చెప్పాలని వస్తేఇంకా తెలవారదేమి ఈ చీకటి విడిపోదేమి ఇంకా తెలవారదేమి ఈ చీకటి విడిపోదేమి"అని ఐదు దశాబ్దాల క్రితం మంచి మిత్రులు సినిమా లో చక్కని పాట రూపంలో వినిపించిన ఆ అద్భుతమైన గానం లాగా నేడు కొన్ని సంఘటనలు చూస్తుంటే అవును నిజమేగా అనిపిస్తుంది.

అయితే అది నిజమా కాదా అన్నది ఆ సంఘటనలపై ఆలోచన తో అమలు చేసే అధికార వ్యవస్థ పై ఆధారపడి ఉంటుందనేది అక్షర సత్యం.ఇందుకు ఉదాహరణ గా ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని భవానిపురం సిఐ ఉమామహేశ్వరరావు గురించి ఎంత చెప్పిన అది అతిశయోక్తి కాదనేది ప్రజాభూమి ,అక్కడి ప్రజల అభిప్రాయం.

అక్రమం అన్యాయం పై అరక్షణం నిర్లక్ష్యం చేయని కఠినత్వం, అసాంఘిక శక్తులు,అల్లరి మూకలపై అలసత్వం చేయని మొండితనం, ఆపద కలిగించారని ,ఆపదలో ఉన్నామని తెలిస్తే ఆ ఆపద వెనుక ఎవరున్నారనేది ఆలోచన చేయక అండగా

మిగతా 2లో



## విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులకు అండగా ఉంటాం

### - ప్లాంట్‌ను కాపాడుకోవడమే వైయస్సార్‌సీపీ లక్ష్యం

### -మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్

ప్రజాభూమి ప్రతినిధి,విశాఖపట్నం:

నర్సీపట్నం పర్యటనలో భాగంగా విశాఖపట్నంలో రోడ్డు మార్గంలో వెళ్తుండగా, మాజీ సీఎం, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్ రెడ్డిని కలిసిన విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులు సమస్యలపై వినతిపత్రం సమర్పించారు.

మిగతా 2లో

## సాహిత్యరంగంలో హంగేరియన్ రచయితకు నోబెల్ పురస్కారం



స్టాక్‌హోం : సాహిత్యరంగంలో ఈ ఏడాదికి గాను నోబెల్ బహుమతి హంగేరియన్ రచయిత లాస్లో క్రాస్జ్నాహోర్కైని వరించింది. గత మూడు రోజులుగా వరుసగా వివిధ రంగాల్లో బహుమతులను ప్రకటిస్తున్న రాయల్‌స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ గురువారం సాహిత్యరంగంలో బహుమతిని ప్రకటించింది. గతేడాది సాహిత్య రంగంలో నోబెల్ బహుమతి దక్షిణ కొరియా రచయిత హాంగ్ కాంగ్‌ను వరించిన సంగతి తెలిసిందే.

# మార్కెట్ కమిటీల్లో మౌలిక సదుపాయాలకు మాస్టర్ ప్లాన్



### రైతుసేవా కేంద్రాలను పునర్ వ్యవస్థీకరించండి

### భూసారం పెంపుతో లాభసాటిగా సేంద్రీయ సాగు

### రాష్ట్రంలో రైతు బజార్లను ఆధునీ కరించండి

### రైతుకు ధర దక్కాలి... వినియోగ దారునికి ధర తగ్గాలి

### వ్యవసాయ శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు


ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- రాష్ట్రంలోని అన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు మాస్టర్ ప్లాన్ రూపొందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ మేరకు రాష్ట్రంలో ఉన్న 218 మార్కెట్ కమిటీల స్థలాలను సద్వినియోగం చేసుకోవాలని సీఎం సూచించారు. గురువారం సచివాలయంలో వ్యవసాయశాఖ, అనుబంధ రంగాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షించారు. ఈ సమీక్షకు మంత్రి కె.అచ్చెన్నాయుడు, వ్యవసాయ అనుబంధ కార్పొరేషన్ ఛైర్మన్లు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఖరీఫ్ సాగు, రబీ ప్రణాళిక, ధాన్యం కొనుగోళ్లు తదితర అంశాలపై సమీక్షలో చర్చించారు. వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాల్లో గ్రాస్ వాల్యూ అడిషన్ పై సీఎం దిశా నిర్దేశం చేశారు. అలాగే ఈ నెల 11వ తేదీన ప్రధాని మోదీ ప్రారంభించనున్న పీఎం ధన్ ధాన్య కృషి యోజనపై కూడా సమీక్షలో చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.."రైతులకు లాభం రావాలి... వినియోగదారునికి ప్రయోజనం కలగాలి. ఈ విషయంలో వ్యవసాయ, మార్కెటింగ్ శాఖలు సమన్వయంతో పని చేయాలి. రైతు బజార్లను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలి. పత్తికొండలో ఇటీవల కాలంలో టమాటో పంటకు ధర తగ్గింది. ఇలాంటి పరిస్థితుల్లో ఆ పంటను రైతు బజార్లకు తరలించి.. వినియోగదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలి. కోల్డ్ చైన్ లాంటి వ్యవస్థలను ఉపయోగించుకుని టమాటో పంటలకు ధర తగ్గకుండా చూసుకోవాలి. రైతు బజార్లను ఆధునీకరించాలి.

మిగతా 2లో

# తిరుపతి నగరంలో అనధికార హోమ్‌స్టేలు

### ప్రభుత్వ ఆదాయానికి కోట్లల్లో గండి

### అధికారుల తీరు పెరుమాళ్ కెరుక






ప్రజాభూమి ప్రత్యేకప్రతినిధి
(తురక అమరనాథ్)

తిరుపతిఆధ్యాత్మిక నగరం కలియుగ వైకుంఠంగా పిలవబడే తిరుమల తిరుపతి దేవస్థానం తిరుపతిలో ఉండటంతో ప్రతిరోజు వేల సంఖ్యలో భక్తులు శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడానికి వస్తుంటారు. ఈ సందర్భాన్ని అదునుగా చేసుకొని కొందరు వ్యక్తులు శక్తులుగా మారి భక్తులను దోచుకునేదే కాక ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. తిరుపతిలో అనధికార హోమ్‌స్టేలు వేగంగా విస్తరిస్తున్న సమస్య ప్రభుత్వం ఆర్థికంగా ఎదుర్కొనే పెద్ద సమస్యగా మారింది. ఇంత జరుగుతున్నా ప్రభుత్వ అధికార యంత్రంగానికి తెలియదా అంటే అది అది పెరుమాళ్ కేరుక! అన్న తీరు కనిపిస్తుంది. స్థానికులు, వ్యాపార వర్గాలు, పర్యాటకులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ హోమ్‌స్టేలు ద్వారా వసూలు చేయాల్సిన రిజిస్ట్రేషన్ ఫీజులు, పన్నులు, విద్యుత్, ఇతర సేవల చార్జీలు సరిగ్గా వసూలు కావడం లేదు. ఫలితంగా, ప్రభుత్వానికి సంవత్సరానికి కోట్ల రూపాయల ఆదాయం కోల్పోతున్నట్లు అంచనా వేస్తున్నారు.

మిగతా 2లో



# మత్స్యకార సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటా

ప్రజాభూమి ప్రతినిధి,యు. కొత్తపల్లి: మత్స్యకార సమస్యలు తీరే విధంగా చర్యలు తీసుకుంటానని ఉప్పాడ తీరప్రాంతానికి మూడు రోజుల్లో వచ్చి బోటులో సముద్ర తీరంలో పర్యటించి సమస్యను గుర్తించి మత్స్యకారులకు న్యాయం చేసే విధంగా కృషి చేస్తానని డిప్యూటీ సీఎం, పిఠాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ అన్నారు. కలుషిత జలాలతో మత్స్య సంపద అంతరించిపోతుందని కొన్ని రోజుల క్రిందట మత్స్యకారులు చేపట్టిన ధర్నాకు పవన్ కళ్యాణ్ స్పందించి మత్స్యకారులతో నేరుగా మాట్లాడతానని హామీ ఇవ్వడంతో గురువారం ఉప్పాడలో పర్యటించారు.

ఈ సందర్భంగా ఉప్పాడ రింగ్ రోడ్ లో బహిరంగ సభను ఏర్పాటు చేశారు సభలో పాల్గొన్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ కాకినాడ కలెక్టరేట్లో మత్స్యకార నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మత్స్యకార నాయకులు పలు సమస్యలు తీసుకొచ్చినట్లు తెలిపారు. పరిశ్రమలకు వ్యతిరేకం కాదని మత్స్య సంపద మీద బ్రతుకుతున్న మాకు కలుషిత జలాలతో మత్స్య సంపద అంతరించిపోయి కుటుంబ పోషణ కష్టతరంగా మారుతుందని మత్స్యకార నాయకులు తెలిపారని పేర్కొన్నారు.

మిగతా 2లో

- సముద్రంలో కాలుష్యాన్ని పరిశీలిస్తా మూడు రోజుల్లో మళ్లీ వస్తా
- ఉప్పాడ తీరం కోత నివారణ కోసం కేంద్రంతో మాట్లాడుతా
- పొల్యూషన్ ఆడిట్ చేయాలని ఆదేశించాం
- ఉప్పాడ సభలో డీసీఎం పవన్ కళ్యాణ్

# సంపాదకీయం

## మనం బలపడాల్సిందే... పవన్ కళ్యాణ్ భారీ వ్యూహం !

ఏపీలో జనసేన మూడవ అతి పెద్ద పార్టీగా ఉంది. తెలుగు దేశం మొదటి అతి పెద్ద పార్టీ అయితే తరువాత స్థానంలో వైసీపీ ఉంది. జనసేన మూడవ ఆల్టర్నేషన్ గా ఏర్పడింది. కానీ ఏపీలో ఉన్న రెండు పెద్ద రాజకీయ పార్టీల నడుమ సాగుతున్న రాజకీయ యుద్ధం ఏపీ రాజకీయ పరిస్థితులు రాష్ట్ర పరిస్థితి వీటిని దృష్టిలో ఉంచుకుని కూటమిలో చేరి టీడీపీకి మద్దతుగా నిలిచింది. అయితే జనసేన స్ట్రాటజీ ఎంత వరకూ కరెక్ట్ అన్నది ఒక బలమైన సామాజిక వర్గంలో ఈ రోజుకీ చర్చగా ఉంది. ఎందుకు అంటే టీడీపీ వైసీపీ అధికారాన్ని అందుకున్నాయి. జనసేన కూడా అధికారాన్ని దక్కించుకోవాలి కదా అన్నదే ఆయా సామాజిక వర్గాల నుంచి వస్తున్న మాట.జనసేన కొన్ని విషయాలలో చాలా క్లియర్ గా ఉంటోంది. తమకు రాజకీయాల కంటే రాష్ట్ర భవిష్యత్తు ఉప ముఖ్యమంత్రి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అనేక సందర్భాలలో చెప్పారు కూడా. ఎంతో అనుభవం సమర్ధత కలిగిన చంద్రబాబు నాయకత్వంలో ఏపీ మరో పదిహేనేళ్ళ పాటు కూటమి ప్రభుత్వంగా కొనసాగితే దేశం లోనే అగ్ర గామిగా ఏపీ ఉం టుం దని కూడా ఆయన భావిస్తూ ఉంటారు. ఉండడమే కాదు ఆయన పదే పదే వేదికల మీద కూడా దానినే చెబుతారు. తనకు పదవుల కంటే కూడా ఏపీ ప్రగతి ముఖ్యమని పవన్ కచ్చితమైన ఆలోచనతో ఉన్నార ని అంటారు.

అయితే అన్ని సందర్భాలలో ఒకే రకమైన ఆలోచనలు చేస్తూ నిలకడగా ఉండడం అన్నది రాజకీయాల్లో కుదరదు, రాజకీయం ఎప్పటికప్పుడు మారుతూ ఉంటుంది. అందువల్ల పవన్ ఈ విధంగా ఒక పర్మనెంట్ డెసిషన్ తీసుకో వడం పట్ల జనసేనలో అయితే అంతర్లీనంగా అసతృప్త ఉందని అంటున్నారు. సీఎం పవన్ అని స్లోగన్లు చేసిన వారికి అయితే మరీ నిరాశగానే ఉంటోంది. అలాగే అత్యధిక జనాభా కలిగిన ఒక సామాజిక వర్గం వారు తమకు ఎపుడూ సీఎం పీఠం అందని పండేనా అన్న ఆవేదన కూడా వ్యక్తం చేస్తూ ఉంటారు. ఈ క్రమంలోనే జనసేన ఆలోచనలు కూడా మెల్లగా మారుతున్నాయని అంటున్నారు.

తాజాగా కూటమిలో జరిగిన కొన్ని పరిణామాలు



అసెంబ్లీలో బాలయ్య ఎపిసోడ్ వంటివి చూసిన తరువాత వర్షాకాల సమావేశాలలో తమ మీదనే కొందరు టీడీపీ ఎమ్మెల్యేలు గురి పెట్టిన తీరుని అంచనా వేసుకున్న మీదట జనసేన పెద్దలలో కూడా అంతర్మధనం మొదలైంది అని అంటున్నారు తాము ఇలాగే ఉంటే మరింత తేలిక అవుతామని కూడా వారు ఆలోచిస్తున్నారు అని అంటున్నారు. తాము బలపడా ల్సిందే అన్న కొత్త ఆలోచనలు అయితే చేస్తున్నారు అని అంటున్నారు బలంగా ఉంటేనే కూటమి మిత్రుల దగ్గర కూడా కావాల్సిన గౌరవం దక్కుతుందని భావిస్తున్నారుట. అంతే కాదు తమదైన వాటాను తీసుకోవడానికి కూడా అది ఉపకరిస్తుంది అని అంటు న్నారు. ఈ విధంగా సాగుతున్న జనసేన నయా వ్యూహాన్ని బట్టి చూస్తే కనుక 2029 ఎన్నికల్లో జనసేన కేవలం పక్క వాయి ద్యంగా మిగిలిపోదని అంటు న్నారు అంతే కాదు అధికా రంలో వాటా కోసం పట్టుబట్టే రోజు కూడా వస్తుందని చెబుతున్నారు.

దానికి తగిన ప్రాతిపది కను ఇప్పటి నుంచే సిద్ధం చేసుకుంటున్నారు అని అంటున్నారు. జనసేన రానున్న మూడేళ్ళ కాలంలో అధికారాన్ని అవకాశాలను అంది పుచ్చుకుని బలమైన శక్తిగా మారేందుకు గట్టి ప్రయత్నమే చేస్తుందని చెబుతున్నారు. దాని తరువాత 2029 ఎన్నికల్లో కూటమిగా కలసి పోటీ చేసినా సీట్లతో పాటు అధికారంలోనూ అధిక వాటా కోరే చాన్స్ ఉందని అంటున్నారు. మొత్తానికి ఏది జరిగినా మన మంచికే అని పెద్దలు అంటారు, ఏపీలో తాజాగా జరిగిన రాజకీయ పరిణామాలు మాత్రం జనసేనను బాగానే మేలు కొలిపాయని అంటున్నారు. ఇది ఆ పార్టీకి ఎంతో మేలు చేసే విధంగానే ఉందని చెబుతున్నారు. చూడాలి మరి జనసేన దూకుడు ఇక మీదట ఏ విధంగా సాగుతుందో.

## ఉమామహేశ్వరుడు ...ఉమామహేశ్వరుడే..

మొదటిపేజీ తరువాయి

ఉంటామనే భరోసా ఇస్తూ ఓ వైపు కఠినత్వం ,మరో వైపు కరుణ కలిగి లాఠీ తో పనిలేకుండా అసభ్య పదజాలం అసలే వాడకుండా ఆర్భాటం లేకుండా చట్టానికి చుట్టాల్లేవ్ అని ఆ ప్రాంతం హాయిగా ఉండటానికి అవసరమైన అన్ని ప్రణాళికలు వేస్తూ పోలీస్ అంటే ఇలా ఉండాలని ముందుకు సాగుతూ పటిష్ట చర్యలు చేపడుతున్న భవాని పురం సీఐ ఉమామహే శ్వరరావు గురించి ఎంత చెప్పిన అది పొగడ్త అనుకుంటే అది వారి అజ్ఞానమేనని అనక తప్పదు అతిశయోక్తి అంటే అది వారి వారి విజ్ఞతని అనుకోవడం తప్ప ఇంకొకటి కాదని చెప్పక తప్పదు.కారణం ఒక అధికారి ఒక ప్రాంతములో పనిచేస్తుంటే అనేక విమర్శలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో విపక్షాల నుంచి కూడా కనీస విమర్శలు లేకుండా చట్టాన్ని సక్రమంగా అమలు చేయడంలో ఆయన ఆయానకే సాటీ అని చెప్పాలి. ఇలా ఎందుకు చెప్పాల్సి వస్తుందంటే గతంలో భవాని పురం స్టేషన్ అంటే ఎన్నో విమర్శలు,సిబ్బంది పై ఆరోపణలు ఫిర్యాదులతో కిక్కిరిసిపోయేది.అలా వస్తున్న పిర్యాదు లలో ఎక్కువ శాతం స్పందన కు వెళ్ళేవి.అలాగే కొంచెం అభివృద్ధి కి నోచుకోని ఏరియా ప్రజలు కూడా అనేక సమస్యలతో రావడం తమకు న్యాయం జరగలేదని పై అధికారుల వద్దకు వెళ్లే సంఘటనలు బోలెడు చోటు చేసుకునేవి.ప్రభుత్వ విధానాలు ఎలా ఉన్న వాటిని అమలు చేసే అధికారి తీరును బట్టి కూడా అక్కడి పరిస్థితులు చక్కబడతాయ నేది యదార్థం. ఇందులో భాగంగా ఆ స్టేషన్ పరిధిలో ఆయన అనేక సంస్కరణలు చేపట్టడం జరిగింది రౌడీ షీటర్ అనే పేరు వినపడకుండా చేయగలిగాడు .

ఇంకోక్క ముఖ్య విషయం ఏమిటంటే మీడియా ముసుగులో రెండు వర్గాలు ఏకంగా ఒక పోలీస్ స్టేషన్ పై వాట్సప్ గ్రూప్ లలో పోలీస్ కమిషనర్ లను కూడా టార్గెట్ చేసి ఈ రాష్ట్రంలో ఏ స్టేషన్ పై కూడా ఇన్ని కథనాలు రాలేదేమో అన్న ధర్మ సందేహం తలెత్తె లా ఉంటే గతంలో పనిచేసిన సీఐ లు ఎఫ్ ఐ ఆర్ లు కట్టడంతో సరి పెట్టి మమా అనిపించినట్లు అక్కడ చర్చ జరిగింది. కూటమి ప్రభుత్వం వచ్చింది కొత్త ప్రభుత్వం లో భవానీ పురం సీఐ గా సౌమ్యుడు ,సీనియర్ అధికారి, సర్వీసు ఉన్నా ప్రమోషన్ ఆలస్యం కారణంగా ఏసీపీ అవ్వాల్సిన ఉమామహేశ్వరరావు బాధ్యతలు స్వీకరించారు. ఆ వెంటనే పోలీస్ వ్యవస్థకే మచ్చ తెచ్చేలా ఉన్న ఇరువర్గాల పై బైన్డో వర్ పెట్టి విజయవాడ పశ్చిమనియోజకవర్గ పేరు సోషియల్ మీడియాలో ఈ రెండు వర్గాలు పోట్లాట కు ఫుల్ స్టాప్ పెట్టడడం జరిగింది.అయితే ఒక వర్గం దారి కి వచ్చిన ఇంకో వర్గం తన అసంబద్ధ విధానాలకు కొనసాగిస్తూ సగటు వ్యక్తుల వ్యక్తిత్వ హణనానికి పాల్పడుతున్న తీరు కూడా జరుగుతుంది. అయితే ఆ విషయాలపై కూడా ఆయన క్షుణ్ణంగా పరిశీలన చేస్తున్నట్లు కూడా తెలుస్తోంది.

ఇక నేరమయ సంఘటన విషయాల కు వస్తే వరుస చోరీలు ఆపై గంజాయి దందా ,నేరాల్లో ఆరితేరిన అక్బర్ భాష ,జైలుకు వెళ్లడం రావడం మళ్లీ నేరాలుచేస్తూ శాంతి భద్రతలకు విఘాతముగా మారిన అక్బర్ బాషా పై పిడి యాక్ట్ పెట్టడమే కాకుండా బెయిల్ కూడా రావాలంటే జైలు లో సత్ప్రవర్తన కలిగి ఉన్నట్లు నిరూపితం అయ్యే 1983 నాటి పూర్వపు చట్టానికి పనిపెట్టి ఒక వేల సత్ప్రవర్తన తో బెయిల్ పై వచ్చి ఏదయినా నేరారోపణలు ఎదుర్కొంటే బెయిల్ రద్దు అయ్యే కచ్చితమైన చట్టాన్ని ఉపయోగిం చడం అంటే అంత సాధారణ విషయం కాదనేది అక్కడి ప్రజలు సీఐ ఉమామహే శ్వరరావు నిబద్ధత పై హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తుండగా...నకిలీ వెకిలి మీడియా ముసుగులో ఒక మాఫియా తయారై యూట్యూబర్ లంటూ ఒక మహిళను దోపిడీ చేసిన నకిలీ మీడియా కు బేడీలు వేసి వారి బెండు దీసారు. ఇలా ఒకటి కాదు రెండు కాదు భవానిపురం సీఐ గా బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి నేటి వరకు ఎన్నో సంస్కరణలు చేశారు.

అయితే కొన్ని నకిలీ మీడియా సోషియల్ మీడియా వేదికగా వెకిలి రాతలు రాస్తూ తమ స్వలాభం, పైశాచిక ఆనందం కోసం ప్రజల్ని తప్పుదోవ పట్టించే పనిలో ఉంటూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఉన్న వారిని గుర్తించి వారిపై ఉక్కుపాదమో..లేక ఏదో ఒక పాదం మోపి గట్టి చర్యలు తీసుకోవాలని ఆయా ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు.

## తిరుపతి నగరంలో అనధికార హోమ్‌స్టేలు

మొదటిపేజీ తరువాయి

ప్రస్తుతానికీ ఈ హోమ్‌స్టేలు పర్యాటకులకు తాత్కాలిక సౌకర్యాలను అందిస్తున్నాయి. కానీ, రిజిస్ట్రేషన్, భద్రతా ప్రమాణాలు, పన్ను విధానం లేకపోవడం వల్ల, ప్రభుత్వం నేరుగా నష్టాన్ని భరించాల్సి వస్తోంది. స్థానిక వ్యాపారులు, రియల్ ఎస్టేట్ రంగంలో కార్యకలాపాలు చేస్తున్న వారు, ఆన్‌లైన్ బుకింగ్స్ ద్వారా అధిక ఆదాయం పొందుతున్న ఈ హోమ్‌స్టేల కారణంగా స్థానిక వసూలు విధానాలపై ప్రతికూల ప్రభావం ఏర్పడుతోందని చెబుతున్నారు.విశ్లేషణలో వెల్లడించిన వివరాల ప్రకారం, తిరుపతిలోని ఎక్కువ హోమ్‌స్టేలు అధికారికంగా, రిజిస్ట్రేషన్ లేకుండా, పన్నులు చెల్లించకుండా, విద్యుత్ చార్జీలను సమర్థవంతంగా తీర్చకుండా నడుస్తున్నాయి. ఇది ప్రభుత్వానికి కోట్లు రూపాయల నష్టాన్ని కలిగిస్తున్న ప్రధాన కారణం. స్థానిక అధికారులు నిర్లక్ష్యం వహించడం, కాసుల కోసం కక్కుర్తి పడటం వల్ల ఈ పరిస్థితి మరింత తీవ్రమవుతోంది. సరైన పర్యవేక్షణ లేకపోవడం, రిజిస్ట్రేషన్, లైసెన్సింగ్ ప్రక్రియలను పరిగణనలోకి తీసుకోకపో వడం వల్ల రాష్ట్రం ఆర్థిక నష్టాలను ఎదు ర్కొంటోందని పౌర సంఘం హెచ్చరి స్తున్నారు. ప్రభుత్వం తక్షణమే కఠిన పర్యవేక్షణ, రిజిస్ట్రేషన్, భద్రతా ప్రమా ణాలు, పన్ను విధానాలను అమలు చేయక పోతే, అనధికార హోమ్‌స్టేలు మరింతగా విస్తరిస్తాయని, ఈ సమస్య భక్తులకు, పర్యాటకుల భద్రతకు, స్థానిక వాణిజ్య రంగానికి, రియల్ ఎస్టేట్ మార్కెట్‌కు కూడా ప్రతికూల ప్రభావం చూపుతుందని వారు చెప్పారు. విశ్లేషకులు, ఈ సమస్యను చట్టపరమైన చర్యల ద్వారా నియం త్రించడం అత్యవసరమని సూచిస్తున్నారు. తద్వారా, తిరుపతి పరిసర ప్రాంతాల్లో హోమ్‌స్టే పరిశ్రమను ప్రభుత్వానికి నష్టం చేకూర్చకుండా, నిబంధనలకు అనుగుణంగా కొనసాగించవచ్చని వారు పేర్కొన్నారు. స్థానిక అధికా రులు సంబంధిత శాఖలతో సమన్వయం చేస్తూ, కఠిన చర్యలు చేపట్టి, అనధికార హోమ్‌స్టేల పెరుగుదలను అదుపులో ఉంచాలని బాధ్యత గల పౌరులు సూచిస్తున్నారు.

## మార్కెట్ కమిటీల్లో మౌలిక సదుపాయాలకు మాస్టర్ ప్లాన్

మొదటిపేజీ తరువాయి

అర్బన్ ప్రాంతాల్లో రైతు బజార్ల ఆధునికీకరణకు భూమి ఎంత వరకు అవసరమవుతుందో అంచనా వేయాలి. రైతు బజార్లకు అనుసంధానంగా మొబైల్ రైతు బజార్లను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించండి. మార్కెట్ కమిటీలను, రైతు బజార్లను అనుసంధానం చేసి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి. దీని ద్వారా నిధుల సమీకరణ చేపట్టి... వ్యవసాయ మౌలిక సదుపాయాల కల్పన జరిగేలా చర్యలు తీసుకోవాలి. వ్యవసాయ మార్కెట్ కమిటీల పరిధిలో ఖాళీగా ఉన్న స్థలాలను సద్వినియోగం చేసుకుంటూ కోల్డ్ చైన్, అగ్రి ప్రాసెసింగ్ వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలి." అని సీఎం ఆదేశించారు.ఎరువుల వినియోగం తగ్గించేలా రైతుల్లో అవగాహన "రైతు సేవా కేంద్రాలను పునర్ వ్యవస్థీకరించేలా వ్యవసాయ శాఖ చర్యలు తీసుకోవాలి. వ్యవసాయం, దాని అనుబంధ రంగాలపై ఆధారపడిన రైతులకు సేవలందించేలా రైతుసేవా కేంద్రాలను తీర్చిదిద్దాలి. రైతులకు వివిధ రకాల ప్రభుత్వ సేవలు అందించే విషయంలో రైతుసేవా కేంద్రాలే కీలక పాత్ర పోషించాలి. ఎక్కువ యూ రియా వేస్తే ఎక్కువ పంట వస్తుందని.. ఆదాయం వస్తుందని రసాయన ఎరువులు, పురుగు మందులు ఎక్కువ వాడేస్తున్నారు. తద్వారా భూసారం క్షీణించడంతో పాటు వ్యాధులు వస్తున్నాయి. రసాయన ఎరువులు అధికంగా ఉపయోగించిన ఉత్పత్తుల వినియోగం కారణంగా ప్రజలు అనారో గ్యం బారిన పడుతున్నారు. మంచి పోషక విలువలు అందించటం ద్వారా భూసారం పెంచాలి... దాని ద్వారా ఉత్పాదకత పెంచాలి. 2026 ఖరీఫ్ సీజన్లో సేంద్రీయ సాగు పెంచేలా, ఎరువుల వినియోగం తగ్గించేలా రైతుల్లో అవగాహన పెంచాలి. ప్రకృతి సేద్యం ద్వారా పర్యావరణంతో పాటు ఆరోగ్యపరంగా, ఆర్థికంగా కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించాలి. ఎలాంటి మార్పులు జరగాలన్నా... క్షేత్రస్థాయిలో ఉండేవారికి పూర్తి స్థాయి అవగాహన ఉండేలా చూడాలి. భూసారం పెంచే పోషకాల విషయంలో లోపాలను సవరించి తదుపరి ప్రణాళికలు చేసుకోవాలి. దశలవారీగా రసాయన ఎరువుల వినియోగం తగ్గించాలి." అని సీఎం అన్నారు.రబీ సీజన్‌కు పక్కా ప్రణాళిక "రబీ సీజన్ కోసం 23 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని సమీక్షలో అధికారులు వివరించారు. ఇప్పటికే జిల్లాలకు 41 వేల మెట్రిక్ టన్నుల యూరియాను జిల్లాలకు సరఫరా చేశామని అధికారులు చెప్పారు. పోర్టుల్లో 79,527 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలున్నాయని వివరించారు. దీనిపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ.."రబీ సాగు కోసం భూసార పరీక్షలు చేసి... ఆ డేటా ప్రకారం మైక్రో న్యూట్రియంట్స్ వేసుకునేలా రైతును ప్రోత్సహించండి. వచ్చే సీజన్‌కు భూసార పరీక్షలపై ఓ ప్రామాణిక విధానాన్ని రూపొందించండి. దుకాణాల వారీగా, రైతుసేవా కేంద్రాల వారీగా రికార్డులు నవీకరణ చేయాలి. భూసార పరీక్షల రిపోర్టుల ఆధారంగా ఎకరాకు ఎంత ఎరువు వినియోగించాలో రైతులకు దిశా నిర్దేశం చేయాలి. యూరియా ఎవరు తీసుకున్నారనే విషయాన్ని పూర్తి స్థాయిలో రికార్డులు నిర్వహించాలి. రైతులు, కౌలు రైతులకు ఎంత యూరియా సరఫరా చేశారన్న అంశంపై రికార్డులు పక్కాగా ఉండాలి. సాగు విస్తీర్ణం ప్రకారం ఎరువుల సరఫరా జరగాలి. యూరియాను డైవర్ట్ చేసిన ఉదంతాలు ఇటీవల కాలంలో చూశాం. ఆధార్ ఆథంటికేషన్ చేసి ఎరువుల సరఫరా జరగాలి. ఈ ఏడాది 90.91 లక్షల మెట్రిక్ టన్నుల మేర పంట ఉత్పత్తి అయ్యే అవకాశం ఉంది. 51 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణ లక్ష్యం. ఇది గత ఏడాదితో పోలిస్తే 44 శాతం అధికం. టార్పాలిన్లు రైతులకు అందుబాటులో ఉంచాలి." అని చంద్రబాబు చెప్పారు. ధన-ధాన్య కృషీ యోజన కింద రైతులకు కలిగే లాభాలపై అధ్యయనం "హెడ్డీ బర్లీ పొగాకును రైతులు తక్కువ ధరకే అమ్ముకోకుండా చూడాలి. ప్రభుత్వం కొనుగోలు చేసిన పొగాకుకు రైతులకు రూ.96 కోట్లు చెల్లింపు చేశాం. హెడ్డీ బర్లీ పొగాకు పంటకు మార్కెట్ ఉండేలా చూడాలి. దీని కోసం పంటను కూడా అవసరమైన మేరకు నియంత్రించుకోవాల్సిన అవసరం ఉంది. నాలుగు జిల్లాల్లో పొగాకుకు క్రాప్ హాలిడే ప్రకటించండి. త్వరలో ప్రధాని ప్రారంభించబోయే ధన-ధాన్య కృషీ యోజన కింద ఏ పంటకు ఎక్కువ లాభం వస్తుందో చూసుకుని ఆ పంటలను ప్రోత్సహించాలి. పప్పు దినుసుల విషయంలో వందశాతం కొనుగోళ్లు చేస్తామని కేంద్రం చెబుతోంది. ఈ పథకంపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేయాలి.. రైతులకు ఎంత వరకు లబ్ది చేకూరుతుందో చూడండి. గతంలో ఏపీ కంటే కర్ణాటకలో సెరీకల్చర్ సాగు తక్కువగా ఉండేది. కానీ ఇప్పుడు కర్ణాటక రాష్ట్రం... ఏపీ కంటే 8 రెట్లు అధికంగా సెరీకల్చర్ రంగంలో ఉత్పత్తి చేస్తోంది. ఎందుకు ఈ స్థాయిలో గ్యాప్ వచ్చిందో విశ్లేషించండి. సిల్క్ ఉత్పత్తికి సంబంధించి యంత్రాలను ఎంఎస్ఎంఈలో పెట్టి.. వాటిని సబ్సిడీ మీద సరఫరా చేసేలా చూడండి. బిల్ గేట్స్ ఫౌండేషన్ తో అగ్రిటెక్ పై కూడా పని చేస్తున్నాం. సెరీ కల్చర్ విషయంలో బిల్ గేట్స్ ఫౌండేషన్ సహకారం తీసుకోండి. పట్టు పురుగుల సాగు ఉండే చోట ఇతర పంటల సాగులో ఎరువుల వినియోగం తక్కువగా ఉండేలా చూడండి. వ్యవసాయ -సెరీకల్చర్ శాఖలు సమన్వయంతో పని చేయాలి. ప్రతీ పంటపైనా వ్యవసాయ విశ్వవిద్యాలయాలు అధ్యయనం చేయాలి. రైతులకు వచ్చే పంట ఆదాయం, ఇతర ప్రత్యామ్నాయాలపై రీ-ఓరియంటేషన్ జరగాలి." అని ముఖ్యమంత్రి సూచించారు.ప్రత్యామ్నాయ పంటల సాగు దిశగా ప్రోత్సాహం "ఉల్లి, టొమాటో, మిర్చి, మామిడి పంటల విషయంలో సాగు ఖర్చులు ఎంత వరకు ఉన్నాయో ఎప్పటికప్పుడు పర్యవేక్షించుకోవాలి. ఆయా పంటలకు ధరలు తగ్గకుండా ప్రణాళికలు చేసుకోవాలి. టేబుల్ వెరైటీతో పాటు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు పంపితే అసలు ధరలు పడిపోయి నష్టం వాటిల్లే అవకాశం ఉండదు. స్థానిక అవసరాలు, ఎగుమతులు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు ఎంతమేర పంపించాలన్న దానిపై ముందస్తు ప్రణాళికలు ఉండాలి. అరటి పంటకు దేశీయంగానూ, విదేశాల్లోనూ పెద్ద ఎత్తున వినియోగం ఉంది. ఉద్యాన పంటలను దేశీయ మార్కెట్లుతో పాటు ఎగుమతులు చేసేందుకు, లాజిస్టిక్స్ సవాళ్లు లేకుండా చూసుకోవాలి. వ్యవసాయ రంగంలో అనుబంధ ఉత్పత్తు లుగా వచ్చే పుట్టగొడుగుల సాగును పెద్ద ఎత్తున ప్రోత్సహించాలి. సర్క్యులర్ ఎకానమీలోకి పుట్ట గొడుగుల సాగును తీసుకురావాలి. రాష్ట్రంలో ఉన్న ఆవుల విసర్జితాలతో జీవామృతం తయారు చేసి ప్రకృతి వ్యవసాయానికి అనుసంధానించాలి. ఆవు పేడను దుబాయ్ దేశంలో ఖర్జూరపంటకు ఎరువుగా వినియోగిస్తున్నారు. ప్రకృతి వ్యవసాయంలో కూలీల వ్యయం తగ్గేందుకు ఉన్న అవకాశాలు పరిశీలించాలి. ప్లాంటేషన్, హార్వెస్టింగ్ మేనేజ్మెంట్ అనేదే పకృతి సేద్యంలో కీలకం. కాఫీ గింజలకు సోకిన బెరిబోరర్ తెగులు నివారణకు జీవామృతం వినియోగించాలి." అని ముఖ్యమంత్రి చెప్పారు. జీలుగ, పట్టు ఉత్పత్తులను పరిశీలించిన సీఎంఈ సమీక్ష సమావేశంలో జీలుగు ఉత్పత్తులను సీఎం చంద్రబాబు పరిశీలించారు. గిరిజన ప్రాంతాల్లో తయారు చేసిన జీలుగు బెల్లాన్ని ముఖ్యమంత్రి రుచి చూశారు. అరకు కాఫీ తరహాలోనే జీలుగు ఉత్పత్తులను ప్రోత్సహించాలని సీఎం ఆదేశించారు. అటవీ ప్రాంతంలో వెదురు ఉత్పత్తుల విషయంలో దృష్టి సారించాలన్నారు. గిరిజన రైతులకు ఎక్కువ ఆదాయం లభిం చేందుకు ఉన్న అవకాశాలు పరిశీలిం చాలని సీఎం సూచించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి వివిధ పంటలకు సంబంధించిన మద్దతు ధరలు ప్రకటిస్తూ ముఖ్యమంత్రి పోస్టర్ రిలీజ్ చేశారు. నాణ్యమైన పట్టుగూళ్లతో తయారు చేసిన ఉత్పత్తులను సీఎం చంద్రబాబు పరిశీలించారు. పట్టుగూళ్లతో తయారు చేసిన వస్త్రాలను, బొకేలను రాష్ట్రానికి వచ్చిన అతిథులకు అందించే దిశగా ఆలోచన చేయాలని సీఎం సూచించారు. పట్టుగూళ్లతో తయారు చేసిన బొకేను మంత్రి అచ్చెన్నాయుడు అందించి.. మల్బరీ పట్టు వస్త్రాన్ని సీఎం చంద్రబాబుకు బహుకరించారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులకు అండగా ఉంటాం

మొదటిపేజీ తరువాయి

స్టీల్ ప్లాంట్‌ను కాపాడతామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన టీడీపీ కూటమి, ఆ తర్వాత తమను మోసం చేస్తోందని వారు తెలిపారు. ప్లాంట్‌ను ఎలాగైనా కాపాడాలని వారు విజ్ఞప్తి చేశారు.విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికుల విజ్ఞప్తిపై శ్రీ వైయస్ జగన్ సానుకూలంగా స్పందించారు. తాము అధికారంలో ఉన్నా, విపక్షంలో ఉన్నా.. ఎప్పుడూ తమ వైఖరి ఒక్కటేనని, అది విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకోవడమే అని ఆయన స్పష్టం చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ స్టీల్ ప్లాంట్ కార్మికులకు తోడుగా ఉంటుందని, ప్లాంట్ ప్రైవేటీకరణ కాకూడదన్నదే తమ లక్ష్యమని తేల్చి చెప్పారు. ఆ దిశలో కృషి చేస్తామని స్టీల్ ప్లాంట్ కార్మికులకు వైయస్ జగన్ హామీ ఇచ్చారు.

## మత్స్యకార సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటా

మొదటిపేజీ తరువాయి

వంద రోజులు సమయం మత్స్యకారులు కేటాయిస్తే పూర్తిస్థాయిలో కలుషిత జలాలను నివారించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని మత్స్యకారులను కోరారు అరబిందో, దివిస్, బల్క్ పరిశ్రమల యాజమాన్యాలతో మాట్లాడి మత్స్యకారులకు ఏ విధంగా న్యాయం చేయాలి వన్ టైం సెటిల్మెంట్, ప్రతినెల సొమ్మును ఇచ్చే విధంగా అనే దానిపై మాట్లాడతానని అలాగే పరిశ్రమల ద్వారా వస్తున్న కలుషిత జలాలను శుద్ధి చేసిన తర్వాత మాత్రమే సముద్ర గర్భంలో కలిసే విధంగా ఉండేలా ప్రణాళిక సిద్ధం చేస్తానని హామీ ఇచ్చారు ఉప్పాడ సముద్ర తీరం కోతకు గురవుతుంది అనే విషయంపై ఎన్నికల సమయంలో హామీ ఇవ్వడం జరిగిందని తప్పకుండా కోత నివారణకు చర్యలు తీసుకుంటానని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి 323 కోట్లు ప్రతిపాదన పంపామని తెలిపారు ఈనెల 14వ తేదీన ఢిల్లీలో సమావేశం అవుతున్నారని త్వరలోనే నిధులు అందే విధంగా ప్రధానమంత్రి మోడీ, కేంద్ర మంత్రి అమిత్ షా తో మాట్లాడి నిధులు వచ్చే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు తప్పకుండా ఉప్పాడ కోతను నివారించేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు . మత్స్య సంపద అంతరించిపోకుండా సముద్రంలో పొల్యూషన్ ఆడిట్ చేయాలని అధికారులును ఆదేశించామన్నారు అత్యధిక మెజార్టీతో పిఠాపురం ప్రజలు నన్ను గెలిపించి ఎమ్మెల్యే తో పాటు డిప్యూటీ సీఎం అయ్యేందుకు తోడ్పాటు అందించారని అన్నారు. మాట ఇచ్చిన తర్వాత మరిచిన వ్యక్తిని కాదని మత్స్యకార సమస్యలు తీర్చకపోతే రాజకీయాలు మాని ఇంట్లో కూర్చుంటాను అని అన్నారు. అలాగే మత్స్యకారులు వేటాడిన సమయంలో ప్రమాదవశాత్తు మృతి చెందిన 18 మంది మత్స్యకారులకు ఐదు లక్షల రూపాయలు చొప్పున నష్ట పరిహారం అందడం జరిగిందని అన్నారు అలాగే అమీనాబాద్ వద్ద నిర్మిస్తున్న ఫిషింగ్ హార్బర్ గట్టును మార్చాలని ప్రస్తుతం గట్టు నిర్మాణం తప్పిదం వల్ల బోట్లు గట్టును ఢీకొని ధ్వంసం కావడంతో ఆర్థికంగా ఇబ్బందులు గురవుతున్నామని మత్స్యకారులు తెలిపారని సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానాని అన్నారు. మత్స్యకార నాయకులు, యువకులతో మాట్లాడి పూర్తిస్థాయి సమస్యలు తెలుసుకోవడం జరిగిందని సమయం కేటాయిస్తే మత్స్యకారుల జీవనోపాధికి భరోసా కల్పించడమే కాకుండా కలుషిత జలాల పై చర్యలు తీసుకుంటానాని హామీ ఇచ్చి ప్రసంగాన్ని ముగించారు ఈయన వెంట కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్, కాకినాడ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు,పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ, పెండం దొరబాబు, జనసేన జిల్లా అధ్యక్షుడు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాభూమి

ఎన్టీఆర్, కృష్ణ 3

శుక్రవారం , 10 అక్టోబర్, 2025

## బాకీ విషయమై ఘర్షణ

### నలుగురికి గాయాలు, ఒకరి పరిస్థితి విషమం



ప్రజాభూమి, పులివెందుల పులివెందుల మండల పరిధిలోని తుమ్మలపల్లె గ్రామంలో గురువారం డబ్బుల బాకీ విషయంపై ఇరు వర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. పోలీ సుల కథనం మేరకు గ్రామానికి చెందిన నాగయ్య, అనిల్ కుమార్ లు గంగాధర్ రెడ్డి, మల్లారెడ్డి ల వద్ద 50 లక్షలు అప్పుగా తీసుకున్నారు. అలా నిరంత రం 2017 నుండి తీసుకుంటూ ఇస్తూ ఉండేవాడు. గడిచిన మూడు సంవత్సరాల నుండి 13 లక్షలు వడ్డీ అయితే ఆరు లక్షల చెల్లించడం జరిగింది మిగతా ఏడు లక్షలు బాకీ చెల్లించాలని గంగాధర్ రెడ్డి, మల్లారెడ్డి లు నాగయ్యను అడగడంతో ఇరువురు మధ్య మాట పెరిగి ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. ఈ ఘర్షణలో కప్పల నాగయ్య, అనిల్ కుమార్, తుమ్మల గంగాధర్ రెడ్డి, మల్లారెడ్డి లకు గాయాలయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న సీఐ సీతారామరెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని గాయాలైన వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కప్పల నాగయ్య పరిస్థితి విషమంగా ఉండడంతో ఆయనను మెరుగైన వైద్యం కోసం కడపకు తరలించారు. ఈ సంఘటనపై ఇరు వర్గాలపై కేసు నమోదు చేసినట్లు సిఐ సీతారామి రెడ్డి తెలిపారు.

## శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి సమేత రామలింగేశ్వర స్వామి కార్తీకమాస ఆహ్వాన పత్రిక విడుదల



ప్రజాభూమి పోరుమామిళ్ల

పోరుమామిళ్ల మండలం బ్రాహ్మణ వీధిలో వెలసిన శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం అండ్ ట్రస్ట్ రానున్న కార్తీకమాసం పురస్కరించుకొని గురువారం ఆహ్వాన పత్రికను విడుదల చేయడం జరిగినది. కార్తీకమాసానికి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కమిటీ యాజమాన్యం వారు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు ఇందులోని భాగంగా కార్తీకమాసఆహ్వాన పత్రికలను విడుదల చేయడం జరిగింది ఆలయ అర్చకులు ప్రధాన కార్యదర్శి మధు శర్మ మాట్లాడుతూ స్వామివారికి కార్తీక మాసంలో విశేషంగా సుప్రభాత సేవ అభిషేకాలు అర్చనలు ఏకాంత సేవలు గుడి ఉత్సవం మరియు హెూమాధి కార్యక్రమాలు తీర్థ ప్రసాద వితరణ అన్నధానాలు నిర్వహిస్తాము ప్రతి శుక్రవారం కోలాటం నృత్య ప్రదర్శన ఏర్పాటు చేయడం జరుగుతుంది కావున భక్తులందరూ కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆ దేవదేవుని ఆశీస్సులు పొందవలసిందిగా కోరడమైనది ఈ కార్యక్రమంలో ధర్మకర్త కె. సత్యనారాయణ రెడ్డి కమిటీ సభ్యులు డి.విజయభాస్కర్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, రామిరెడ్డి, మురళి, శ్రీకాంత్, సుబ్బయ్య కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది

## డిజిటల్ క్యూఆర్ కోడ్ గురించి వివరిస్తున్న మాజీ ప్రభుత్వ సలహాదారుడు నాగార్జునరెడ్డి



ప్రజాభూమి పోరుమామిళ్ల : బెంగళూరు లోని మార్తల్లి. హిందుస్థాన్ కాలేజీ దగ్గర .వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రారంభించిన డిజిటల్ .క్యూ. ఆర్ .కోడ్. గురించి. మాజీ పంచాయతీ రాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి బెంగళూరులో ఉన్న వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పీజీలు. నిర్వహిస్తున్న వారు వారు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా నాగార్జున్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి నాయకుల పైన కార్యకర్తల పైన జరుగుతున్న అరాచకాలు అక్రమ కేసులు మర్డర్లు చేస్తూ వైసిపి నాయకులు అభిమానులను. భయభ్రాంతులను చేస్తూ. పోలీసులు సోషల్ మీడియా లో యాక్టివ్గా.ఉన్న వారిపై అక్రమ కేసులు బనయిస్తూ జైల్లో పెట్టడం .ఎమ్మెల్యేలు ఎంపీల పైన మాజీ మంత్రుల పైన అక్రమ కేసులు బనాయించి . కక్ష సాధింపు చేస్తూ. జైలు పాలు చేయడం రాష్ట్రంలో అరాచక పాలనను వ్యతిరేకరిస్తూ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి డిజిటల్ బుక్ ని ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులకు గాను వైసిపి కార్యకర్తలకు అభిమానులకు అక్రమ కేసులు పోలీసులు ఈ డిజిటల్ బుక్కులో ఎంట్రీ చేస్తే వైసిపి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత . ఇప్పుడు మన వైసిపి కార్యకర్తలపై అక్రమ కేసులను పెట్టిన . పోలీస్ అధికారులు ఎక్కడ ఉన్నా వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని వారిని చట్టం ప్రకారం కోర్టులో నిలబెడతామని జగన్మోహన్ రెడ్డి తెలియజేశారు. కావున ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క వైసీపీ కార్యకర్త ధైర్యంగా ఉండి. మీ అన్యాయాలను. క్యూ. ఆర్ . కోడ్ . ద్వారా అన్యాయానికి గురి అయిన ప్రతి కార్యకర్తకు భరోసా ఇచ్చారని.ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని పార్టీ కార్యకర్తలకు నాయకులకు మన పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని విధాల న్యాయం చేస్తానని చెప్పారని. తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన. గాజులపల్లిపెద్దిరెడ్డి. కాటసాని వెంకటరెడ్డి. కడప రమణారెడ్డి. వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు కె. ముఖేష్ ఎంపిక

ప్రజాభూమి, ముదిగుబ్బ

అనంతపురంలోని ఆర్ట్స్ కాలేజీలో నిన్న జరిగిన ఎస్జిఎఫ్ (స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) ఆధ్వర్యంలోని అండర్%-%14 హ్యాండ్‌బాల్ సెలెక్షన్ పోటీలలో, స్థానిక ప్రీవియస్ పాఠశాల విద్యార్థి కె. ముఖేష్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ పీవీ నాయుడు మాట్లాడుతూ ముఖేష్ రాష్ట్ర స్థాయిలోనే కాకుండా, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాలను సాధించాలని ఆకాంక్షిస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఈటి జ్యోతి యాదవ్, ప్రిన్సిపాల్ మనీషా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## జర్నలిస్టుల సంక్షేమ పథకాలను తక్షణమే పునరుద్దించండి

### - మీడియా అక్రెడిటేషన్ నోటిఫికేషన్ తక్షణమే విడుదల చేయాలి

### -ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్



ప్రజాభూమి,పొదలకూరు

గత ప్రభుత్వాల హయాంలో ఉన్న జర్నలిస్టు సంక్షేమ పథకాలను తక్షణమే పునరుద్ధరించాలని ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీ రామ్ యాదవ్ కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ నెల్లూరు జిల్లా అధ్యక్షులు మన్నెపల్లి సురేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో శ్రీ రామ్ మాట్లాడుతూ నెల్లూరు పున్నమి పత్రిక ఎడిటర్ కోటేశ్వరరావు సతీమణి అకాల మరణానికి చింతిస్తూ ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారిని పరామర్శించడం జరిగినదని పేర్కొన్నారు.అలాగే ఈ సందర్భంగా ప్రజల సంక్షేమం కోసం అనేక జీ.ఓ.లను విడుదల చేసే ప్రభుత్వాలు మీడియా అక్రిడిటేషన్ జీ.ఓ. ఇచ్చి, నోటిఫికేషన్ విడుదల చేయడంలో తీవ్ర ఆలస్యం చేస్తూ ఉండటం వల్ల వర్కింగ్ జర్నలిస్టులు అభద్రతా భావానికి గురి అవుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వర్కింగ్ ప్రింట్ అండ్ ఎలక్ట్రాని మీడియా జర్నలిస్టులు అందరికీ సులభతరంగా అక్రిడేషన్ మంజురు అయ్యే విధంగా జూలై లో ఇచ్చిన జీవో ప్రకారం తక్షణమే నోటిఫికేషన్ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా గత ప్రభుత్వ హయాంలో ఉన్న జర్నలిస్టు యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ పాలసీ,, సంక్షేమ నిధి తక్షణమే పునరుద్ధదించాలని, జర్నలిస్ట్ హెల్త్ కార్డు పరిమితి రెండు లక్షల నుంచి పది లక్షలకు పెంచాలని శ్రీ రామ్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించడమే కాక ఇంటి నిర్మాణానికి తగు ఆర్థిక సహాయం అందించాలని కోరారు. దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలలో 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న జర్నలిస్టులకు పెన్షన్స్ సౌకర్యం అమలు చేస్తున్నారన్నారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ లో 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వర్కింగ్ మీడియా ప్రతినిధులకు 15,000 పెన్షన్ సౌకర్యాన్ని కలిగించాలని ఆయన కోరారు. జర్నలిస్టుల మీద, పత్రిక కార్యాలయాల మీద దాడులు జరుగుతున్న నేపథ్యంలో తక్షణమే మీడియా దాడుల నిరోధక కమిటీని ఏర్పాటు చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఏ.పీ.ఎం.పీ.ఎ నెల్లూరు జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు కామంచి హాజరత్ ప్రధాన కార్యదర్శి మేకల ప్రభాకర్ కార్యవర్గ సభ్యులు కల్లూరు సుధాకర్ రెడ్డి మరియు ఏ.పీ.ఎం.పీ.ఎ కుటుంబ సభ్యులు పొదలకూరు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొనడం జరిగినది.

## ఈ పంట రికార్డులు సామాజిక తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి

**ఈ పంట నమోదుకు అక్టోబర్ 25 ఆఖరు తేదీ : జిల్లా వ్యవసాయ అధికారి జడ్ వెంకటేశ్వరరావు.**

**యలమంచిలి 5510 ఎకరాలకు గాను 5387 ఎకరాలు ఈ పంట నమోదు.**



యలమంచిలి ప్రజాభూమి ప్రతినిధి

వరి పంట సాగు చేసే రైతులందరూ ఈ పంట నమోదు కచ్చితంగా చేయించుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి జెడ్ వెంకటేశ్వరరావు తెలిపారు.గురువారం పశ్చిమగోదావరి జిల్లా యలమంచిలి మండలం ఇలపకుర్రు గ్రామంలో ఈ పంట సూపర్ చెక్ రికార్డులను సామాజిక తనిఖీ నిమిత్తం ఆయన సందర్శించారు. కార్యక్రమంలో భాగంగా రైతులతో ఆయన ముఖాముఖిగా మాట్లాడి ఈ పంట నమోదు అనేది కచ్చితంగా పంట సాగు ఎవరు చేస్తారో ఆరైతే చేయించుకోవాలని దాని ద్వారా ప్రభుత్వం నుంచి వచ్చే ఇన్పుట్ సబ్సిడీ, కౌలు రైతులకు ఇచ్చే అన్నదాత సుఖీభవ, మొదలైనటువంటి వ్యవసాయ ఉపకరణాలను,పొలం సాగు చేసే రైతులు అందరూ ఈ పంట ద్వారా లబ్ధి పొందేలా నమోదు చేయించుకోవాలని తెలియజేశారు.అలాగే పంట సాగు విషయంలో కౌలు దారులు లబ్ధి పొందేలా సొంత రైతులకు ఈ పంట విషయంలో వాళ్లకి ఉన్నటువంటి అపోహలను నివృత్తి చేసి సాగుదారునికి ప్రభుత్వం ద్వారా వచ్చేటటువంటి అన్ని సబ్సిడీలను పొందేలా చూడవలసినదిగా గ్రామ రెవెన్యూ అధికారి,మండల వ్యవసాయ అధికారికి సూచించారు. జిల్లా మొత్తంగా సుమారుగా 211975 ఎకరాలు వరి సాగు చేస్తున్నారని అందులో 20 85 29 ఎకరాలు ఈ పంట నమోదు చేయడం ఇప్పటివరకు జరిగిందని పేర్కొన్నారు.యలమంచిలి మండలంలో మొత్తం 5510 ఎకరాలకు గాను 5387 ఎకరాలు ఈ పంటలో నమోదు అయ్యాయని తెలిపారు. మిగిలిన వ్యవసాయ,ఉద్యాన పంటలు సాగు చేసే రైతులు అక్టోబర్ 25 లోపు పంట నమోదు చేయించుకోవాలని కోరారు. ఈ పంట నమోదుకు చివరి తేదీ అక్టోబర్ 25 మాత్రమేనని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని డి.బాలత్రిపుర సుందరి, గ్రామ రెవెన్యూ అధికారి టి.శ్రీనివాసరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు బి.శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌తో సూపర్ లైఫ్

- జీవిత, ఆరోగ్య కుటుంబ బీమా, ప్రాణ రక్షక మందులపై సున్నా జీఎస్టీ
- విప్లవాత్మక సంస్కరణలపై గ్రామస్థాయి నుంచి విస్తృత అవగాహన కార్యక్రమాలు
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ




ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి చొరవతో అందుబాటులోకి వచ్చిన జీఎస్టీ సంస్కరణల ఫలాలతో సామాన్యులకు ఎంతో మేలు జరుగుతుందని.. సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్‌తో సామాన్యుల జీవితాల్లో కొత్త వెలుగులు వస్తున్నాయని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.నగరంలోని ఓల్డ్ జీజీహెచ్ వద్ద గురువారం ఉదయం సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ అవగాహన ర్యాలీని కలెక్టర్ లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, జీఎస్టీ విజయవాడ జాయింట్ కమిషనర్ ఎస్.ప్రశాంత్ కుమార్.. అధికారులతో పాటు ఎన్టీఆర్ జిల్లా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ సూపర్ జీఎస్టీ 2.0తో వివిధ రంగాల్లో భారం తగ్గిందని.. జీవిత బీమాపై పాత రేటు 18 శాతం ఉంటే ఇప్పుడది సున్నా శాతం అయిందని, ఆరోగ్య–కుటుంబ బీమాలోనూ ఇదే రకమైన మినహాయింపు అందుబాటులోకి వచ్చిందన్నారు. గతంలో ప్రాణ రక్షక మందులపై జీఎస్టీ 12 శాతం ఉంటే ఇప్పుడది సున్నా శాతం అయిందన్నారు. వైద్య పరికరాలు, డయాగ్నస్టిక్ కిట్లపై 12 శాతం ఉన్న పన్ను 5 శాతానికి తగ్గిందన్నారు. ఈ సంస్కరణలతో జరుగుతున్న మేలుపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు గ్రామస్థాయి నుంచి విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రులు, రైతు సేవా కేంద్రాలు, అంగన్వాడీలు, విద్యా సంస్థలు.. ఇలా ప్రతిచోటా అవగాహన కల్పిస్తున్నామన్నారు. జీఎస్టీ రేట్ల తగ్గింపుతో ఆదా అయిన సొమ్ము ప్రజల జీవితాలకు కొత్త దిశను చూపిస్తాయని, ఈ డబ్బు పెట్టుబడి కోసం, చదువుకోసం, డిపాజిట్ల కోసం.. ఇలా వివిధ రకాలుగా సద్వినియోగం చేసుకోవచ్చన్నారు. కొత్త జీఎస్టీ సంస్కరణలతో రాష్ట్ర ప్రజలకు రూ. 8 వేల కోట్లు, జిల్లా ప్రజలకు దాదాపు రూ. 300 కోట్లు మేర ప్రయోజనం కలుగుతుందన్నారు. ఇంత మంచి అవగాహన కార్యక్రమంలో భాగస్వాములైన జిల్లా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్‌కు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, ఆసుపత్రులు, డయాగ్నిస్టిక్ కేంద్రాలు.. ఇలా ప్రతిచోటా కొత్త జీఎస్టీ సంస్కరణలతో కలుగుతున్న ప్రయోజనాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. జీవిత, ఆరోగ్య బీమాలకు సంబంధించి అధిక ప్రయోజనాలు సామాన్యులకు చేరువవుతున్నాయన్నారు. జీవిత బీమాలో తక్కువ ప్రీమియంతో ఎక్కువ కవరేజ్ లభిస్తుందని, ఆరోగ్య కుటుంబ బీమాలో ప్రతి రెన్యువల్‌లోనూ 18 శాతం ఆదా అవుతుందని వివరించారు. చికిత్సా ఖర్చులు, పరీక్షల ఖర్చులూ తగ్గుతాయని జేసీ ఇలక్కియ వెల్లడించారు.

జీఎస్టీ విజయవాడ జాయింట్ కమిషనర్ ఎస్.ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ.. సాధారణ మందులపై పాత జీఎస్టీ 12 శాతం ఉంటే ఇప్పుడది 5 శాతానికి తగ్గిందని, టెస్టింగ్ కిట్లుపై పాత జీఎస్టీ 12 శాతం ఉంటే ఇప్పుడది 5 శాతానికి తగ్గిందన్నారు. వైద్య ఆరోగ్య రంగంతో పాటు వివిధ రంగాల్లో జీఎస్టీ సంస్కరణలతో కలుగుతున్న ప్రయోజనాలపై ప్రత్యేక ప్రచార కార్యక్రమం ద్వారా అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. వైద్య సేవల రంగంలో జీఎస్టీ సంస్కరణల ప్రయోజనాలను డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని వివరించారు.

కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సాధు ప్రసాద్, సెక్రటరీ డీవీఆర్ సాయికుమార్, ట్రెజరర్ జి.శ్రీహరిరావు, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, ఔషధ నియంత్రణ పరిపాలన అసిస్టెంట్ డైరెక్టర్ కె. అనిల్ కుమార్, జీఎస్టీ గొల్లపూడి సర్కిల్ అసిస్టెంట్ కమిషనర్ ఎస్.ప్రజ్ఞా రాధిక, ఆసుపత్రి వైద్యాధికారులు, జీఎస్టీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల సత్వర పరిష్కారానికి చర్యలు - జిల్లా కలెక్టర్




ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం: జిల్లాలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల సత్వర పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ లోని పీజీఆర్ఎస్ సమావేశపు మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా విజిలెన్స్ పర్యవేక్షణ కమిటీ సమావేశం జరిగింది. పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా, కమిటీ సభ్యులతో కలిసి ఆయన పౌర హక్కుల రక్షణ చట్టం 1955, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ నివారణ చట్టం 1989, మాన్యువల్ స్కావెంజింగ్ చట్టాల అమలు తీరును చర్చించారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ పెండింగ్ కేసుల వివరాలు, బాధితులకు తక్షణ పరిహారం అందించేందుకు తీసుకుంటున్న చర్యలపై ఆయన సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ పెండింగ్ కేసుల విషయంలో ఎలాంటి జాప్యం చేయకుండా సత్వర పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ క్రమంలో ఆయన జిల్లాలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు ఎన్ని నమోదయ్యాయి, వాటిలో ఎన్ని చార్జిషీట్లు ఫైల్ చేశారు, కేసులను ఫైల్ చేయడంలో జాప్యానికి గల కారణాలు, ఇప్పటివరకు అట్రాసిటీ బాధితులకు నష్టపరిహారం ఎంత అందించారని ఆయన డివిజన్ల వారీగా సమీక్షించారు.

బందరు డివిజన్ లో 14 కేసులు, గుడివాడ 6, గన్నవరం 10, అవనిగడ్డ డివిజన్ లో 5 కలిపి మొత్తం జిల్లాలో 35 కేసులు విచారణలో ఉన్నాయని సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు షేక్ షాహిద్ బాబు వివరించారు. అదేవిధంగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులలో 31 మంది బాధితులకు రూ.66.23 లక్షలు పరిహారం ప్రభుత్వం ద్వారా అందించినట్లు కమిటీకి తెలిపారు.పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ వర్గాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న జిల్లా కలెక్టర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విదేశాలలో ఉన్నత విద్యనభ్యసించే దళిత విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ విదేశీ విద్య పథకం ద్వారా ఆర్థిక సహకారం అందిస్తుందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా దళిత వర్గాల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని అన్నారు.గూడూరు మండలంలోని కంచకోడూరు, పఠాన్ పేట, అదేవిధంగా వలందపాలెం, నవీన్ మిట్టల్ కాలనీ తదితర గ్రామాలలో సరైన శ్మశాన వాటికలు లేవని, వాటికి రహదారులు, ప్రహరీ గోడలు నిర్మించాలని గుమ్మడి విద్యాసాగర్ తదితర కమిటీ సభ్యులు కలెక్టర్ ను కోరారు. దీనిపై ఆయన స్పందించి అందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు.సమావేశంలో డీఆర్వో కె చంద్రశేఖర రావు, ఏఎస్పీ వీవీ నాయుడు, కే ఆర్ ఆర్ సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, మచిలీపట్నం, అవనిగడ్డ, గుడివాడ, గన్నవరం డీఎస్పీలు సిహెచ్ రాజా, టి విద్యశ్రీ, ధీరజ్ వినీల్, సిహెచ్ శ్రీనివాసరావు, మచిలీపట్నం ఆర్డీవో కే స్వాతి, గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫణి ధూర్జటి, కమిటీ సభ్యులు గుమ్మడి విద్యాసాగర్, వేణుగోపాల్, మహమ్మద్ బాజీ, నక్క విజయబాబు, పి వెంకటేశ్వరరావు, కొండ నాగేశ్వరరావు, నరేష్ కుమార్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కొరతపై డీలర్లతో సమావేశం అయిన ఏ డి ఏ రమేష్ రెడ్డి

ప్రజాభూమిప్రతినిధి - ఏర్పేడు



యూరియా కొరత కాంప్లెక్స్ ఎరువుల సరఫరా పై మండలంలోని డీలర్లతో వ్యవసాయ శాఖ శ్రీకాళహస్తి ఏడిఏ రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం ఏడిఏ రమేష్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటలు సాగు చేస్తున్న ప్రతి రైతుకు యూరియా కు సంబంధించి కార్డులు సంబంధిత రైతు సేవ కేంద్రాలలో ఇవ్వబడును అని తెలిపారు. ఈ కార్డులలో రైతు పూర్తి వివరాలతో పాటుగా రైతుకు ఉన్నటువంటి విస్తీర్ణం బట్టి ఎన్ని బస్తాలు ఇవ్వాలో రాసి సంబంధిత రైతు సేవ కేంద్రం సిబ్బంది, వ్యవసాయ అధికారి సంతకం

క్యూర్ కోడు ఉండును అని యూరియా కావలసిన రైతు విధిగా ఈ కార్డు మరియు ఒరిజినల్ ఆధార్ కార్డు విధిగా తీసుకొని రావాలి అని రైతులకు సూచించారు. డీలర్లు కూడా ఈ కార్డు ఉంటేనే యూరియా ఇవ్వవలెను అని ఆదేశించారు. ఎప్పటికప్పుడు ఇఫమ్స్ పోర్టల్ నందు రైతు వేలిముద్ర లేదా ఓటిపితో ఆన్లైన్ చేయవలెను అని తెలిపారు. యూరియా అమ్మకాలను ప్రతి డీలరు నిర్దేశించిన ప్రొఫార్మా లో రైతు వారీగా నమోదు చేయవలెను

నిబంధనలు అతిక్రమించిన డీలర్ల పై కఠిన చెర్యలు తీసుకొనబడును అని హెచ్చరించారు. ఈ ప్రక్రియ కేవలం బ్లాక్ మార్కెట్ ను నిరోధించేందుకు మాత్రమే అని రమేష్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ అధికారి సాగరిక, శ్రీకాళహస్తి సూర్య ప్రకాష్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వాగులో కొట్టుకుపోతున్న మహిళలు రక్షించిన పోలీసులు.

ప్రజాభూమి బుట్టాయిగూడెం.



వాగు దాటుండగా, ప్రమాదవశాత్తు వాగులో కొట్టుకుపోతున్న మహిళను బుట్టాయిగూడెం ఎస్సై దుర్గా మహేశ్వరరావు, ఆయన సిబ్బంది రక్షించిన సంఘటన చోటుచేసుకుంది. మండలంలోని జైనువారిగూడెం కు చెందిన ఇరపా అన్నామణి జల్లేరు కాలువ దాటే క్రమంలో నీటి ప్రవాహానికి కొట్టుకు పోయినట్లు రాబడిన సమాచారం మేరక ఎస్సై దుర్గా మహేశ్వర రావు ఆధ్వర్యంలో సిబ్బంది వాగులో గాలింపు చర్యలు చేపట్టి ఆమెను ప్రాణాలతో రక్షించారు. ఇరపా అన్నమణి, భర్త సులేమాన్, (35) జైనవారి గూడెం నుండి భర్త గ్రామం వెల్తురువారి గూడెం వెళ్తుండగా జల్లేరు కాలువ దాటే క్రమం లో నీటి భర్త గ్రామంప్రవాహానికి కొట్టుకొని పోయినట్లుగా ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.వాగులో కొట్టుకుపోతున్న మహిళను ప్రాణాలతో రక్షించిన బుట్టాయిగూడెం సబ్ ఇన్స్పెక్టర్ దుర్గామహేశ్వరరావునుసబ్ ఇన్స్పెక్టర్ దుర్గామహేశ్వరరావును, సిబ్బందిని పోలవరం డిఎస్పి ఎం వెంకటేశ్వరరావు, జీలుగుమిల్లి ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భముగా పోలవరం డిఎస్పి ఎం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలకు ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తితే, వెంటనే పోలీసులకు (డయల్ 112) లేదా స్థానిక విపత్తు సహాయక బృందాలకు ఫోన్ చేసి సహాయం పొందవచ్చని సూచించారు.

ఎగువ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలు నేపథ్యంలో చెరువులు, కుంటల పట్ల జాగ్రత్త వహించాలని, నదులు, వాగు లతో పాటు చెరువులు, కుంటలు కూడా నిండి ప్రవహించే అవకాశం ఉంది కాబట్టి వాటి వద్ద కూడా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.

ప్రజలందరూ బాధ్యతగా వ్యవహరించి, తమ ప్రాణాలను మరియు ఆస్తులను రక్షించుకోవాలని పోలవరం డిఎస్పి ఎం వెంకటేశ్వరరావు సూచించారు.

# ప్రజాభూమి

## ఏలూరు, పశ్చిమగోదావరి 4

**శుక్రవారం , 10 అక్టోబర్, 2025**


## చట్టాలను అమలు చేయని అధికారులను శిక్షించాలి
### ఆది వాసి సంక్షేమ పరిషత్ డిమాండ్

ప్రజా భూమి, వేలేరుపాడు



ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన చట్టాలను అమలు చేయని అధికారులను చట్టపరంగా శిక్షించాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆదివాసీ సంక్షేమ పరిషత్ ,ఆదివాసీ విద్యార్థి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన వేలేరుపాడు లో సమావేశం నిర్వహించారు .ఈ సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ, ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో భారత రాజ్యాంగం ఆదివాసీల హక్కుల రక్షణ కోసం ఏర్పాటుచేసిన చట్టాలను, అమలు చేయని ఏజెన్సీ ప్రాంత అధికారులపై క్రిమినల్ కేసులు వేయాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ మండలాలలో అక్రమంగా గిరిజన స్థలాల్లో నిర్మిస్తున్న నూతన నిర్మాణాలను అరికట్టడంలో అధికారులు విఫలమయ్యారని ధ్వజమెత్తారు. పోలవరం ప్రాజెక్టు విషయంలో సైతం గిరిజనులకు అన్యాయం జరిగిందని ఆరోపించారు. వలస వచ్చిన గిరిజనేతరులు పక్షాన అధికారులు పనిచేస్తూ వారికి ప్యాకేజీలు దోచిపెడుతున్నారని ఆరోపించారు. ఆదివాసీల భూములను ఆక్రమించి సాగు చేసుకుంటున్న గిరిజనేతరులకు పోలవరం భూ నష్టపరిహారాలు చెల్లించటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వ్యాపారులు గిరిజనుల భూములతో పాటు ఆర్ అండ్ బి స్థలాలను కూడా ఆక్రమించుకుంటున్న అధికారులు పట్టించుకోకపోవడంలో అర్థం ఏమిటని ప్రశ్నించారు. ఈ విధమైన అక్రమాలకు సహకరించే ప్రతి ఒక్క అధికారుల పై క్రిమినల్ కేసులు పెట్టి జైల్లోకి పంపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ పరిషత్ మండల ప్రధాన కార్యదర్శి ఊకే ముత్యాలరావు, ఏవీఎస్పీ మండల అధ్యక్షుడు పొట్ల మోహన్ దొర, శ్రీకాంత్, గణేష్, బ్రహ్మయ్య, పుల్లారావు, సూరిబాబు, వెంకటేష్ తదితరులంతా పాల్గొన్నారు.

## హాస్టల్లో ఉండే విద్యార్థులు ఆరోగ్య సూత్రాలు తప్పక పాటించాలి

ప్రజా భూమి ఏలూరు జిల్లా ప్రతినిధి



హాస్టల్ విద్యార్థులు ఏ చిన్న పాటి అనారోగ్య సమస్య వచ్చిన ,అశ్రద్ధ చేయకుండా హాస్టల్ వార్డెన్ గాని, వైద్య సిబ్బంది కి గాని సమాచారం ఇవ్వాలని అశ్రద్ధ చేస్తే వ్యాధి ముదిరి ప్రాణాపాయం అయ్యే అవకాశం ఉందని అసిస్టెంట్ మలేరియా అధికారి జే గోవిందరావు అన్నారు.ఏలూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు స్థానిక అమీనాపేట షెడ్యూల్ కులాల( ఎస్సీ), వెనుకబడి తరగతుల (బిసి), సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్ వైద్య బృందం విద్యార్థులందరికీ వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా అసిస్టెంట్ మలేరియ అధికారి జే. గోవిందరావు మాట్లాడుతూ వర్షాకాలంలో ఎక్కువగా విద్యార్థులు జ్వరాలతో బాధపడతారని ముఖ్యంగా టైఫాయిడ్ డెంగు మలేరియా, దగ్గు జలుబు అతిసార మొదలగు వ్యాధితో బాధపడుతూ సొంత వైద్యం చేసుకుని అశ్రద్ధ చేస్తారని అది మంచిది కాదని, విద్యార్థులు దోమల నిర్మూలనలో తీసుకోవలసిన జాగ్రత్త గూర్చి వివరించారు. పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ మానస,డాక్టర్ ప్రగతి, డాక్టర్ నవ్య మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని భోజనానికి ముందు ప్లేట్లు కాళ్లు చేతులు శుభ్రపరచుకోవాలని బాలికలు నెలవారీ ఋతుస్రావ ములో ఏమైనా ఇబ్బందులు ఉంటే, రుతుశ్రవా ము క్రమం తప్పకుండా రాకుంటే వైద్యులను సంప్రదించాలని వాడే దుస్తులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. హాస్టల్ విద్యార్థులకు ప్రతినెల వైద్య పరీక్షలు నిర్వహిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు కే సుబ్బలక్ష్మి, వి సుబ్బలక్ష్మి మగ ఆరోగ్య కార్యకర్తలు మేక శ్రీనివాసరావు, నాగరాజు ఆశా కార్యకర్తలు హాస్టల్ వార్డెన్స్ పాల్గొన్నారు.

## ప్రతిభావంతులైన విద్యార్థులకు మానవత సంస్థ ఆర్థిక సహాయం

ప్రజాభూమి, కామవరపుకోట

తడికలపూడి శాఖ వారి ఆధ్వర్యంలో ప్రతిభావంతులైన విద్యార్థులకు తడికలపూడి గ్రామంలో ఆల్ ఇండియా జేఈఈ మెయిన్స్ లో 2004 ర్యాంకు సాధించిన గుడివాడ. వినీత శ్రీ సాయి లలిత కి మానవతా సంస్థ ద్వారా25,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం. సాగిపాడు గ్రామంకి చెందిన పరసా నిశాంత్ గోపన్నపాలెం కేంద్రీయ విద్యాలయ సెంట్రల్ గవర్నమెంట్ స్కూల్లో చదువుతున్న విద్యార్థికి 5,000 వేల రూపాయలు ఆర్థికసహాయాన్ని సొసైటీ చైర్ పర్సన్ తూతా బాలాజీ కుమార్, మానవత గౌరవ డైరెక్టర్ మర్రి సుధాకర్ రావు గారి కుమారుడు హరికృష్ణ చేతుల మీదగా మొత్తం 30,000 రూపాయలు నగదు ప్రోత్సాహకం విద్యార్థుల తల్లిదండ్రులు సత్య రమేష్, దివ్యరాజేష్ లకు అంద చేశారు. సొసైటీ చైర్ పర్సన్ బాలాజీ మాట్లాడుతూ మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చేసే కార్యక్రమాలు పేదరికంలో ఉన్న ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని, ఆర్థికంగా వెనకబడి ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి వారికి ఆర్థిక తేవడం ఎంతో గర్వకారణం అన్నారు. మర్రి హరికృష్ణ (న్యూజిలాండ్ ) మాట్లాడుతూ పేదరికంలో ఉన్న ప్రతిభ గల విద్యార్థులకు నా యొక్క ప్రోత్సాహం ఎప్పుడు ఉంటుందని ప్రతి సంవత్సరం 10వ తరగతి లో ఫస్ట్ సెకండ్ ర్యాంకులు వచ్చిన తడికలపూడి మానవతా శాఖ పరిధిలో ఉన్న ఐదు జడ్పీహెచ్ స్కూల్స్ కు ప్రతి సంవత్సరం ఒక స్కూలుకి 10000 చొప్పున ఐదు స్కూల్ కి 50 వేల రూపాయలు ప్రోత్సాహక బహుమతులు ,నగదు బహుమతులు ఇస్తా అని చెప్పినారు. ఈ కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్లు కరటూరి గంగాధర ప్రసాద్, నల్లూరి కాంతారావు, కోల శ్రీనివాసరావు, అత్యం వెంకటేశ్వరావు కార్యవర్గ సభ్యులు ముళ్ళపూడి బాబి, గుల్ల రాంబాబు,మోటిపల్లి శ్రీనివాసరావు, జాదం నరేష్, బొంతు సౌజన్య, నల్లూరి గంగరాజు, మెరువ రమణ, తంగెళ్ళపల్లి సురేష్, మట్టి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## దళితులను దగా చేసిన చరిత్ర మాజీ సీఎం జగన్ రెడ్డి సొంతం
### ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్

ప్రజాభూమి ఏలూరు





దళితులను దగాచేసిన చరిత్ర మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి సొంతమంటూ చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ తీవ్రస్థాయిలో విమర్శించారు. అదే అహంకారాన్ని కొనసాగిస్తూ చిత్తూరు జిల్లా దేవకుప్పం మండలం దేవరపట్నం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి సైతం నిప్పుపెట్టిన సంస్కృతి సైతం వైసిపి నాయకులదేనని ధ్వజమెత్తారు. ఇదేఅంశంపై గురువారం ఏలూరులో దళితనేతలు కదంతొక్కారు. తొలుత ఈ కార్యక్రమానికి ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి తన సంఘీభావం తెలిపారు. అనంతరం స్థానిక పవర్‌పేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి ర్యాలీగా పాతబస్టాండ్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకున్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్, రాష్ట్ర మాలల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు మాట్లాడుతూ వైసిపి హయాంలో దళితుల్ని అవమానించి, అణచివేయాలని అనుకోవడం నిజంకాదా అని ప్రశ్నించారు. అదే విషసంస్కృతిని మాజీ సీఎం జగన్ తాడేపల్లి ప్యాలెస్ నుండే ప్రస్తుతం కూడా నడిపించాలని చూస్తున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం దళిత పక్షపాతిగా పేరుగాంచిందని, అటువంటి ఆటలను సాగనివ్వబోమని ఈ సందర్భంగా వారు స్పష్టంచేశారు. కార్యక్రమంలో నాయకులు ఉన్నమట్ల సునీత, జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు జుంజు మోసెస్, కార్పొరేటర్ తంగిరాల అరుణా సురేష్, సన్నీ కోఆప్షన్ సభ్యులు జాలా బాలాజీ, మాజీ వైస్ ఎంపీపీ లంకపల్లి మాణిక్యాలరావు,ఏలూరు నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు పెద్దాడ రమణ, కార్యదర్శి మెల్లిపాక వెంకన్న, ఎస్సీ సెల్ నాయకులు పెద్దపూడి లోవరాజు, మేతర అశోక్ పొణంగి యోహాను,లక్కపోగు రవీంద్ర ,శ్రీకాకుళం రమేష్, కోడెల చంటి, వేముల రంగమ్మ, జ్యోతి, వేల్పుల అరుణ వివిధ హోదాలలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లాభసాటి వ్యవసాయం, రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**- మంత్రి కందుల దుర్గేష్**

**వరి పంట కోత, నూర్పిడి, ధాన్యం తూర్పార పనుల పరిశీలన**

**మంత్రి కందుల దుర్గేష్ స్వయంగా తమ పొలాల్లోకి వచ్చి కలవడంపై ఆనందం వ్యక్తం చేసిన రైతులు**

ప్రజా భూమి నిడదవోలు





లాభసాటి వ్యవసాయం, రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. గురువారం నిడదవోలు నియోజకవర్గంలోని సింగవరం గ్రామంలో పర్యటించిన మంత్రి కందుల దుర్గేష్ వ్యవసాయ క్షేత్రాలను స్వయంగా సందర్శించారు. వరి పంట కోత, నూర్పిడి, ధాన్యం తూర్పార పనులు పరిశీలించారు. యంత్రంలో వరి పనలు వేయడానికి, నూర్చిన తరువాత చెత్తను కుప్ప పెట్టడానికి, ధాన్యాన్ని గోనె సంచుల్లోకి నింపడానికి రైతులు అవలంభిస్తున్న విధానాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులతో ముచ్చటించారు. రైతుల సమస్యలపై, పంట దిగుబడిపై ఆరా తీశారు. కూటమి ప్రభుత్వ పనితీరు, రైతు సేవా కేంద్రాల పనితీరు, రైతుల సమస్యల విషయంలో అధికారుల స్పందనపై అన్నదాతల అభిప్రాయం తీసుకున్నారు. అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ యోజన తొలి విడత ఆర్థిక సాయం, సకాలంలో ధాన్యం సేకరణ, డబ్బులు జమ చేయడం, గత ప్రభుత్వ ధాన్యం బకాయిలు విడుదలపై రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు. రబీలో ధాన్యం సేకరణకు తీసుకుంటున్న చర్యలను తెలిపారు. రైతన్న ఆరుగాలం శ్రమించి పండించిన పంటను సకాలంలో సేకరించి డబ్బులు జమ చేస్తామని హామీ ఇచ్చారు.సీఎం చంద్రబాబునాయుడు రైతు పక్షపాతి అని రైతులకు తెలిపి కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను, విధానాలను వివరించారు. మంత్రి కందుల దుర్గేష్ స్వయంగా తమ పొలాల్లోకి వచ్చి కలవడంపై రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

## శ్రీ శ్రీ శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో శ్రీ దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా భారీ అన్నసమారాధన కార్యక్రమం..

**- ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య చంటి, ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు..**


ప్రజాభూమి ఏలూరు.



ఏలూరు పాండురంగ థియేటర్ రోడ్డులో వేంచేసియున్న శ్రీ శ్రీ శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో జరిగిన శ్రీ దేవీ శరన్నవరాత్రుల మహోత్సవముల సందర్భంగా గురువారం భారీ అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉత్సవ కమిటీ వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ రెడ్డి అప్పల నాయుడు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వారి చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేలాది మందికి అన్నప్రసాదం చేయడం ఎంతో పవిత్రమైన కర్తవ్యం అని, దీనివల్ల భక్తి భావనతో పాటు సేవా దృక్పథం పెంపొందుతుందని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాల్లో తాను కూడా పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. శ్రీ శ్రీ శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆ అమ్మవారిని ప్రార్థించారు. అన్నీ దానాల్లో కన్న అన్నదానం గొప్పదనీ, ప్రతి ఒక్కరూ అమ్మవారి కృపకు పాత్రులు కావాలని, ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి , ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు ఉత్సవ కమిటీ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాలల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, మాజీ ఈడ చైర్మన్ బొద్దాని శ్రీనివాస్, అమ్మవారి ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## తడికలపూడిలో జీఎస్టీ పై అవగాహన సదస్సు

ప్రజాభూమి, కామవరపుకోట




కామవరపు మండలం తడికలపూడి గ్రామంలో కోపరేటివ్ సొసైటీ బ్యాంక్ ఆవరణలో దేశవ్యాప్తంగా జీఎస్టీ రేట్లు రోజు వారు ఉపయోగించే చాలా వస్తువులపై సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ జిఎస్టి 2.0 సంస్కరణలతో పేద మధ్యతరగతి వర్గాల వరకు సూపర్ గిఫ్ట్ ఇచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం కల్పించింది ఈవో నాగరాజు అన్నారు.ఈ కార్యక్రమం తగ్గిన వస్తువులపై దేశవ్యాప్తంగా కిరాణా సామాగ్రి రోజువారి నిత్యవసరాలు ఆరోగ్యం జీవితదేమా దుస్తువులు పాదరక్షలు మందులు స్టేషనరీ వీటిపై జిఎస్టి రేట్లు తగ్గింపు వైద్యరంగంలో తగ్గిన మందులు టాబ్లెట్ సిరప్స్ వాటిపై కూడా తగ్గిన జిఎస్టిపై ఈరోజు తడికలపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది అవగాహన కల్పించారు. పంచాయతీ వన్ టు పంచాయతీలు సెక్రెటరీ ఆధ్వర్యంలో వైద్య అధికారులతో కలిసి తడికలపూడి కోఆపరేటివ్ సొసైటీ బ్రాండ్ ఆవరణలో వైద్యాధికారులు షుగర్ బీపీ పేషెంట్లు గర్భిణీ స్త్రీలకు మెడికల్ ఆఫీసర్స్ ఆశా వర్కర్లు ఏఎన్ఎంలు ఆధ్వర్యంలో పంచాయతీ అధికారుల ఆధ్వర్యంలో తగ్గిన మందులు టాబ్లెట్స్ పై గతంలో ఉన్న రేట్లు ఇప్పుడు తగ్గిన జిఎస్టి రేట్లు పై వచ్చిన పేషెంట్లకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసి వాటి వల్ల ఉపయోగాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తడికలపూడి పంచాయతీ వన్ ఈవో నాగరాజు పంచాయతీ 2 ఈవో భాస్కరరావు తరికలపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ టి అరుణ ఏఎన్ఎం సుమలత ఆశా వర్కర్ లూర్దు మరియమ్మ, సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ పై వైద్యరంగంలో తగ్గిన జిఎస్టి పై మందులపై వచ్చిన మహిళలకు గ్రామంలోని గ్రామస్తులకు వైద్యరంగంలో జిఎస్టిపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం వచ్చిన పేషెంట్లకు సంబంధిత షుగర్ బీపీ ఇతర వ్యాధులకు సంబంధించి టెస్టులు చేసి 104 ఆధ్వర్యంలో మందులు పంపిణీ చేశారు.

## ఏలూరు జిల్లా నూతన జాయింట్ కలెక్టర్ గా అభిషేక్ గౌడ్

ప్రజాభూమి ఏలూరు జిల్లా ప్రతినిది

.ఏలూరు జిల్లా నూతన జాయింట్ కలెక్టర్ గా అభిషేక్ గౌడ్ నియమితులయ్యారు. 2020 బ్యాచ్ కి చెందిన అభిషేక్ గౌడ్ గతంలో అల్లూరి జిల్లా జాయింట్ కలెక్టర్ గా పనిచేసి, బదిలీపై ఏలూరు జిల్లాకు జాయింట్ కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టారు.



## పోతునూరులో శ్రీ గౌరీ దేవి 44 వ వార్షిక మహోత్సవములు

దెందులూరు ప్రజా భూమి ప్రతినిధి:



దెందులూరు మండలం పోతునూరు గ్రామంలో ప్రారంభమైన శ్రీ గౌరీ దేవి మహోత్సవములు నెల రోజులు పాటు జరిగే ఈ ఉత్సవాలకు అమ్మవారిని బ్యాండ్ మేళం సన్నాయి మేళం నడుమ గ్రామంలోని పురవీధుల్లో గ్రామోత్సవం నిర్వహించి నూతనంగా నిర్మించిన గౌరీదేవి ఆలయంలో అమ్మవారిని ప్రతిష్టించారు.44 సంవత్సరాల నుండి గౌరీ సేవా సంఘం ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధల నడుమ సాంస్కృతిక సేవా కార్యక్రమాలతో నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు బిసెట్టి నూకరాజు తెలిపారు .ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గౌరీ సేవా సంఘం సభ్యులు ఆడారి దుర్గా అప్పారావు. దొడ్డి అప్పారావు. ఆడారి కన్నబ్బాయి. బొడ్డేటి సత్యనారాయణ.దొడ్డి అంజిబాబు. రాపేటి వీరబాబు. రాపేటి చంద్రమోహన్. ఆడారి శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## దెందులూరు నర్సింగ్ కళాశాలలో ఘనంగా అట్లతద్ది



దెందులూరు ప్రజా భూమి ప్రతినిధి:

దెందులూరు బి.ఆర్ అండ్ డి స్కూల్ ఆఫ్ నర్సింగ్ కళాశాల లో ప్రిన్సిపాల్ సుగ్గిశెట్టి నూకరాజు ఆధ్వర్యంలో విద్యార్థులు అట్లతద్ది పండుగను ఘనంగా జరుపుకున్నారు. చక్కని రంగవల్లి తో తీర్చిదిద్ది, ఉయ్యాల ఊగుతూ, ఆటపాటలతో నృత్యం చేస్తూ, అట్లు పోసుకుని ఒకరికొకరు పంచుకుని అట్లతద్ది యొక్క శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఐద్వా రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి
### మండల కార్యదర్శి - నిర్మల



ప్రజాభూమి, జీలుగుమిల్లి

ఈనెల 13 నుంచి 15 వరకు అనంతపురంలో జరిగే ఐద్వా రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఐద్వా మండల కార్యదర్శి నేలటూరి నిర్మల పిలుపునిచ్చారు. గురువారం మహాసభల విజయవంతం కోరుతూ మండల కేంద్రంలోని భగత్ సింగ్ కాలనీ బ్యాంక్ ఆఫ్ బరోడా రోడ్ లో మహిళతో 5వ జండా ఆవిష్కరణలు చేసి మహాసభల విజయవంతం ముగ్గులు వేసి నినాదాలు చేశారు. భగత్ సింగ్ కాలనీలో బి సీత జండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి నిర్మల మాట్లాడుతూ రాష్ట్రంలో కల్తీ మద్యం ప్రజల ప్రాణాలను తీసుకుందన్నారు. మహిళలకు ఎన్నికల ముందు కూటమి ఇచ్చిన హామీలు మరిచిపోయి మహిళలపై ఫైనాన్స్ ఆర్థిక భారాలు మోపుతున్నారని విమర్శించారు. మహిళలకు కూటమి ఇచ్చిన హామీలు అమలు కోసం రాష్ట్ర మహాసభల్లో చర్చించి భవిష్యత్ కార్యక్రమం రూపొందించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమాలు ఐద్వా నాయకులు వెంకటలక్ష్మి,సునీత,మనీ, నగీన పాల్గొన్నారు.

## దివ్యాంగుల సూపర్ టాలెంట్ డాన్స్ షోకు ఆర్థిక సహాయం చేసిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

ప్రజాభూమి, జీలుగుమిల్లి

దివ్యాంగుల ప్రతిభను వెలుగులోకి తెచ్చే ఉద్దేశంతో జరగబోయే దివ్యాంగుల సూపర్ టాలెంట్ డాన్స్ షో కార్యక్రమానికి పోలవరం ఎమ్మెల్యే శ్రీ చిర్రి బాలరాజు తమ చిర్రి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.20,000/- ఆర్థిక సహాయం అందించారు.ఈ నెల 19వ తేదీ ఆదివారం, కుక్కునూరు మండలం మారేడుబాక గ్రామంలో ఈ ప్రత్యేక కార్యక్రమం జరగనుంది. సుప్రీం సినిమా ద్వారా ప్రసిద్ధి పొందిన దివ్యాంగుల డాన్స్ మాస్టర్ నాగేశ్వరరావు స్వయంగా ఎమ్మెల్యే ని కలసి ఆహ్వానించారు.ఆహ్వానాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే బాలరాజు , తప్పక హాజరవుతానని హామీ ఇస్తూ, కార్యక్రమం విజయవంతం కావడానికి అవసరమైన అన్ని సహాయాలను అందిస్తానని తెలిపారు.దివ్యాంగుల ప్రతిభకు తోడుగా నిలిచే ఇలాంటి కార్యక్రమాలకు ఎల్లప్పుడూ మద్దతు ఇవ్వడం తమ సామాజిక బాధ్యతగా భావిస్తున్నానని ఎమ్మెల్యే తెలిపారు.



## త్వరలో జగ్గంపేటలో నిర్మాణములోఉన్న అన్నా క్యాంటీన్ ప్రారంభానికి సిద్ధం

### కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



ప్రజాభూమి ప్రతినిధి, జగ్గంపేట.

జగ్గం పేట పట్టణంలో అతి త్వరలో అన్న క్యాంటీన్‌ను ప్రారంభిస్తామని జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ తెలిపారు. గురువారం స్థానిక నాయకులతో కలిసి ఆర్అండ్‌బి అతిథి గృహం ముందు గోకవరం రోడ్డులో నిర్మాణంలో ఉన్న అన్న క్యాంటీన్ భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ వైసిపి హయాంలో ఎలాంటి అభివృద్ధి చేయకపోగా పేదలకు అన్నం పెట్టే అన్నా క్యాంటీన్లను ఆపేసిన అసమర్థ చేతకాని ప్రభుత్వమని విమర్శించారు. టిడిపి అధినేత చంద్రబాబు సిఎంగా ప్రమాణస్వీకారం చేసిన 24 గంట ల్లోనే చరిత్రలో నిలిచిపోయేలా 5 ఫైళ్లపై సంతకాలు చేశారని, అందులో అన్నా క్యాంటీన్ పునఃప్రారంభం ఫైల్‌పై సంతకం చేయటం హర్షణీయమన్నారు. జగ్గంపేటలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో గత నాలుగు సంవత్సరాలుగా టిడిపి నాయకుల, దాతల సహకారంతో అన్నా క్యాంటీన్ ప్రతి సోమవారం ఉచిత అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని అన్నారు. అన్నా క్యాంటీన్ భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి తొందరలోనే ప్రారంభించి ప్రతిరోజు మూడు పూటలా పేదలకు ఐదు రూపాయలకే భోజనం అందిస్తామని నవీన్ తెలియజేశారు. అనంతరం వీరమ్మ చెరువుకు వెళ్లే కాలువ కు సంబంధించిన ఏలేశ్వరం రోడ్ లోని కల్వర్టును నవీన్ పరిశీలించి ఆటో కార్మికులకు స్లాబ్ నిర్మాణం చేసి ఆటో స్టాండ్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, రేఖ బుల్లి రాజు, పిలా మహేష్, మండపాక అప్పన్న దొర, రాయి సాయి, అల్లు అంజిబాబు, కుంచె శ్రీను, డి ఈ ఉమాశంకర్, జేఈ నారాయణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## ఫణీంద్ర కుటుంబానికి ఎమ్మెల్యే దాట్ల పరామర్శ



ప్రజా భూమి కాట్రేనికోన

ప్రముఖ కాంట్రాక్టర్ దొమ్మేటి ఫణీంద్ర తల్లి సత్యవతి ఇటీవల మరణించారు. ఆయన కుటుంబాన్ని ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు గురువారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాగిడి నాగేశ్వరరావు, చెల్లి సురేష్, కముజు లక్ష్మి రమణారావు, గోడి వెంకటరావు, గిడ్డి నాగరాజు, వాసు రాజు, ఏసు రాజు తదితరులు ఉన్నారు.

## క్రమశిక్షణ సహనశీలత వంటి లక్షణాలను విద్యార్థులు అలవర్చుకోవాలి

### తూర్పుగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ ఎన్ లక్ష్మి



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ ఎన్. శ్రీలక్ష్మి గురువారం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఎస్ సి బాలుర వసతి గృహం , ఎస్టీ బాలికల వసతి గృహాలను సందర్శించారు. ఈ సందర్భంగా డి ఎల్ ఎస్ ఎ కార్యదర్శి ఎన్. శ్రీలక్ష్మి విద్యార్థులతో మాట్లాడి వారికి అందచేస్తున్న బోధన పద్ధతులు, వసతి సదుపాయాలు, ఆహార నాణ్యత తదితర విషయాలను తెలుసుకున్నారు. వంటశాల ను తనిఖీ చేశారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకొని మంచి భవిష్యత్తుకు పునాది వేయాలని ప్రోత్సహించారు. క్రమశిక్షణ, సహనశీలత వంటి లక్షణాలను అలవరుచుకోవడం ద్వారా జీవితంలో విజయాన్ని సాధించవచ్చని సూచించారు. వసతిగృహాల్లో ఎటువంటి సమస్యలు ఉన్నా లేదా న్యాయ సంబంధిత సహాయం అవసరమైతే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ హెల్ప్‌లైన్ 15100 ద్వారా సంప్రదించాలని ఆమె విద్యార్థులకు సూచించారు.

## రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యుడు ఇ. లక్ష్మి రెడ్డి కొవ్వూరు మండలంలో ఆకస్మిక తనిఖీలు



ప్రజా భూమి ప్రతినిధి కొవ్వూరు

రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యుడు ఈ లక్ష్మి రెడ్డి కొవ్వూరు మండలం వేములూరు, పసివేదల, నేలటూరు, చాగల్లు మండలాలలోని అంగన్వాడి సెంటర్లు, జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలలోని మధ్యాహ్న భోజన పథకం సదుపాయాలను ప్రత్యక్షంగా గురువారం పరిశీలించారు. విద్యార్థులతో , ఎమ్ ఎస్ ఎల్ పాయింట్ వద్ద జట్టు కూలీలతో సంభాషించడం జరిగింది. అంగన్వాడి సెంటర్లలో, ప్రభుత్వ పాఠశాలల వంటశాలల్లో భోజన సదుపాయాల నిర్వహణ, పౌష్టికాహారం, శుభ్రత తదితర అంశాలను తనిఖీ చేసి, పిల్లలకు సురక్షిత, పౌష్టిక భోజనం అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని లక్ష్మీ రెడ్డి సూచించారు. పరిశుభ్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. అనంతరం చాగల్లు మండలంలోని ఓనగట్ల ఎమ్ ఎస్ ఎల్ పాయింట్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆ సందర్శనలో పరిసరాలను శుభ్రంగా ఉంచడం, స్టాక్ రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించడం వంటి అంశాలను తనిఖీ చేసి, %మీూ% పాయింట్ ఇంచార్జ్ కు రికార్డుల నిర్వహణ విషయంలో స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ సందర్శన లో భాగంగా మధ్యాహ్న భోజన పథకం మరింత సమర్థవంతంగా, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలు అనుసరించి పిల్లలకు తగిన భోజన సదుపాయాలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఫుడ్ కమిషన్ మెంబర్ వెంట జిల్లా బిసి సంక్షేమ అధికారి బి. శశాంక, డీఎం గణేష్ కుమార్, ఏఏఎస్‌వో ఎం. నాగంజనేయులు, ఏజీపీవో ఎం. రంగప్రసాద్, ఫుడ్ సేఫ్టీ అధికారి సుప్రియ , ఐ సి డి ఎస్ అధికారులు స్థానిక అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాయతీ పరిధిలో అవినీతి వాస్తవం అన్న పిఓ..

### సర్పంచ్ చెక్ పవర్ రద్దు చేయండి.. అంబేద్కర్ యువజన సంఘం డిమాండ్



కూనవరం, ప్రజా భూమి

-పంచాయతీ పరిధిలో జరిగిన అవినీతిపై దపదపపాల కార్యక్రమాల ఫలితంగా మేజర్ పంచాయతీలో అవినీతి జరిగిందని కొంత మేరకు అవినీతికి సమాధానం చెప్పాలని మేజర్ పంచాయతీ ఇదివరకు చేసిన ఈవో సురేష్ ,సర్పంచ్ మల్లంపల్లి నాగ సత్య హేమంత్ గాంధీ లకు అధికారులు నోటీసు ఇవ్వడం జరిగిందని పత్రిక విలేకరుల సమావేశంలో కొక్కెరపాటి రవీంద్ర తెలియజేయడం జరిగింద. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతి పై సమాధానం చెప్పాలని నోటీసులు ఇవ్వడమే కాకుండా మండల పరిధిలోని మేజర్ పంచాయతీ సర్పంచ్ చెక్ పవర్ తక్షణమే రద్దు చేయాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వ అధికారులు డిమాండ్ చేశారు. గత కొద్ది రోజుల క్రితం ఐటిడిఏ పిఓ చింతూరు వారికి అంబేద్కర్ యువజన సంఘం తరపున కొక్కెరపాటి రవీంద్ర ఫిర్యాదు చేసిన మేరకు అవినీతిపై దర్యాప్తు మరింత వేగం అయిందని అన్నారు. ఫిర్యాదు మేరకు చింతూరు ఐటిడిఎ పిఓ ఉన్నతాధికారుల నుంచి సమాచారం తీసుకొని బుధవారం రోజు కొంత సమాచారం తెలియజేయడం జరిగిందని అన్నారు. సంబంధించిన ఫిర్యాదు మేరకు పూర్తిగా మండల మేజర్ పంచాయతీ అవినీతిని దర్యాప్తు చేపించి సంబంధించిన ఆధారాలను బయట పెట్టడానికి 30 రోజులు గడువు కావాలని ఐటీడీఏ పీవో కోరారు దానికి పూర్తి అంగీకారమేనని 30 రోజులు కడుగు లో కచ్చితంగా అవినీతి విషయాలన్నీ కూడా ప్రజల ముందు పెట్టాలని రవీంద్ర పి.ఓ కోరగా అట్టి విషయానికి పిఓ మాట్లాడుతూ కచ్చితంగా అవినీతి జరిగిన విషయాలు పై దర్యాప్తు జరిపించి పై అధికారులకు రికార్డు అందిస్తామని తెలియజేశారని ఈ సందర్భంగ కోక్కెరపాటి రవీంద్ర అన్నారు. అదేవిధంగా కోక్కెరపాటి రవీంద్ర నీ కొంతమంది వ్యక్తులు మేజర్ పంచాయతీ అవినీతిపై కొంతమంది వ్యక్తులు సహకారంతో ఇక్కడ కార్యక్రమాలు చేస్తున్నాడని మాట్లాడుతున్న విషయాలు ఎవరు నమ్మొద్దని అవన్నీ కావాలని అసత్య ప్రచారాలని కోక్కెరపాటి రవీందర్ అన్నారు. అవినీతి బయటపెట్టే విషయంలో కొన్ని బెదిరింపులు ఎదురవుతున్నాయని కచ్చితంగా ఎంతమంది ఎన్ని బెదిరింపులు చేసినా అవినీతి బయటపడి రికవరీ కట్టేంతవరకు రవీంద్ర పోరాటం సాగుతుందని పత్రికా విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కొత్తపల్లి రవి సూరం రాములు తదితరులు పాల్గొన్నారు.

## మానవ హక్కులు పై అవగాహన కలిగి ఉండాలి

### ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటక్షన్ కమీషన్ సౌత్ ఇండియా జోనల్ ప్రెసిడెంట్ చల్లా రమేష్ పిలుపు



ప్రజా భూమి ప్రతినిధి, ఏలేశ్వరం

మానవ హక్కుల పై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటక్షన్ కమీషన్ సౌత్ ఇండియా జోనల్ ప్రెసిడెంట్ చల్లా రమేష్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ఆదివాసీ భవనంలో హ్యూమన్ రైట్స్ సంస్థ రంపచోడవరం నియోజకవర్గం ఇంచార్జ్ కోదండ వాసవి అధ్యక్షతన మానవ హక్కుల పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కోదండ వాసవి మాట్లాడుతూ గిరిజన ప్రాంత వాసులుగా ప్రతీ ఒక్క గిరిజనుడు మరియు గిరిజన స్త్రీలు తమ హక్కులు తాము తెలుసుకోవాలని కోరారు. చట్టం ద్వారా గిరిజనులకు అనేక హక్కులు సంక్రమించాయని వాటిని సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలని కోరారు. ఏజన్సీ ప్రాంతంలో ఎవరికి ఏ అవసరం వచ్చిన తమని సంప్రదిస్తే మా వంతు సహకారం అందిస్తామని కోదండ వాసవి అన్నారు. సౌత్ ఇండియా మెడికల్ సెల్ జోనల్ ప్రెసిడెంట్ డాక్టర్ అవాల వీర మోహన్ మాట్లాడుతూ ముఖ్యంగా యువతీ,యువకులు మానవ హక్కులు పై మరింత అవగాహన పెంపొందించుకుని గిరిజన ప్రాంత అభివృద్ధికి కీలక పాత్ర పోషించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ రాష్ట్ర నాయకులు బళ్ళా మోహన్,జలారి వీరభద్రరావు,తమదాల కృష్ణారెడ్డి,ఇతర నాయకులు పిఎంపి డాక్టర్ అభినందన్,కాకూరు వీరారెడ్డి,కెచ్చెల లింగారెడ్డి,రిటైర్డ్ టీచర్ ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాలో అవకతవకలను పరిష్కరించాలి

### కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీరుకొండ సత్యనారాయణ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఓటర్ల జాబితాలో నెలకొన్న అవకతవకలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏలేశ్వరం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గ ఇంచార్జ్ నీరుకొండ సత్యనారాయణ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ గురువారం చేపట్టారు. ఓటర్ జాబితా అవకతవకలపై కాంగ్రెస్ పార్టీ చేపట్టిన దేశవ్యాప్త ఉద్యమంలో భాగంగా సంతకాల సేకరణ చేసి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ ఈ సందర్భంగా 400 మంది ప్రజల నుంచి సంతకాలు సేకరించినట్లు తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో కల్పించిన ఓటు హక్కును దుర్వినియోగం చేయడం దారుణమన్నారు. సెప్టెంబర్ 15 నుండి అక్టోబర్ 15 వరకు ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించి ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాలన్నారు. ఫోటోతో స్పష్టమైన ఓటర్ జాబితా ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నారు. ఎన్నికలకు ముందు ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులు సంబంధించిన వివరాలు బహిరంగపరచాలన్నారు. తొలగించిన ఓట్లలో తప్పులు దొర్లితే సమస్యను తక్షణ పరిష్కారానికి ఫిర్యాదు వ్యవస్థ అందుబాటులో ఉంచాలన్నారు. ఎన్నికలకు చివరి నిమిషంలో ఓట్ల తొలగింపు లేదా మార్పులను నివారించాలని స్పష్టమైన కటాఫ్ తేదీని ముందుగానే ప్రకటించాలన్నారు. ఉద్దేశ్య పూర్వకంగా ఓట్ల తొలగింపుగా పాల్పడిన అధికారులు ఏజెంట్ల పై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లను కేంద్ర ఎన్నికల కమిషన్ ముందు పెడుతామని వివరించారు. కార్యక్రమంలో ధర్నాలకోట శ్రీను, ఎం.చక్రరావు,చోడిశెట్టి సత్యనారాయణ, పలువురు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.


## లొల్ల గ్రామాన్ని గ్రామపంచాయతీలన్నీ ఆదర్శంగా తీసుకోవాలి

### పారిశుద్ధ్య కార్మికుల వల్లే ఈ అవార్డు సాధ్యమైంది.కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.



ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.

ఆత్రేయపురం - స్వచ్ఛ ఆంధ్ర పురస్కారాన్ని అందుకున్న లొల్ల గ్రామాన్ని గ్రామ పంచాయతీలన్నీ ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. లొల్ల గ్రామ సర్పంచ్ కాయల జగన్నాధాన్ని, పంచాయతీ కార్యదర్శి, సిబ్బందిని గురువారం కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఘనంగా సత్కరించారు.



గ్రామ అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని ఈ సందర్భంగా ఆయన అన్నారు. పరిశుభ్రత మీద శానిటేషన్ మీద దృష్టి పెట్టాలని తాను పదేపదే ఎంపీడీవో కి సూచించానన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక లొల్ల అభివృద్ధికి అనేక చర్యలు తీసుకున్నామని తెలిపారు. పింఛన్లు, సంక్షేమ పథకాలన్నీ అర్హులందరికీ అమలుచేస్తున్నామన్నారు. గ్రామంలో 562 మందికి తల్లికి వందనం జమ చేసామన్నారు. రైతులకు అన్నదాత సుఖీభవ పథకం కింద నగదు జమ చేయడం జరిగిందన్నారు. ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నా మన్నారు. 35 మంది ఆటో డ్రైవర్లకు ఆటో డ్రైవర్ల సేవలో పథకంలో రూ.15వేల రూపాయలు జమ చేశామని తెలిపారు. ప్లాస్టిక్ రహిత గ్రామంగా లొల్లను తీర్చిదిద్దడానికి అందరూ సహకరించాలని కోరారు. మోడల్ విలేజ్ లా అభివృద్ధి చేసి రాష్ట్రస్థాయి నుంచి దేశస్థాయి వరకు వెళ్లి ప్రధానమంత్రి మోడీ చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకోవాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. రూ.10 లక్షలను గ్రామ అభివృద్ధికి గ్రాంట్ గా మంజూరు చేస్తామన్నారు. గ్రామస్తుల చేత స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. పారిశుద్ధ్య కార్మికుల వల్లే లొల్లకు స్వచ్ఛ ఆంధ్ర పురస్కారం సాధ్యమైందని ఆయన వ్యాఖ్యానించారు. స్వీపర్లను ఘనంగా సత్కరించారు. పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు కొనుగోలు నిమిత్తం రూ.10వేలను అందజేశారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామం స్వచ్ఛతతో అలరారి స్వచ్ఛ నియోజకవర్గంగా పరిఢవిల్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్), ముళ్ళపూడి భాస్కరరావు, కుసంపూడి రామకృష్ణంరాజు, లొల్ల రాజు, పుత్ర సాయిరాం, మెడిద సత్తిబాబు గ్రామ నాయకులు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన పాత్రికేయుని పరామర్శించిన మాజీ మంత్రి విశ్వరూప్



అమలాపురం ప్రజా భూమి,

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోసం జిల్లా అమలాపురం లో రోడ్డు ప్రమాదంలో గాయపడి అమలాపురం కిమ్స్ హాస్పటల్ లో చికిత్స పొందుతున్న విలేకరి కొండేపూడి సత్యనారాయణ ని పరామర్శించిన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు పినిపే విశ్వరూప్ డా పినిపే శ్రీకాంత్ చెల్లుబోయిన శ్రీనివాసరావు తదితరు పాల్గొన్నారు,

## పాస్టర్ అనిల్ కుమార్ యల్ల కు దక్కిన అరుదైన గౌరవం




ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం వరల్డ్ టీచర్స్ డే సందర్భంగా ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ ఎఐసిఎఫ్ ఆధ్వర్యంలో హైదరాబాద్, లక్డీకాపూల్, రవీంద్రభారతిలో మంగళ వారం నిర్వహించిన అవార్డ్స్ కార్యక్రమంలో పిఠాపురంకు చెందిన అనిల్ కుమార్ యల్ల ను, గద్దపాటి విజయరాజు ఫౌండర్ %ట% ప్రెసిడెంట్ ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ శాలువాతో సత్కరించి, మెమోంటోను అందించారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ యల్ల మాట్లాడుతూ పలు బైబిల్ కళాశాలలో టీచింగ్ చేయడం ద్వారా మాత్రమే కాకుండా సామజిక కార్యక్రమాలు మరియు సమాజానికీ గొప్ప సందేశాలను ( బోధించడం ) ద్వారా ఈ అవార్డును అందించారు అని అన్నారు. ఈ అవార్డును అందుకున్న అనిల్ కుమార్ ని పిఠాపురంలో పలువురు నాయకులు, దైవ సేవకులు అభినందించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్సు చైర్మన్, దీపక్ జాన్ , తెలంగాణ క్రిస్టియన్ మైనార్టీ వైస్ చైర్మన్ శంకర్ లూకా, వై ఎస్ విమలారెడ్డి, క్రైస్తవ సమాజానికీ చెందిన ప్రముఖులు, టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి విశ్వరూప్ మరియు శ్రీకాంత్ ను మర్యాద పూర్వకంగా కలిసిన మానే శ్రీను



అమలాపురం ప్రజా భూమి ప్రతినిధి,

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో రాష్ట్ర మాజీ మంత్రి పినిపే విశ్వరూప్ ని అమలాపురం నియోజకవర్గ కో ఆర్డినేటర్ డా పినిపే శ్రీకాంత్‌ని భట్నవిల్లి క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపిన రాష్ట్ర వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ గ్రీవెన్స్ సెల్ జాయింట్ సెక్రటరీ మానే శ్రీను .ఈ సందర్భంగా మానే శ్రీను విశ్వరూప్ ,శ్రీకాంత్ శుభాకాంక్షలు తెలిపారు.

## సుప్రీం కోర్టు సి జె గవాయ్ పై దాడి అమానుషం

### కాట్రేనికోన మాల మహానాడు జె ఏ సి.

ప్రజా భూమి కాట్రేనికోన

భారతదేశ అత్యున్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయ్ పై దాడి భారతదేశం నిమ్నవర్గాలపై దాడిగా,భారతరాజ్యాంగం పై దాడి గా అభివర్ణిస్తున్నామంటూ, గురువారం కాట్రేనికోన మండల మాల మహానాడు జె ఏ సి నాయకులు నల్లా నరసింహమూర్తి స్వగృహంలో తెలిపారు. అత్యున్నత న్యాయస్థానంపై కూర్చున్న ఒక నిమ్నవర్గాల న్యాయమూర్తి మీద కేవలం మా విష్ణుమూర్తి గురించి వగ్యాంగ మాట్లాడుతావా అంటూ,ఒక మనువాద భావజాలం కలిగిన మతోన్మాద రాకేష్ కిషోర్ అనే పిచ్చి పట్టిన న్యాయమూర్తి బూటు విసిరేందుకు ప్రయత్నం చేయడం వెనుక మనువాదూల కుట్ర దాగుందని నల్లా నరసింహమూర్తి అన్నారు. దేశంలో అనేక మత,కుల పరమైన కేసుల్లో బడుగు బలహీనవర్గాలకు ఈభారతదేశంలో న్యాయస్థానాలు మీద కూర్చున్న న్యాయమూర్తులు ఎంతవరకు అభాగ్యులు పట్ల అనుకూలంగా తీర్పుచెప్పారో తెలియచేయండి,అంటూ మాల మహానాడు నాయకుడు నల్లా నరసింహమూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇలాంటి మత, కుల పరమైన దాడికి పాల్పడిన రాకేష్ కిషోర్ కు వెంటనే బెయిల్ రద్దుచేసి దేశప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పించి,న్యాయఅధిపతులు మీద దాడులు ఇకపై జరగకుండా ప్రత్యేకంగా చట్టం తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు వడ్డి శ్యామ్ ప్రసాద్, అయితాబత్తుల శ్రీనుబాబు,గంటి శ్రీధర్ బాబు,గిడ్ల శ్రీనివాస్, నందిక శ్రీనివాస్,ఇసుకుపట్ల రాంజీ,బూసి రాంబాబు,నల్లా ఫణిప్రకాష్ బాబా, ఉంద్రు ప్రసాద్, తిరుకోటి ధనబాబు,పి గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాభూమి



## పుట్లూరులో పునుగు పిల్లి ప్రత్యక్షం

ప్రజాభూమి, పుట్లూరు



పుట్లూరు మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో గురువారం పునుగు పిల్లి ప్రత్యక్షమైన సంఘటన చోటు చేసుకుంది. ఉదయం ఉపాధ్యాయ బృందం పాఠశాల తలుపులు తెరవగానే పాఠశాలలో ప్రత్యక్షం కావడంతో వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించడంతో స్పందించిన అటవీశాఖ అధికారులు వెంటనే పుట్లూరుకు చేరుకొని పునుగు పిల్లినీ అటవీ శాఖ అధికారులు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పునుగు పిల్లి కనిపించడం చాలా అరుదని వారు తెలిపారు. ఇక్కడికి ఎలా వచ్చిందని స్థానికులు చర్చించుకుంటున్నారు.

## సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై అవగాహన

ప్రజాభూమి, పుట్లూరు



అనంతపురం జిల్లా పుట్లూరు మండలం(చెర్లోపల్లి) రామలింగయ్య పల్లి గ్రామంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి బీసీ సెల్ జనరల్ సెక్రెటరీ బ్రహ్మయ్య మాట్లాడుతూ పేద మధ్య తరగతి వర్గాలకు సూపర్ గిఫ్ట్ ఇచ్చిన ఎన్ డి ఏ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి, నియోజకవర్గ ఎమ్మెల్యే ఆదేశాలతో ప్రతి గ్రామములోనూ జీఎస్టీ యొక్క ఉపయోగాలు ఎంత మనకు మేలు జరుగుతుంది అన్న విషయాన్ని గురించి ఈరోజు రామలింగయ్య పల్లి గ్రామంలో పంచాయతీ సెక్రెటరీ హెల్త్ డిపార్ట్మెంట్ ఏఎన్ఎం సచివాలయ సిబ్బంది ఆశా వర్కర్లు సిబ్బందితో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

## సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్‌పై ర్యాలీ



ప్రజాభూమి, ముదిగుబ్బ

ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ జీఎస్టీ–సూపర్ సేవింగ్స్ కార్యక్రమం మలకవేమల పీహెచ్సీ సిబ్బంది ముదిగుబ్బ మండలంలోని మలకవేమల క్రాస్ లో గురువారం నిర్వహించారు. సర్పంచ్ వెంకటరమణ నేతృత్వంలో ర్యాలీ నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించారు. అంగనవాడి టీచర్లు, ఎంపిహెచ్ఓ, పీహెచ్ఎన్, సిహెచ్ఓలు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు తదితర ఆరోగ్య సిబ్బంది ఈ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం గ్రామ సభ నిర్వహించి ప్రజలకు జీఎస్టీ సేవింగ్స్‌పై వివరణ ఇచ్చారు. ప్రభుత్వం పేద, మధ్యతరగతి ప్రజలకు ఆరోగ్య సేవలు మరింత చవకగా అందించాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని అధికారులు తెలిపారు. పీహెచ్సీ పరిధిలోని నాలుగు విలేజ్ హెల్త్ క్లినిక్‌లలో ఈ కార్యక్రమం నిర్వహించామని సిహెచ్ఓ భార్గవి తెలిపారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది జ్యోతి, శైలజ, పార్వతి, సరస్వతి, కృష్ణవేణి, సుజాత, రాజేశ్వరి, భాను పాల్గొన్నారు. పీహెచ్ఎన్ మంజుల, రవిశంకర్, అలివేలమ్మ, ఎల్టీ బాషా, హరినాథ్ రెడ్డి, స్టాఫ్ నర్స్ గంగాదేవి పాల్గొన్నారు.

## లేపాక్షిలో అంతర్జాతీయ బాలికల దినోత్సవ ర్యాలీ




ప్రజాభూమి,లేపాక్షి

మండల కేంద్ర మైన లేపాక్షిలో ఎంఈఓ నాగరాజు ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికల దినోత్సవ ర్యాలీ జరిగింది. ఎమ్మార్సీ కార్యాలయం నుండి నంది విగ్రహం దాక ర్యాలీ నిర్వహించారు. క్రింది బస్టాండులో విద్యార్థులు మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ, బాలికల హక్కుల పరిరక్షణ మనందరి బాధ్యత అన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు గ్రామాల్లో బాలికలను అన్ని రంగాల్లో చైతన్యపరచాలన్నారు. బాలికలపై జరుగుతున్న అత్యాచారాలపై మనమంతా పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బాలికల చదువును ప్రోత్సహించాలన్నారు. తల్లిదండ్రులు బాలికల పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ శ్రీలక్ష్మి, మహిళా పోలీసులు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన జిల్లా కలెక్టర్ కు ఏపీయూడబ్ల్యూజే శుభాకాంక్షలు
### గ్రామీణ విలేకరుల శిక్షణా తరగతుల ప్రారంభోత్సవానికి రావాల్సిందిగా ఆహ్వానించిన నాయకులు

ప్రజాభూమి, అనంతపురము

నూతన జిల్లా కలెక్టర్గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఓ.ఆనంద్ ను గురువారం సాయంత్రం "ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్" (ఏపీయూడబ్ల్యూజే)–అనంతపురం జిల్లా శాఖ కార్య నిర్వాహక వర్గ నాయకులు, రాష్ట్ర నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు పూల బొకేని అందజేసి.. ఈ నెల 17, 18వ తేదీల్లో రాయదుర్గంలో నిర్వహించనున్న గ్రామీణ జర్నలిస్టుల శిక్షణా తరగతుల ప్రారంభోత్సవానికి రావాల్సిందిగా యూనియన్ నాయకులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పయ్యాల ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి అయూఫ్, జిల్లా శాఖ గౌరవాధ్యక్షులు, వార్త బ్యూరో ఇన్చార్జి రాచమల్లు భువనేశ్వర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కేపీ. కుమార్, చలపతి, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర నాయకులు రసూల్, ఆమ్లా నాయకులు, జిల్లా కోశాధికారి చౌదప్ప, సభ్యులు బివి.రెడ్డి,పాల్గొన్నారు.



## పాత న్యాయస్థాన భవనాలకు మరమ్మత్తులు చేయించండి
### -ఎమ్మెల్యే పిఏకు విన్నవించిన న్యాయవాదులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



న్యాయస్థాన భవన సముదాయంలో ఉన్న పాత భవన సముదాయాలకు మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకురావాలని బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వన్నేరువప్ప, రామచంద్రప్పల ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్రకు వినతిపత్రం అందజేశారు. వారితోపాటు సీనియర్ న్యాయవాది రామచంద్రారెడ్డి సురేంద్ర కు పాత న్యాయస్థాన భవనాలను వినియోగంలోకి తెస్తే కలిగే ప్రయోజనాలనువివరించారు. గత 1920లో నిర్మించిన బ్రిటిష్ కాలం నాటి రాతి కట్టడం ఉన్న భవనానికి చిన్నపాటి మరమ్మత్తులు చేస్తే అందుబాటులోకి వస్తుందన్నారు. తద్వారా అక్కడ ఓ కోర్టు నిర్వహణకు అనుకూలంగా ఉంటుందని తెలిపారు. దీనికి తోడు గతంలో జూనియర్ సివిల్ జడ్జి న్యాయస్థాన నిర్వహణకు పాత రెవెన్యూ కార్యాలయాన్ని ఇవ్వడం జరిగిందని, దానికి కూడా మరమ్మతులు చేయిస్తే ఎంతో ప్రయోజనంగా ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం పశుసంవర్ధక శాఖ అధీనంలో ఉన్న భవన సముదాయాల్లో నాలుగు న్యాయస్థానాల నిర్వహణ జరుగుతుండడం వల్ల న్యాయమూర్తులతో పాటు న్యాయవాదులు, పక్షిదారులు, న్యాయస్థానాల సిబ్బంది ఇబ్బందులకు గురవుతున్నట్లు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఆయా అంశాలను పరిశీలించి త్వరితగతిన భవనాలకు మరమ్మతులు చేయించి అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు శ్రీనివాసులు, రకీబ్, అజయ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మా సొమ్ము చెల్లించి ఆదుకోండి....
### -ఎస్.బి.ఐ. ముందు ఖాతాదారుల నిరసన

ప్రజాభూమి, హిందూపురం టౌన్




ఎంతో కష్టపడి సంపాదించి బ్యాంకులో దాచుకున్న నగలు, నగదు అందించి ఆదుకోవాలని ఖాతాదారులు విజ్ఞప్తి చేశారు. గురువారం హిందూపురం రూరల్ మండల పరిధిలోని పారిశ్రామిక వాడ లో ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముందు ఖాతాదారులు నిరసన వ్యక్తం చేశారు. ఇటీవల సంబంధిత బ్యాంకులో దోపిడీ జరిగి దుండగులు నగదు, తాకట్టు తోపాటు లాకర్ లో పెట్టిన నగలు దోచుకెళ్లారు. అయితే అప్పట్లో బ్యాంకు ఉన్నతాధికారులు ఖాతాదారులకు ఎట్టి పరిస్థితుల్లోనూ అన్యాయం జరగదని, ఖచ్చితంగా వారికి చెందిన నగలు, నగదు చెల్లిస్తామని భరోసా ఇచ్చారు. అయితే ఇప్పటివరకు నగలు ఇవ్వకపోవడంతో కార్మిక సంఘం నాయకులు రవికుమార్ ఆధ్వర్యంలో ఖాతాదారులు నిరసనకు దిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బ్యాంకు దోపిడీ జరిగిన సమయంలో బాధితుల సొమ్ము 15 రోజులలోపు చెల్లిస్తామని బ్యాంకు అధికారులు చెప్పడం జరిగిందన్నారు. అయితే మూడు నెలలు కావస్తున్నా బాధితుల సొమ్ము చెల్లించడం లేదని వాపోయారు. అంతేకాకుండా 20 రోజుల క్రితం 30 రోజుల క్రితం అగ్రిమెంటు రాయించుకొని ఇప్పటికీ చెల్లించడం లేదని తెలిపారు. రోజు రోజుకు బంగారు విలువ పెరుగుతోందని, ఎప్పటిదో పాత రేటు ఇస్తే మేము తీసుకోమని ఖాతాదారులు పేర్కొంటున్నారు. దీనికి తోడు ఖాతాదారుల పట్ల బ్యాంకు సిబ్బంది చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొంతమంది బాధితులు మా కుమార్తె పెళ్లి అందువల్ల మా సొమ్ము చెల్లించాలని, లేని పక్షంలో వివాహం ఆగిపోయే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు బ్యాంకు చుట్టూ తిరిగినా బ్యాంకు సిబ్బందిలో ఎటువంటి స్పందన లేకపోయిందని చెప్పారు. బ్యాంకు దోపిడీ జరిగిన సమయం నుండి మా సొమ్ము వాపసు ఇచ్చేంతవరకు వడ్డీ మేము చెల్లించబోమని , తులానికి ఒక గ్రాము తరుగు తీసివేస్తామని బ్యాంకు వారు చెబుతున్నారని, దీనివల్ల బాధితులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని పేర్కొన్నారు. బ్యాంకులో ఎక్కువమంది దిన కూలీలు, రైతులు, కార్మికులు బాధితులుగా ఉన్నారని, బ్యాంకు అధికారులు రోజుకో విధంగా చెప్పడం తగదన్నారు. ఇప్పటికైనా బ్యాంకు ఉన్నతాధికారులు స్పందించి ప్రస్తుతం పెరిగిన బంగారు ధరకు అనుగుణంగా బాధితులకు చెల్లించాలని, లేనియెడల దశల వారీగా నిరసనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఖాతాదారులు పాల్గొన్నారు.

## ముదిగుబ్బలో ఏడేళ్లుగా ఆగిన ఆస్పత్రి ని పూర్తి చేయండి
### మంత్రిగారు ఇచ్చిన హామీ ఏమైంది – సిపిఐ

ప్రజాభూమి, ముదిగుబ్బ,



ముదిగుబ్బ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం ఏడేళ్లుగా మొండి గోడలతో దర్శనమిస్తోందని దీనిని వెంటనే సంబంధిత అధికారులు పూర్తిచేసి ప్రజలకు సేవలు అందించాలని సిపిఐ నాయకులు కోరారు. ఎన్నికల ముందు మంత్రి సత్యకుమార్ యాదవ్ ముదిగుబ్బ ప్రభుత్వాసుపత్రిని 30 పడకల ఆసుపత్రిగా నిర్మిస్తామని హామీ ఇచ్చారని అన్నారు. ప్రస్తుతం అదే శాఖ మంత్రిగా ఉన్న సత్యకుమార్ యాదవ్ దృష్టికి ఎన్ని మార్లు తెచ్చిన నిరుపయోగమని విమర్శించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు శ్రీనివాసులు, చిన్నప్ప, గంగిరెడ్డిపల్లి నాయుడు, ప్రభాకర, రాధాకృష్ణ, శంకర, మధు, భాస్కర, ఆదెప్ప, వెంకట్రాముడు రెవెన్యూ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముదిగుబ్బలో 65 సం"ల క్రితం ఆరు పడకల ఆసుపత్రిగా రూపుదిద్దుతుంది. నాటి నుండి నేటి వరకు జనాభా పెరిగిన అందుకు సంబంధించిన సౌకర్యాలు పెరగలేదన్నారు. 2017లో ఆస్పత్రి పాత భవనాన్ని కూల్చివేసి కొత్త భవనానికి నిర్మాణం ప్రారంభించారు. 2019లో ప్రభుత్వం మారడంతో నిర్మాణం ఆగిపోయింది. 2024 ఎన్నికల ముందు ధర్మవరం ఎమ్మెల్యే, ప్రస్తుత రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఇచ్చిన 30 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేసినటువంటి హామీని వెంటనే నిలబెట్టుకోవాలని వారన్నారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు జిల్లాలోనే ఎక్కువగా ఇక్కడ జరిగేవని కొత్త ఆసుపత్రి నిర్మాణం కోసం ఉన్న ఆస్పత్రి కూల్చడంతో ఆపరేషన్ లతోపాటు సరైన వైద్య సేవలు అందడం లేదన్నారు. ముదిగుబ్బ మండలంలో ఉన్న జాతీయ రహదారుల్లో రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటే ప్రాథమిక చికిత్స చేసే సౌకర్యాలు కూడా లేవని విమర్శించారు. సీజనల్ వ్యాధులు విస్తరిస్తున్న సమయంలో అధిక సంఖ్యలో రోగులు ఆసుపత్రికి రావడంతో సకాలంలో వైద్యం అందక ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ముదిగుబ్బలో 30 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయాలని, లేదంటే ప్రజలతో కలిసి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## ధర్మవరంలో సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ పై అవగాహన

ప్రజాభూమి, ధర్మవరం




ధర్మవరం పట్టణంలోని ఏరియా హాస్పిటల్‌లో గురువారం సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్‌డిఓ మహేష్, మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్, శ్రీ సత్యసాయి జిల్లా డీఎంహెచ్ఓ డా. ఫైరోజ్ బేగం, ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. తిప్పేంద్రనాయక్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు. మంత్రి కార్యాలయం ఇన్చార్జ్ హరీష్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచే దిశగా కేంద్ర ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంటోందని అన్నారు. ముఖ్యంగా ప్రజలకు అవసరమైన వస్తువులపై జీఎస్టీ రేట్లు తగ్గించడం ద్వారా ప్రతి ఒక్కరికీ అవసరమైన వస్తువులు అందుబాటులోకి వస్తున్నాయని పేర్కొన్నారు. ప్రజా ప్రయోజన పథకాలపై ప్రతి పౌరుడికి అవగాహన కలిగి ఉండేలా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. వైద్య రంగంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను హరీష్ బాబు ప్రస్తావించారు. వైద్య పరికరాలపై జీఎస్టీని 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించడం ఆరోగ్య సేవల వ్యయాన్ని గణనీయంగా తగ్గించిందని చెప్పారు. ఈ నిర్ణయం ద్వారా ఆసుపత్రులు తక్కువ ఖర్చుతో ఆధునిక వైద్య పరికరాలు కొనుగోలు చేయగలుగుతున్నాయని, దాంతో ప్రజలకు నేరుగా లాభం చేకూరుతుందని వివరించారు.

## ధర్మవరం అభివృద్ధి దిశగా మరో ముందడుగు
### కేశవనగర్‌లో రూ.10 లక్షలతో డ్రైనేజ్ పనులు

ప్రజాభూమి, ధర్మవరం




ధర్మవరం పట్టణ అభివృద్ధి పథంలో మరో ముందడుగు పడింది. 7వ వార్డు కేశవనగర్‌లో రూ.10 లక్షల వ్యయంతో మురికి నీటి కాలువల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. పట్టణ ప్రజల ఆరోగ్య భద్రత, పరిశుభ్రత దృష్ట్యా ఈ పనులు చేపట్టినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. 15వ ఫైనాన్స్ నిధుల కింద చేపట్టిన ఈ పనులు రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాలతో జరుగుతున్నాయి. మంత్రి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హరీష్ గురువారం పనులను పర్యవేక్షించారు. ధర్మవరం పట్టణంలోని ప్రతి వార్డులో డ్రైనేజ్ సమస్యలు తొలగించేందుకు మంత్రి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్లు ఆయన చెప్పారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది అని హరీష్ తెలిపారు. స్థానిక ప్రజలతో చర్చించి, పనుల నాణ్యతను పరిశీలించిన ఆయన ప్రతి వీధికి శాశ్వత డ్రైనేజ్ వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా పట్టణం మరింత పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా మారుతుందన్నారు.ప్రజల సంక్షేమం, పట్టణాభివృద్ధి లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వం కృషి చేస్తోందని వారు స్పష్టం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులతో పాటు బిజెపి నాయకులు ఉన్నారు.

## పాత మహిళా పోలీసు స్టేషన్ భవనాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ

ప్రజాభూమి, అనంతపురము



స్థానిక నగరంలోని టూటౌన్ పోలీసు స్టేషన్ కు సమీపంలో ఉన్న పాత మహిళా పోలీసు స్టేషన్ భవనాన్ని గురువారం జిల్లా ఎస్పీ పి.జగదీష్ పరిశీలించారు. ఇక్కడి భవనాలు శిథిలావస్థకు చేరుకోవడంతో సదరు భవనంలో ఎలాంటి కార్యకలాపాలు జరుగకుండా గత కొన్నేళ్ల నుంచి వృధాగా ఉన్నాయి. విలువైన ప్రాంతంలో ఉన్న ఆ పాత భవనాలను తొలగించి, ఆ స్థలంలో నూతన భవనాలను నిర్మిస్తే జిల్లా పోలీసుశాఖకు ఉపయోగంగా ఉంటుందని జిల్లా ఎస్పీ అభిప్రాయపడ్డారు.అనంతరం టూటౌన్ పోలీసు స్టేషన్ వెనుక ఉన్న సిబ్బంది క్వార్టర్స్, ఖాళీ ప్రదేశాన్ని కూడా ఎస్పీ పరిశీలించారు.ఈ సందర్భంగా అనంతపురం అర్బన్ డీఎస్పీ వి.శ్రీనివాసరావు, ఏ.ఆర్. డీఎస్పీ నీలకంతేశ్వరరెడ్డి, సిఐలు శ్రీకాంత్ , వెంకటేష్ నాయక్ , రిజర్వు ఇన్స్పెక్టర్ మధు, ఎస్సై రాంబాబు, తదితరులు జిల్లా ఎస్పీతోపాటు ఉన్నారు.

## డీలర్ రెడ్డి చంద్రన్న పై వినియోగదారులు ఫిర్యాదు.
### ఎఫ్ పి షాపును ఆకస్మిక తనిఖీ చేసిన తహసిల్దార్.
### నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తా.

ప్రజా భూమి, లేపాక్షి




మండల కేంద్రమైన లేపాక్షి లోని డీలర్ చంద్రన్నకు చెందిన ఎఫ్ పి షాప్ పై రేషన్ కార్డు లబ్ధిదారులు తహసిల్దార్ సౌజన్య లక్ష్మికి ఫిర్యాదు చేశారు. కార్డు లబ్ధిదారుల ఫిర్యాదులను రాతపూర్వకంగా తహసిల్దార్ తీసుకున్నారు. ఈ సందర్భంగా రేషన్ కార్డుల లబ్ధిదారులు మాట్లాడుతూ, డీలర్ రేషన్ కార్డుల లబ్ధిదారుల పట్ల డీలర్ దురుసుగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రభుత్వ చౌక ధరల దుకాణ సమయాన్ని పాటించడం లేదన్నారు. రేషన్ కూడా సక్రమంగా పంపిణీ చేయడం లేదని తాసిల్దార్ కు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో తాసిల్దారు సౌజన్య లక్ష్మి, వీఆర్వో రాజేష్ తో కలిసి లేపాక్షి లో డీలర్ చంద్రన్న ఎఫ్పి షాప్ ను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. రికార్డులను పరిశీలించి స్టాక్ వివరాలను తహసిల్దార్ సేకరించారు. తన దృష్టికి వచ్చిన విషయాలన్నింటినీ నివేదిక రూపంగా ఉన్నతాధికారులకు పంపడం జరుగుతుందని తహసిల్దార్ తెలిపారు.

## ఉల్లాసంగా ఉత్సాహంగా నూతన ఉపాధ్యాయులు



ప్రజాభూమి హిందూపురం ప్రతినిధి:



గత ఏడు రోజులుగా 2025 డీఎస్సీలో ఎంపికైన నూతన ఉపాధ్యాయులకు స్థానిక బిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శిక్షణ తరగతులు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న విషయం తెలిసింది. ఈ నేపథ్యంలో గురువారం, శుక్రవారంలో కౌన్సిలింగ్ జరుగుతున్న నేపథ్యంలో ఎంతో ఉల్లాసంగా ఉత్సాహంగా నూతన ఉపాధ్యాయులు గడిపారు. ఈ సందర్భంగా గ్రూపు ఫోటోలు తీసుకుంటూ సంతోషంగా గడిపారు. దీనికి తోడు శిక్షణ తరగతుల్లో వారు నేర్చుకున్న విషయాలను ప్రదర్శించారు. చార్టులు, తదితర పరికరాలను ప్రదర్శించారు. ఇకపోతే శ్రీ సత్యసాయి జిల్లా విద్యాశాఖ అధికారి క్రిష్టప్ప స్వయంగా శిక్షణ తరగతులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా నూతన ఉపాధ్యాయులతో ఆయన మమేకమవుతూ, శిక్షణ తరగతులు జరిగిన తీరుపై అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. ఇందుకు నూతన ఉపాధ్యాయుల స్పందిస్తూ అన్ని విధాలా శిక్షణ తరగతులు ద్వారా తాము అవగాహన పెంపొందించుకున్నామన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి కృష్ణప్ప మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో కూడా ఎక్కడికి వెళ్లిన క్రమశిక్షణతో పనిచేసి ఆదర్శంగా నిలవాలని సూచించారు. తమకు ఈ శిక్షణ లో అన్ని విధాల ప్రయోజనాలు చేకూర్చాయన్నారు. ఎస్ఆర్పీలు ఎంతో ఓపికతో తమకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. గోల్డెన్ వ్యాలీ సంస్థ కూడా అన్ని విధాల సదుపాయాలు,సౌకర్యాలు కల్పించడం జరిగిందని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు గంగప్ప, శేషాచలం, ప్రసన్న లక్ష్మి, భారత్ విద్యా సంస్థ ప్రతినిధి డాక్టర్ శ్రీనివాసరెడ్డి, సమన్వయ కమిటీ సభ్యులు ఈశ్వర్ రెడ్డి, నాగవేణి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య 7

శుక్రవారం , 10 అక్టోబర్, 2025


## విద్యార్థులకు జీఎస్టీ 2.0 పై అవగాహన సదస్సు

### - ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్ర



ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల ప్రకారం వాణిజ్య విభాగ ఆధ్వర్యంలో జీఎస్టీ 2.0 – సూపర్ జీఎస్టీ అండ్ సూపర్ సేవింగ్స్ అనే అంశం మీద విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జీఎస్టీ 2.0 గురించి వివరిస్తూ ఒకే దేశం ఒకే పన్ను విధానం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం వాణిజ్య విభాగపు అధ్యాపకురాలు డా.మల్లేశ్వరమ్మ మాట్లాడుతూ జీఎస్టీ 2.0 అమలు మరియు అవసరం మరియు స్లాబ్ రేట్లు గురించి వివిధ వస్తువులపై ఉన్నటువంటి టాక్స్ తగ్గింపు గురించి, జిఎస్టి 2.0 వల్ల విద్యార్థులకు కలిగే ప్రయోజనాలను ఉదాహరణ పూర్వకంగా విద్యార్థులకు ఎల్ఈడి ప్రొజెక్టర్ ద్వారా వివరించారు. అంతే కాకుండా ఈ టాక్స్ తగ్గింపు వలన స్వదేశీ వస్తువుల వాడకం పెరుగుతుందని మరియు ఆర్థిక అభివృద్ధి సాధించ వచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. కే.సతీష్, డా. ఎం. ఓబుల్ రెడ్డి, డా. ఎల్. నాగలక్ష్మి దేవి, కంప్యూటర్ అధ్యాపకులు షేక్. షఫీ ఉద్దీన్, ఎన్. కిరణ్మయి, కేశమ్మ, వినోద్ విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అండర్ 19 బేస్ బాల్ కు ఎంపికైన భరత్

ప్రజాభూమి, పులివెందుల



అండర్ 19 రాష్ట్రస్థాయి కడప జిల్లా బేస్ బాల్ జట్టుకు పులివెందుల శ్రీ సాయి చైతన్య జూనియర్ కాలేజీ,విద్యార్థి వి భరత్ ఎంపికవడం పట్ల కళా శాల కరస్పాండెంట్ ఏ. నారాయణరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. గురువారం కళాశాలలో మాట్లాడు తూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిం చాలని అన్నారు! మా కళాశాల తరపున క్రీడల్లో కూడా విద్యార్థులకు నైపుణ్యాన్ని అందిస్తున్నామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. కార్యక్రమం లో ప్రిన్సిపల్ శశిరెడ్డి, వైస్ ప్రిన్సిపల్ రామలింగా రెడ్డి లు ఉన్నారు.

## భవిత దివ్యాంగుల కేంద్రం నందు ఎన్ఆర్ఐ సుభాష్ పుట్టిన రోజు వేడుకలు



ప్రజాభూమి, వేంపల్లె

భవిత దివ్యాంగుల విద్యా వనరుల కేంద్రం నందు ఎంఈవో స్టాలిన్ ఐజాక్ ఆధ్వర్యంలో టి. సుభాస్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ సుభాష్ పుట్టిన రోజు సందర్భంగా ఆయన స్నేహితులు బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్, సలీం, వినోద్ కుమార్, ఓబులేసు, ఈశ్వర్ రెడ్డి లు కలిసి చిన్నారుల మధ్య కేక్ కట్ చేసి చిన్నారులకు టీ షర్ట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో స్టాలిన్ ఐజాక్ మాట్లాడుతూ భవిత చిన్నారులకు సేవ చేయటం దైవంతో సమానమని, సహాయం అందించిన దాతలకు అభినందనలు తెలియజేశారు. అనంతరం బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ మాట్లాడుతూ చిన్నారులకు ఎలాంటి సహాయం చేయడానికైనా ముందుకు వస్తామని తెలిపారు. చిన్నారులకు 10 వేలు విలువైన దుస్తులు అందించినటువంటి టి.సుభాష్, టి. స్వాతి దంపతులకు భవిత కేంద్రం తరుపున ఐఈఆర్టిలు యశోద, సుజాత లు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతూ కృతజ్ఞతలు తెలియజేశారు.

## సూపర్ జీఎస్టీ ,సూపర్ సేవింగ్స్ పై అవగాహన

ప్రజాభూమి, పులివెందుల

పట్టణంలోని నగరిగుట్ట లో ఉన్న యూపీహెచ్ సి, శరణ్య ఆసుపత్రి,తులసమ్మ, బాలాజీ నర్సింగ్ ఆసుపత్రి, రాజారాఘవేంద్ర, మారుతీ హాస్పిటల్, శ్రీసిరి హాస్పిటల్,నీరజ హాస్పిటల్ లలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ ఖాజా మొహిద్దిన్, డిప్యూటీ హెచ్ ఓ ఆర్ ప్రసన్న లతా లు సూపర్ జీఎస్టీ , సూపర్ సేవింగ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వైద్య పరికరాలు మందులు పై జీఎస్టీ తగ్గింపు వివరాలను తెలియ పరిచారు.ప్రాణాధర మందులపై జీరో టాక్స్, సాధా రణ మందులపై ఐదు శాతం, గ్లూకోమీటర్ ,టెస్ట్ స్టాప్స్ పై ఐదు శాతం, థర్మామీటర్ ,మెడికల్ ఆక్సిజన్,రోగ నిర్ధారణ కిట్లు,కళ్ళజోళ్ళు, లెన్సులు, వైద్య పరికరాలు, ఆయుర్వేద హోమియోపతి మందులపై 5 శాతం మాత్రమే ఉన్నదని, ఆరోగ్య భీ మా పై పూర్తిగా జిఎస్టి తీసివేయడమైనదని వారు తెలిపారు. కావున ప్రజలు ఈ అవకాశం వినియో గించుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ స్నేహ ప్రత్యూష, డాక్టర్ శరణ్య, డాక్టర్ వసుంధర, డాక్టర్ మనిస్వి ని డాక్టర్ శిరీష , డాక్టర్. నీరజ, ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## అంబేద్కర్ విగ్రహానికి నిప్పుపెట్టిన ఘటనపై ఒంటిమిట్టలో తీవ్ర నిరసన

### చిత్తూరు జిల్లా దేవలంపల్లి ఘటనపై విపక్ష పార్టీ నేతల మండిపాటు

ప్రజాభూమి ఒంటిమిట్ట:



చిత్తూరు జిల్లా దేవలంపల్లి గ్రామంలో నిన్న చోటుచేసుకున్న ఉద్రిక్త సంఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ గురువారంనాడు స్థానిక ఒంటిమిట్ట ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నేత గఫూర్ రెహమాన్ మాట్లాడుతూ గ్రామ సర్పంచ్‌గా ఉన్న వైస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఒక వ్యక్తి డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టినట్టు ఆరోపణలు వెలువడాయిఈ చర్యను దళితుల పట్ల తీవ్ర అవమానకరంగా, దురుద్దేశపూరితంగా అభివర్ణించారు స్థానిక నేతలు ఈ ఘటనను నిరసిస్తూ ఒంటిమిట్ట బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నరసింహులు, ఉప సర్పంచ్ నాగరాజు, టీడీపీ గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు రవిశంకర్, ఎస్.సి. సెల్ సభ్యుడు పెద్దసుబ్బయ్య, మండల టీడీపీ సీనియర్ నేత ఎస్. గఫార్ రహిమాన్ పాల్గొన్నారు. వారు డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలలతో నివాళులు అర్పించారు ఈ సందర్భంగా గఫార్ రహిమాన్ మాట్లాడుతూ, "ఇలాంటి ఘటనలు సమాజాన్ని వెనక్కి తీసుకెళ్తాయి. మళ్లీ ఇలాంటి దౌర్జన్యాలు జరగకుండా ఉండాలంటే ప్రభుత్వం ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలి. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. కూటమి ప్రభుత్వం దీన్ని అంగీకరించకుండా వెంటనే స్పందించాలి," అని తెలిపారు గ్రామస్థులు, తదితర సంఘపరమైన నేతలు కూడా ఈ ఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, బాధ్యులను శిక్షించాలన్న డిమాండ్‌ను వ్యక్తం చేశారు.

## జగన్‌కు మంత్రి మండిపల్లిని విమర్శించే నైతిక హక్కు లేదు: మాజీ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య

ప్రజాభూమి ఒంటిమిట్ట:

జగన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో జరిగిన రూ. 3,500 కోట్ల లిక్కర్ స్కాంలో ముఖ్యమంత్రి జగన్‌నే అంతిమ లబ్ధిదారుడిగా గుర్తించారని, ఈ కేసులో అరెస్ట్ భయంతో నకిలీ మద్యం సమస్యను సృష్టించి దృష్టి మళ్లిస్తున్నారని టీడీపీ సీనియర్ నేత, మాజీ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య ఆరోపించారు గురువారం ఒంటిమిట్ట హరిత హోటల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 11 సీబీఐ కేసులు, ఆరు ఈడీ కేసుల్లో ముద్దాయిగా ఉన్న జగన్ రెడ్డి గత 11 ఏళ్లుగా బెయిల్‌పై బయట ఉండి సీఎం పదవి చేపట్టారని, ఇప్పుడు లిక్కర్ స్కాంలో చిక్కుకోవడంతో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు అత్యంత నిజాయితీపరుడిగా పేరుగాంచిన మండిపల్లిపై ఆరోపణలు చేయడం దారుణమన్నారు రాయలసీమలో జగన్ పాలనలో అక్రమ లాభాలు పొందిన పెద్దిరెడ్డి, మిథున్ రెడ్డి కుటుంబాల అక్రమాలను బహిర్గతం చేయడంలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి కీలక పాత్ర పోషిస్తున్నారని, అందుకే ఆయనపై కుట్రలు జరుగుతున్నాయని అన్నారు వైఎస్సార్ పార్టీకి చెందిన నేతల పేరుతో నడుస్తున్న మొలకలచెరువు మద్యం తయారీ కేంద్రాన్ని కప్పిపుచ్చే ప్రయత్నంలో సంబంధంలేని మంత్రి మండిపల్లెపై ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు జైల్లో ఉన్న చెవిరెడ్డి, బెయిల్‌పై ఉన్న మిథున్ రెడ్డిలను సస్పెండ్ చేయలేని జగన్ రెడ్డి, తమపై వచ్చిన విమర్శలను తిప్పికొట్టలేక బ్లూ మీడియా ద్వారా బురద జల్లిస్తున్నారని విమర్శించారు. ప్రజలు జగన్ వ్యాఖ్యలను నమ్మే పరిస్థితి లేదని, ఈ ఆరోపణలు మంత్రి మండిపల్లికి తగలవని స్పష్టం చేశారు ఈ సమావేశంలో మామిళ్ళ ఈశ్వరయ్య, మోదుగుల నరసింహులు, పామూరు సుబ్రహ్మణ్యం, నందిమండలం సుధాకర్ రాజు, మామిళ్ళ రామకృష్ణయ్య, రేవిళ్ళ బాలమున్నయ్య పాల్గొన్నారు.

## మీ కళ్ళను ప్రేమించండి-దృష్టిని కాపాడండి డాక్టర్ స్నేహ ప్రత్యూష

### దృష్టి లోపం లేని సమాజం నిర్మిద్దాం ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసులు

### నేత్రదానానికి వయసు పరిమితి లేదు స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు

ప్రజాభూమి,పులివెందుల




కళ్ళను ప్రేమించండి దృష్టి ని కాపాడండి అని నగరిగుట్ట పట్టణ ప్రాథమిక వైద్యాశాల వైద్యులు డాక్టర్ స్నేహ ప్రత్యూష పేర్కొన్నారు. ప్రపంచ దృష్టి దినోత్సవం సందర్భంగా ఎన్ ఎస్ ఎస్ యూనిట్ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం ల సంయుక్త ఆధ్వర్యంలో పులివెం దుల పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో మీ కళ్ళను ప్రేమించండి అనే అంశం పై కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహిం చిన అవగాహనా కార్యక్రమం లో ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ స్నేహ ప్రత్యూష మాట్లాడుతూ ఈ సృష్టి లోని అందాలను చూడాలంటే దృష్టి ముఖ్యం కావున ఆ దృష్టి ని కాపాడుకోవడానికి మీ కళ్ళను ప్రేమించాలని తద్వారా దృష్టి లోపం రాకుండా ఆకు కూరలు, గుడ్డు,చేపలు లాంటి సరైన పౌష్టికాహారం తీసుకొంటూ మనిషి బ్రతికి ఉన్నంతవరకు కళ్ళను కాపాడుకోవాలని మనిషి మరణానంతరం కూడా మన కళ్ళు బ్రతికి ఉండాలంటే నేత్రదానం చేయాల ని, ఒక మనిషి మరణం తరువాత నేత్రదానం చేయడం ద్వారా అంధత్వం తో ఉన్న ఇద్దరు అంధు లకు చూపు ఇవ్వవచ్చు అన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడు తూ అన్ని దానాలకన్నా నేత్రదానం ఎంతో పుణ్య కార్యం అని ఈ నేత్రదానానికి ప్రతి కుటుంబం అవగాహనా కలిగి దృష్టి లోపం లేని సమాజం నిర్మిద్దాం అని అలాగే నేత్రదానాన్ని ప్రోత్సహించాల న్నారు.వైస్ ప్రిన్సిపల్ బాలనారాయణ మాట్లాడు తూ మనిషి శరీరం లోని ప్రతి అవయవం చాలా ముఖ్యమైనవి అందులో నేత్రాల ప్రాధాన్యత ప్రధానమైనది అని వాటిని సంరక్షించుకోవడం మనందరి బాధ్యత అన్నారు. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు మాట్లాడుతూ మనిషి మరణం తరువాత కూడా ఈ సృష్టి ని చూడాలి అంటే బ్రతికి ఉండగా దృష్టి ని కాపాడుకోవాలని, అలాగే కుటుంబం లోని వ్యక్తి లేదా సన్నిహితులు వయసు తో సంబంధం లేకుండా ఎవరు మరణించిన నేత్రదానం చేసేందుకు అర్హులే అని మరణించిన వ్యక్తి కేవలం కుటుంబ సభ్యుల అంగీకారం ఉంటే చాలు కావున నేత్రదానానికి అంగీకరించి 9966509364 కి సమాచారం అందించి నేత్రదానాన్ని ప్రోత్సహించాలన్నారు. అనంతరం నేత్రదానం నినాదాల పోస్టర్ లు ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమం లో కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ 1, 2 ప్రోగ్రామ్ అధికారులు శ్రీనిత, శ్రీనివాసులు, సేవాసమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ హైవే రోడ్డు పనులకు ప్రజలు సహకరించాలి బద్వేల్ ఆర్డిఓ చంద్రమోహన్

ప్రజాభూమి పోరుమామిళ్ల :



పోరుమామిళ్ల పట్టణంలో జరుగుతున్న నేషనల్ హైవే రోడ్డు పనులకు ప్రజలు సహకరించాలని బద్వేల్ ఆర్డిఓ చంద్రమోహన్ పేర్కొన్నారు. పట్టణంలో 73 అడుగులు రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయని డ్రైనేజీ, ఫుట్ పాత్ స్థలం కేటాయించాలని ఇంటి ముందర షాపుల వద్ద మెట్లను తామే స్వయంగా తొలగించుకోవాలని సూచించారు. లేని పక్షంలో ప్రభుత్వం చేపట్టిన పనులు వల్ల మీ ఇంటి ముందు చాలా వర్క్ నష్టపోతారని పేర్కొన్నారు. ప్రజలందరూ సహకరించి స్వచ్ఛందంగా మీరే తమ ఇంటి ముందర షాపుల ముందర మెట్లను తొలగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, రెవెన్యూ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు, ఎలక్ట్రిషన్ డిపార్ట్మెంట్, పోలీస్ డిపార్ట్మెంట్ తదితరులు పాల్గొన్నారు.

## సాయినాధునికి ప్రత్యేక పూజలు-అన్నదాన కార్యక్రమం

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోనిపార్నపల్లి రోడ్డు సమీపం లో కొలువై ఉన్న మొట్టమొదటి షిరిడి సాయిబాబా ఆలయంలో గురువారంని పురస్కరించుకొనిప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన స్వామివారికి ఆలయ అర్చకులు మురళి స్వామి పంచామృత అభిషేకం సహస్రనామార్చన ప్రత్యేక అలంకరణ మంగళహారతులు తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమి చ్చారు. ఈ సందర్భంగాఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ఎంతో పురాతనమైన ప్రసిద్ధిగాంచిన పులివెందులలో మొట్ట మొదట కొలువై ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో ప్రతి గురువారం భక్తుల సహాయ సహకారాలతో పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, స్వామివారిపై ఎంతో నమ్మకము తో ఆలయానికి వచ్చి భక్తులు తమ మొక్కులు చెల్లించుకుని పూజలు నిర్వహించడం జరుగు తోందని తెలియజేశారు . అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయి సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మానసిక ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం

### జిల్లా పరిషత్ పాఠశాలలో అవగాహన కార్యక్రమం

ప్రజాభూమి ఒంటిమిట్ట:





ప్రపంచ మానసిక ఆరోగ్య వారోత్సవాల సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, భాకరాపేట 11వ పటాలలో మానసిక ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా సమగ్ర శిక్ష గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ దార్ల రుతు ఆరోగ్య మేరీ హాజరయ్యారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. సమీర్ బాష అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, "మానవ శారీరక ఆరోగ్యానికి ఇచ్చే ప్రాధాన్యతతోపాటు మానసిక ఆరోగ్యాన్ని కూడా పట్టించుకోవడం అంతే కీలకం. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, సానుకూల ఆలోచనలు పెంపొందించాల్సిన బాధ్యత మన అందరిపై ఉంది" అని పేర్కొన్నారు ఈ సందర్భంగా దార్ల రుతు ఆరోగ్య మేరీ గారు విద్యార్థులకు మానసిక ప్రశాంతత, భావోద్వేగ సమతుల్యత, ఒత్తిడి నిర్వహణ పద్ధతులపై అవగాహన కల్పించారు. విద్యార్థులు ఒత్తిడికి లోనవకుండా ఆనందంగా విద్యను అభ్యసించేందుకు అనుకూల వాతావరణం కల్పించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని డిస్ట్రిక్ట్ ప్లానింగ్ కోఆర్డినేటర్ లక్ష్మీ నరసింహ రాజు సూచించారు ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష కౌన్సిలర్ వెంకటసుబ్బయ్య, ఉపాధ్యాయులు సురేష్, సిరాజుల్లా, రవిశంకర్, మహబూబ్ బాషా, చంద్రశేఖర్, సుమతి, వొకేషనల్ టీచర్లు మౌలాలి, హేమంత్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు అందరూ కలిసి మానసిక ఆరోగ్యం పరిరక్షణపై ప్రతిజ్ఞ చేశారు.

## బోధనేతర కార్యక్రమాలను బహిష్కరిస్తున్నాం

### ఎంఈఓకు మెమోరాండం సమర్పణ



ప్రజాభూమి పోరుమామిళ్ల :

ఉపాధ్యాయులను బోధనకు దూరం చేస్తున్న బోధనేతర కార్యక్రమాలన్నింటినీ బహిష్కరిస్తున్నామని ఫ్యాప్టో రాష్ట్ర నాయకుడు పి రమణారెడ్డి తెలిపారు.ఉపాధ్యాయ, విద్యారంగ, ఆర్థికపరమైన సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వ మొండి వైఖరిని నిరసిస్తూ,ఫ్యాప్టో చేపట్టిన ఉద్యమ కార్యాచరణలో భాగంగా గురువారం సాయంత్రం కలసపాడు మండల ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఎంఈఓలు పి.ఎం.ప్రేమ సాగర్,ఎస్.మస్తాన్ వలి లకు బోధనేతర కార్యక్రమాలను బహిష్కరిస్తున్నట్లు మెమోరాండంను అందజేశారు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులను కేవలం బోధనకే వినియోగిస్తామని చెప్పిన ప్రభుత్వ పెద్దలు ఈరోజు అనేక రకాల పనికిమాలిన బోధనేతర కార్యక్రమాలు ఉపాధ్యాయులపై,విద్యార్థులపై రుద్దుతూ బోధనకు దూరం చేయడం సమంజసం కాదన్నారు.కావున ప్రభుత్వ విద్యారంగ శ్రేయస్సు,విద్యార్థుల సంక్షేమం దృష్ట్యా ఉపాధ్యాయుల విద్యార్థుల హాజరు,మధ్యాహ్న భోజనం పథకం నిర్వహణ ,పరీక్షా ప్రశ్నాపత్రాలు దిద్దడం తప్ప ఇకపై ఎలాంటి బోధనేతర కార్యక్రమాలను నిర్వహించ బోమని స్పష్టం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొండివైఖరి విడనాడి ఉపాధ్యాయ సంఘాలను చర్చలకు ఆహ్వానించి,విద్యారంగ మరియు ఆర్థికపరమైనటువంటి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టకపోతే ఫ్యాప్టో ఆధ్వర్యంలో భారీ ఉద్యమం చేపట్టక తప్పదు అన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు శేఖర్ బాబు,బాల జోజి, సత్యనారాయణ,వెంకటరెడ్డి, కిరణ్ కుమార్,బాల ఓబయ్య, ప్రసాదరెడ్డి శివారెడ్డి,కమాల్, శ్రీనివాసులు, రమాదేవి, గుల్జరబేగం తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో కారుణ్య నియామకాలు వెంటనే చేపట్టాలి


ప్రజాభూమి పోరుమామిళ్ల :




ఆదర్శ పాఠశాలలో కారుణ్య నియామకాలు వెంటనే చేపట్టాలి. ఏపీ ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు పి.మోహన్ రెడ్డి ప్రభుత్వానికి డిమాండ్ గురువారం ఏపీ ఎంఎస్ నర్సాపురంను సందర్శించి గ్రామీణ ప్రాంతా విద్యార్థులకు ఇంగ్లీష్ బోధన సరళతరం చేయాలని ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా 164 మోడల్ స్కూల్ ను ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని కానీ అప్పటినుండి సరైన సర్వీస్ రూల్స్ లేక మోడల్ స్కూల్ లో పనిచేసే ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే సర్వీస్ రూల్స్ ను అమలు పరచాలని ,మోడల్ స్కూల్ లోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు పదవీవిరమణ వయసును 60 సంవత్సరాల నుండి 62 సంవత్సరాల కు పెంచాలని, ఏపీ మోడల్ స్కూల్ లో 18 మంది ఉపాధ్యాయులు మరణిస్తే వారి కుటుంబాలకు కారణ్య నియామకాలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు వెంటనే నియామకప్రక్రియ చేపట్టాలని, అదేవిధంగా తెలుగు హిందీ టీజీటీలను పిజిటిలుగా అప్రగేడేషన్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పి.సౌజన్య, నాయకులు సుబ్రహ్మణ్యం, ముని రత్నం, జయకుమార్ ,హరి, బాలి రెడ్డి,సుబ్బరాయుడు, దిలీప్,నర్సింహులు ,చంద్ర,ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొని సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు.

## మరణించిన వానరానికి అంత్యక్రియలు

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణ పల్లి గ్రామంలో గురువారం అనారోగ్యంతో ఒక వానరం (కోతి) మరణించడంతో, గ్రామస్తులు, శ్రీరామ గుడి భక్తులు కలిసి భక్తిశ్రద్ధలతో సాంప్రదాయబద్ధంగా గ్రామ నడిబొడ్డున ఉన్న శ్రీరాముని దేవాలయం సమీపంలో ఉన్న వేప చెట్టు క్రింద పూడ్చిపెట్టి అంత్యక్రియలు నిర్వహించారు. అనారోగ్యంతో మరణించిన రామదూతకు (వానరానికి) జీవ కారుణ్యంతో రాముని గుడి ప్రాంగణం ఎదురుగా భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించి అంత్యక్రియలు జరపడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# సూపర్ జీఎస్టీ - ఆరోగ్యం జీవితం కోసం

## -జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వి బాలకృష్ణ నాయక్

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:

సూపర్ జీఎస్టీ 2.0 సంస్కరణల వలన ప్రజలకు నేరుగా మందుల ధరలు తగ్గించటం, ఆరోగ్య సేవలు చౌకగా చేయటం, ప్రతి కుటుంబం భీమా సౌకర్యాన్ని అందేలా ఉండడంతో ప్రజలకు ఆదా జరుగుతుంది అని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వి బాలకృష్ణ నాయక్ తెలిపారు. గురువారం తిరుపతిలోని ఎం ఆర్ పల్లి, ప్రైమరీ హెల్త్ సెంటర్ లో సూపర్ జీఎస్టీ ఆరోగ్యము, జీవితం కోసము సూపర్ ఆదా పై ప్రజలకు అవగాహన కలిగించే ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ వి బాలకృష్ణ నాయక్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం జిఎస్టి 2.0 సంస్కరణలు తీసుకొచ్చినదని, ఇది ప్రజలకు నేరుగా ఆదా పెరిగి లబ్ది పొందడం జరుగుతుందన్నారు. ఈ జీఎస్టీ సంస్కరణల వలన ప్రజలకు ప్రాణ రక్షక మందులు, ఆరోగ్య భీమా తీసుకోవడం చాలా సులభతరం అవుతుందని, ప్రతి ఒక్క కుటుంబము మందులపై తగ్గింపును, అలాగే అరుదైన వ్యాధులు, అవయవ మార్పిడి వంటి చికిత్సలలో ఉపయోగించే 36 ప్రాణ రక్షక మందులపై పూర్తిస్థాయిలో జీఎస్టీ ని రద్దు పరిచిన విషయాన్ని ప్రజలకు అవగాహన కలిగిస్తున్నామన్నారు. ప్రజలకు ఆర్థిక%శీ%గా చాలా వారు మిగులు ఉంటుందని, తద్వారా వ్యక్తి గతంగాను, కుటుంబ పరంగా ఆదాయం కలిగి కుటుంబము ఆరోగ్యంగా ను, సంతోషం గా ను, ఆర్థికంగా కలిగి ఉంటారని, ప్రభుత్వం ప్రజలకు కల్పించిన ఈ మంచి అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని, సకుటుంబ పరంగా ఆరోగ్యంగా



వుండాలని, ఆసుపత్రి లో కల్పించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి కుటుంబానికి భద్రత ఆరోగ్యకర జీవనశైలి - బలమైన భారత్ అనే నినాదంతో ర్యాలీ కొనసాగినద కలిగిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాసరావు, డి పి ఎం ఓ, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ డి హెచ్ ఎం ఓ షేక్ ఖాజావలి, డిప్యూటీ డి ఈ ఎం ఓ లైఫ్ ఇన్సూరెన్స్ అధికారులు, అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారి, ఏఎన్ఎం, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ప్రతి కుటుంబానికి ఆరోగ్యం - భద్రత ఆదా - ఉప సర్పంచ్ కె మునిరాజా

ప్రజాభూమిప్రతినిధి - బుచ్చినాడుకండ్రిగ




తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. భారత ప్రభుత్వం 2017లో జీఎస్టీ అమలు చేసింది. తాజాగా సెప్టెంబర్ 22వ తేదీన జీఎస్టీ 2.0 సంస్కరణలు ప్రవేశపెట్టింది. ఈ సంస్కరణల ఉద్దేశం మందుల ధరలు తగ్గించడం, ఆరోగ్య సేవలు చవకగా చేయడం, ప్రతి కుటుంబానికి ఆరోగ్య భీమా సౌకర్యం అందించడం. ఈ కొత్త జీఎస్టీ విధానంతో ప్రాణరక్షక మందులు తక్కువ ధరకు అందుబాటులోకి రానున్నాయి. ఆసుపత్రులు, ల్యాబ్‌లు, వైద్య పరికరాలు చవకగా లభిస్తాయి. అదేవిధంగా ప్రజల్లో ఆరోగ్య అవగాహన మరియు ఫిట్‌నెస్ పట్ల చైతన్యం పెరుగుతుంది. అక్టోబర్ 7 నుండి 13 వరకు ప్రతి విభాగం తరపున అవగాహన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. అందులో భాగంగా అక్టోబర్ 9వ తేదీన ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రతి సచివాలయంలో గ్రామ ప్రజలకు అవగాహన సదస్సులు, ర్యాలీలు నిర్వహించబడ్డాయి. అందులో భాగంగా బుచ్చినాయుడు కండ్రిగ పంచాయతీ ఉప సర్పంచ్ కె. మునిరాజా అధ్యక్షతన, సచివాలయ సెక్రటరీ జి. పెంచలయ్య, ఆరోగ్య అధికారి డి.ఎన్. వెంకటేశ్వర్లు, ఆరోగ్య సిబ్బంది కలిసి ప్రజలకు జీఎస్టీ 2.0 ప్రయోజనాలను వివరించారు. జీఎస్టీ 2.0 ద్వారా చవక మందులు మంచి చికిత్స భీమాపై పన్ను లేదు ప్రతి కుటుంబానికి భద్రత ఆరోగ్యకర జీవనశైలి బలమైన భారత్ లక్ష్యంగా ముందుకెళ్తుంది అని తెలిపారు.

## పంచాయతీ పురోగతి పై శిక్షణా కార్యక్రమం



ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు

తిరుపతి జిల్లా వాకాడు మండలంలో మండల దెవలప్మెంట్ అధికారి సాయి ప్రసాద్,మండల రెవెన్యూ అధికారి సయ్యద్ ఇక్బాల్ ఆధ్వర్యంలో గురు వారంనాడు, స్త్రీ శక్తి భవన్ నందు పంచాయతీల పురోగతి పై శిక్షణా కా ర్యక్రమం మండలంలోని పంచాయతీ సెక్రటరీలు, సర్పంచులు, సచివాలయాల వివిధ శాఖల అధికారుల సమక్షంలో జరిగినది. రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం పంచాయతీ మౌలిక సదుపాయాల విషయాలలో అన్ని విభాగాల నుంచి మెరుగైన ర్యాంకింగ్ రూపుదిద్దుకోవాలని సచివాలయ గ్రామ పరిపాలన, సుపరిపాలన కలిగిన గ్రామాలుగా ఉండాలని కోరుకుంటున్నది. పంచాయతీల పురోగతి శిక్షణా కార్యక్రమంలో ఎంపీడీవో సాయి ప్రసాద్ మాట్లాడుతూ సచివాలయంలో పనిచేసే పంచాయతీ సెక్రటరీలు, అన్ని శాఖల సిబ్బంది గ్రామాలలో సమగ్రవంతమైన పేదరికంలేని ఆరోగ్యకరమైన,నీటి సమృద్ధి కలిగిన,పరిశుభ్రమైన,మెరుగైన జీవనోపాదులు కలిగిన గ్రామాలుగా రూపుదిద్దాలని చెప్పారు.అలాగే గ్రామాలలో స్వయం సమృద్ధితో మౌలిక సదుపాయాలు,సామాజిక న్యాయం,సామాజిక భద్రత, మహిళా స్నేహపూర్వక సంబంధాలు కలిగి కుటుంబ ఆర్థిక అభివృద్ధికి దోహదపడాలని అధికారులకు, సచివాలయ ఉద్యోగస్తులకు పలు సూచనలు ఇచ్చారు గ్రామపంచాయతీ నిధులను గ్రామాల అభివృద్ధి కొరకు ఉపయోగించి ప్రతి పంచాయతీని సమగ్రవంతమైన ర్యాంకింగ్లో రూపుదిద్దుకోవాలని చెప్పారు.పై కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సుమాంజలి,ఎన్ఆర్ఈజీఎస్ ఏపీఓ విజయమ్మ, హౌసింగ్ ఏఈ, ఎండిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నిరుద్యోగులు కౌశలం సర్వేను సద్వినియోగం చేసుకోండి - నాయుడుపేట మున్సిపల్ కమిషనర్



ప్రజా భూమి నాయుడుపేట టౌన్

నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని ఉన్న 50 సంవత్సరాల లోపల ఉన్న నిరుద్యోగులు పదవ తరగతి ఆ పై చదివిన ప్రతి ఒక్కరూ కౌశలం సర్వేను సద్విని యోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ షేక్.ఫ జులుల్ల గురువారం నాడు తెలియపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సర్వే పూర్తి చేసుకున్న అందరికీ ప్రభుత్వమే శిక్షణ ఇచ్చి ఇంటి దగ్గరే ఉండి పనిచేసుకొని లబ్ధి పొందడానికి సహాయం చేస్తారని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ సర్వేను రెండు, మూడు రోజుల్లో పూర్తి చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాల కొరకు సచివాలయం సెక్రెటరీ సంప్రదించాలని కోరారు.మన రాష్ట్ర ప్రభుత్వం చదువుకొని ఖాళీగా ఉన్న వారికి మంచి అవకాశం కల్పించడం జరిగింది. ప్రతి ఒక్కరూ దీన్ని సద్వినియోగం చేసుకుంటారని కోరుతున్నాను. వారి వారి స్కిల్స్ ని బట్టి వారికి ఇంటి వద్ద ఉ ండి ఉద్యోగం చేసుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించడం జరిగింది. ప్రతి ఒక్కరు ఉద్యోగం చేసి వారి కుటుంబాన్ని అభివృద్ధి బాటలో పయనించే విధముగా ఈ అవకాశం కల్పించడం జరిగింది. నిరక్షరాస్యత కూడా నిర్మూలం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో ప్రయత్నం చేస్తుందని ఆయన తెలిపారు.

# ప్రజాభూమి ఎఫెక్ట్

### కల్పాదూలాల అంశంపై అధికారుల కదలిక
### తహశీల్దార్ నివేదికతో ఫారెస్ట్ శాఖ రంగంలోకి
### టెండర్ ప్రక్రియ త్వరలో ప్రారంభం




ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్ :

శ్రీకాళహస్తి తహసీల్దార్ కార్యాలయంలో పాడైపోతున్న కల్పాదూలాలపై బుధవారం ఎండకు వానకు తడిసి పాడైపోతున్న కల్పాదూలాలు శీర్షికతో ప్రజాభూమిలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. శ్రీకాళహస్తి ప్రజాభూమి ప్రతినిధి పెరిమిడి రఘు తహసీల్దార్ ను గురువారం కలిసి వివరణ అడిగారు. తహసీల్దార్ కార్యాలయ పరిధిలో నిర్లక్ష్యంగా పడి ఉన్న దూలాల విషయాన్ని తమవద్ద ఫారెస్ట్ శాఖకు తెలియజేశారు. ఫారెస్ట్ శాఖ అధికారులు చరవాణి ద్వారా సంప్రదించి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఈ విషయాన్ని తిరుపతి జిల్లా ఫారెస్ట్ శాఖ పై అధికారికి నివేదించినట్లు తెలిపారు. త్వరలో టెండర్ పద్ధతిలో వేలం ప్రక్రియ ప్రారంభించి, దూలాల విలువ అంచనా వేసి, ప్రభుత్వ ఆదాయంగా మార్చే చర్యలు చేపడతామని ఫారెస్ట్ శాఖ అధికారులు వెల్లడించారు. ఈ పరిణామంపై స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. సమస్య వెలుగులోకి వచ్చినందుకు, ఆ విషయం ప్రతిబింబించిన ప్రజాభూమి పత్రికకు కృతజ్ఞతలు తెలిపారు.

## రైల్వే అండర్ పాస్ నిర్మించండి మహా ప్రభో ఎన్ఎస్ఆర్ కాలనీవాసులు



ప్రజాభూమిప్రతినిధి(ప్రసన్నా) - నాయుడుపేట రూరల్

నాయుడుపేటలోని ఎన్ఎస్ఆర్ కాలనీ వద్ద రైల్వే అండర్ పాస్ ఏర్పాటు చేయాలని కాలనీవాసులు డిమాండ్ చేశారు. నాయుడుపేటకు విచ్చేసిన దక్షిణ రైల్వే డివిజన్ రైల్వే మేనేజర్ సైలేంద్ర సింగ్ కు ఈ సందర్భంగా వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ తమ కాలనీ వద్ద ఉన్న లెవెల్ క్రాసింగ్ 78వ గేటును గత పది రోజులుగా మూసివేశారని రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించాలని కోరారు. ఏపీలో టిడిపి కూటమి ప్రభుత్వము అధికారంలోకి వచ్చిన తర్వాత పలు మౌలిక వసతులు ప్రాజెక్టులకు మోక్షం కలుగుతున్న మా ఈ ఎన్ఎస్ఆర్ కాలనీ వాసులకు ఎలాంటి మోక్షం కలగడం లేదని స్థానికులు వాపోయారు. ఈ కాలనీలో నివసించేవారు పేదలు,కూలీల కళ ఎప్పుడు నెరవేరుతుందని వాళ్ళు ఎదురుచూస్తూ ఉన్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ ఎస్ ఆర్ కాలనీలో నివసించే కూలీలు నిరుపేదలు పనులు కోసం నాయుడుపేట పట్టణంలోకి రావాలంటే అవస్థలు పడాల్సి వస్తోంది సుమారు 4000 నుంచి 5000 మంది కూలీలు కార్మికులు నాయుడుపేటలోకి రావాలంటే ఎన్ ఎస్ ఆర్ కాలనీలో 78వ గేటు ఒకటే మార్గము ఈ రైల్వే ట్రాక్ను దాటాల్సి ఉంటుంది. పనులకు వెళ్లే సమయంలో రైల్వే ట్రాక్ దాటియేటువంటి పరిస్థితులను ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని నిత్యం ఈ ట్రాక్ దాటుతూ రాకపోకలు సాగిస్తున్నారు అని ఈ ట్రాకు సుమారుగా పది రోజులుగా మూసి వేయడం జరిగింది. దీనివలన మహిళలు పాఠశాలకు వెళ్లే చిన్నారులు ఇలా చాలామంది ఇబ్బందులు పడాల్సి వస్తోంది ఈ నేపథ్యంలో పలుసార్లు ప్రమాదాలు కూడా జరిగాయి అని వాపోయారు.అందువలన ఈ సమస్యను పరిష్కరించాలని రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మించాలని, దక్షిణ రైల్వే డివిజనల్ రైల్వే మేనేజర్ సైలేంద్ర సింగ్ కు వినతి పత్రం కాలనీవాసులు అందజేశారు.



## రుయా ఆస్పత్రిలో తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

### -రుయా సూపరింటెండెంట్ కు సీఐటీయూ నేతలు వినతి

ప్రజాభూమి ప్రతినిధి -తిరుపతి కలెక్టరేట్:



ఇరవై ఏళ్ల నుండి రుయా ఆసుపత్రిలో పారిశుధ్య కార్మికులగా పనిచేస్తున్న దాదాపు యాభై మందిని కొత్తగా టెండర్ దక్కించుకున్న పద్మావతి కంపెనీ యాజమాన్యం భాస్కర్ నాయుడు తొలగించడం అన్యాయమని, తొలగించిన కార్మికులను విధులలోకి తీసుకోవాలని సిఐటియు డిమాండ్ చేయడం జరిగినది. గురువారం రుయా ఆసుపత్రి సూపరింటెండెంట్ కు సిఐటియు నేతలు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రుయా కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు కె .వేణుగోపాల్, సిఐటియు నగర అధ్యక్ష, కార్యదర్శులు పి బుజ్జి, ఎన్.మాధవ్ లు మాట్లాడుతూ పద్మావతి కంపెనీ కాంట్రాక్ట్ తీసుకుని కేవలం వారం రోజులు మాత్రమే అయిందని, కార్మికులు గత 20 ఏళ్ల నుండి రుయా ఆసుపత్రిలో పనిచేస్తున్నారన్నారు. ఏళ్ల తరబడి పనిచేస్తున్న కార్మికులను చెప్పా పట్టకుండా 50 ఏళ్లు దాటిందనే సాకుతో తొలగించడం చట్ట వ్యతిరేకమన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలు ఉంటే మరి రాష్ట్రంలోని కాంట్రాక్ట్ వర్కర్స్ వయసు 50 సంవత్సరాలు దాటితే పని చేయకూడదు అనే విధానాన్ని పద్మావతి కంపెనీ భాస్కర్ నాయుడు ఏమైనా కొత్తగా రూపొందించాడా అని ప్రశ్నిస్తున్నామన్నారు. దాదాపు 20 ఏళ్ల నుంచి పని చేస్తున్నటువంటి వారికి ఒక్కొక్కరు గతంలో కార్మికులు తక్కువగా ఉన్న సందర్భంలో ఒక్కో కార్మికుడు 12 వార్డుల వరకు పనిచేసేటువంటి సామర్థ్యం గల కార్మికులను హఠాత్తుగా తొలగించి వీధులు పాలు చేయడం సరైనది కాదని, తక్షణం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని తొలగించినటువంటి 50 మంది కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని సిఐటియు డిమాండ్ చేస్తుందన్నారు. విధుల్లోకి తీసుకొని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనకు పూనుకోవాల్సి వస్తుందన్నారు.నెలకు నాలుగు వారంతపు సెలవులు ఇవ్వాల్సి వుండగా మూడు రోజులు మాత్రమే వారంతపు సెలవులు అమలుచేస్తామని చెప్పడం సరైంది కాదన్నారు. అనంతరం రుయా ఆసుపత్రి సూపరింటెండెంట్ మాట్లాడుతూ కార్మికుల పట్ల మాకేమి వ్యతిరేకతలేదని, మేము తొలగించిన కార్మికులను కొనసాగించడానికి కాంట్రాక్టర్ కు చెప్పి కొనసాగించడం కోసం ప్రయత్నం చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.

## చిత్తూరు నాయుడుపేట జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

### - యువకుడు దుర్మరణం, ఒకరికి తీవ్ర గాయాలు



ప్రజాభూమిప్రతినిధి(హరి) - తిరుపతినేరవిభాగం

తిరుపతి రూరల్ రామానుజపల్లి గ్రామం సమీపంలోని చిత్తూరు నాయుడుపేట జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం వలన యువకుడు దుర్మరణం చెందారు. పోలిసులు తెలిపిన వివరాలు ప్రకారం తిరుపతి టౌన్ ఉప్పంగి హరిజనవాడకు చెందిన లేట్ పుత్తూరు చిన్న కుమారుడు పుత్తూరు దివాకర్ (19) అనే యువకుడు దుర్మరణం చెందారు. తిరుపతి రూరల్ పోలీస్ ఇన్స్పెక్టర్ టి. చిన్న గోవిందు తెలిపిన వివరాల ప్రకారం, దివాకర్ మేస్త్రీగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. అతను తల్లిదండ్రుల రెండో కుమారుడు. అక్టోబర్ 8వ తేదీ ఉదయం చంద్రగిరికి పనిమీద వెళ్లి, పని ముగించుకొని తిరుపతి వైపు వస్తుండగా, ఎపి 40డిసి4201 నంబరు గల సుజుకీ టూ వీలర్‌ను జస్వంత్ అనే యువకుడు నడిపిస్తూ ఉండగా దివాకర్ వెనుక కూర్చున్నాడు.మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో రామానుజపల్లి గ్రామ సమీపానికి చేరుకున్నప్పుడు, చంద్రగిరి వైపు నుండి వస్తున్న ఆటో డ్రైవర్ షౌకత్ అలీ నిర్లక్ష్యంగా వాహనం నడపడం వల్ల టూ వీలర్‌ను వెనుకనుండి ఢీకొట్టాడు అని అంతటితో టూ వీలర్‌పై ప్రయాణిస్తున్న వారిద్దరూ రోడ్డుపై పడిపోయి తీవ్ర గాయాలపాలయ్యారు అని తక్షణమే 108 అంబులెన్స్‌లో వారిని రుయా ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ పుత్తూరు దివాకర్ మరణించాడు అని సిఐ తెలిపారు. మృతుడి అన్న పుత్తూరు సందీప్ తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, ఎస్ఐ షేక్షావలి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ముత్యాలమ్మ గుడి వీధిలో విద్యుత్ శాఖ నిర్లక్ష్యం...

### - ప్రజల్లో భయాందోళన



ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్ :

పట్టణంలోని ముత్యాలమ్మ గుడి వీధిలో విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రజల ప్రాణాలు ప్రమాదంలో ఉన్నాయని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముత్యాలమ్మ గుడి వీధిలో ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్ ప్రజల చేతికి అందేంత ఎత్తులో ఉందని స్థానికులు తెలిపారు. ఈ కారణంగా చిన్నపిల్లలు, కార్మికులు, రోడ్డు మార్గం పోయే ప్రజలు ప్రతిరోజు భయాందోళనతో ప్రయాణం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రాన్స్ఫార్మర్‌ను కనీసం ఏడు అడుగుల ఎత్తులో ఏర్పాటు చేయాలని పలుమార్లు విద్యుత్ శాఖ అధికారులకు విజ్ఞప్తి చేసినా, ఎవరూ పట్టించుకోలేదని స్థానికులు ఆరోపించారు. అధికారుల నిర్లక్ష్యం వలన ప్రమాదం ఎప్పుడైనా సంభవించే అవకాశం ఉందని హెచ్చరించారు.

**మూగజీవులు, వర్షాలు... ప్రమాదానికి దారి :** ట్రాన్స్ఫార్మర్ చుట్టూ మూగజీవులు తిరుగుతుండటం, వర్షాకాలంలో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ ప్రమాదం పెరిగే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంకనైనా అధికారులు మేలుకొని ప్రమాదం జరగకముందే ట్రాన్స్ఫార్మర్‌ను ఎత్తైన ప్రదేశంలో ఏర్పాటు చేయాలి అని వారు కోరుతున్నారు.

## అడవుల సంరక్షణపై చర్చించిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

### - సింహాచలం కండ్రిగ రైతుల సమస్యల పరిష్కారానికి చర్యలు

ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్ :


శ్రీకాళహస్తి ఎఫ్ఆర్ఓ కార్యాలయంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి జిల్లా ఫారెస్ట్ అధికారులతో గురువారం సమావేశమయ్యారు. నియోజకవర్గంలో అడవుల సంరక్షణ, పచ్చదనం పెంపొందించడానికి చేపట్టిన చర్యలపై సమగ్రంగా చర్చించారు. అలాగే శ్రీకాళహస్తి మండలంలోని సింహాచలం కండ్రిగ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి తక్షణ పరిష్కారం కోసం సూచనలు ఇచ్చారు.



# సత్యవేడు మండలంలో భూ ఆక్రమాలు

- భూ ఆక్రమాలు చేసిన రెవిన్యూ సిబ్బందిపై చట్ట పరమైన చర్య తీసుకోవాలి - కేవీపీస్ డిమాండ్
- ప్రభుత్వ డీకేటీ భూములను బలవంతంగా రైతుల నుంచి అగ్రిమెంట్లు
- ఆరుగురు చెన్నై వాసుల పేరుతో వెబ్లాండ్లో నమోదు
- అటవీ భూములను దాదాపు 300ఎకరాలు చెన్నై వాసులకువెబ్లాండ్లో నమోదు
- లక్షల రూపాయలు చేతులు మారినట్టు ఆరోపణలు
- శ్రీ సిటీకి కూత వేటు దూరంలోని డీకేటీ భూముల స్వాహా

ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేడు: తిరుపతి జిల్లా సత్యవేడు మండలంలో రెవెన్యూ శాఖ అధికారులు అటవీ భూములైన, స్మశానాలైన, మేత బీడు భూములైన వెబ్లాండ్లో నమోదు చేసి పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వడం జరిగినది. ఈ నేపథ్యంలో భూముల ఆన్లైన్ మాయాజాలానికి తెరలేపడంతో లక్షలాది రూపాయలు రెవెన్యూ అధికారులకు కనక వర్షం కురిపిస్తుంది. రికార్డులు సక్రమంగా లేకున్న, రికార్డులేవి లేకపోయినా సరే స్థానిక రెవెన్యూ అధికారులు కొందరు వెబ్లాండ్లో మూడో కంటికి తెలియకుండా నమోదు చేయడం సర్వ సాధారణంగా మారిపోతుంది. ఇందులో భాగంగానే సత్యవేడు మండలం వానెల్లూరు గ్రామంలో అటవీ భూములకు సంబంధించి దాదాపు 300 ఎకరాలు చెన్నై వాసుల పేరుతో వెబ్లాండ్లో నమోదైన విషయం తాజాగా బయటపడింది. వివరాలకు వెళితే వానెల్లూరు గ్రామంలో సర్వే నెంబరు 197/1 లో 252 ఎకరాలు,200/1 లో 49–88 ఎకరాలు అటవీ భూములు ఉన్నాయి.అయితే 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలో చెన్నై వాసులు కొందరు రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై భూమాయాజాలానికి తెరతీశారు. ఇందులో భాగంగానే సర్వే నెంబరు 197/1లో శ్రీధరన్ పేరుతో 50 ఎకరాల 34 సెంట్లు,197/1 బిలో అమృత వర్షిని పేరుతో 50 ఎకరాల 34 సెంట్లు,197/1సిలో నవీన్ రాజ్ కన్న పేరుతో 50–34, 197/1 డీలో అనురాధ జైకుమార్ పేరుతో 50–34, 197/1 ఈలో లతా జైకుమార్ పేరుతో 50–34, సెంట్లు, 197/1 ఎఫ్ లో ఆశసురేష్ పేరుతో 0–46 సెంట్లు అడవి భూములను తమిళనాడు చెన్నై వాసుల పేరుతో వెబ్ల్యాండ్లో 2024 జూన్లో అప్పటి రెవిన్యూ సిబ్బంది నమోదు చేసినట్టు ఆరోపణ వినిపిస్తున్నాయి. వెబ్లాండ్ నమోదు ప్రక్రియలో అప్పటి కన్నవరం సచివాలయ వీఆర్వో చక్రం తిప్పినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పైగా కన్నవరం వీఆర్వో, ఆయన సతీమణి,అప్పటి పట్టణ సచివాలయ సిబ్బంది ఒకరి ఆధార్ కార్డులు ఆధారంగా వెబ్లాండ్లో 6 మంది చెన్నై వాసుల పేరుతో




నమోదు చేశారు. ఇందులో డేటాఎంట్రీ ఆపరేటర్గా పనిచేస్తున్న జగదీష్ అప్పటి తహసిల్దారు రామాంజనేయులు డిజిటల్కీని ఎవరికి తెలియకుండా ఎత్తి అటవీ భూముల ఆన్లైన్ నమోదు ప్రక్రియను పూర్తి చేసినట్టు ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి.అయితే దీనిపై నాకేమీ తెలీదని,డిజిటల్ కి చోరీపై స్థానిక పోలీస్ స్టేషన్లో అప్పుడే ఫిర్యాదు చేసినట్టు చెబుతున్న దీనిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా సర్వే నెంబరు 197/1 వన్ లో ఆరు మందికి గాను ఆరు సబ్ డివిజన్ చేశారు.అయితే వెబ్ ల్యాండ్ నమోదులో ప్రతి సబ్ డివిజన్కు అప్పటి తహసిల్దారు రామాంజనేయులు వేలిముద్రలు పెట్టాల్సి ఉంది.వేలి ముద్రలు పెడితేనే వెబ్లాండ్లో నమోదు అవుతుంది.అయితే ఇంతటి ప్రక్రియ ఉన్నప్పుడు అప్పటి తహసిల్దార్ రామాంజనేయులు ఇవేవీ చూడకుండా పరిశీలించగానే వేలిముద్రలు ఎలా వేస్తారు అన్నదానిపై అనుమానాలు కూడా లేకపోలేదు. అయితే ముటేషన్ ప్రక్రియ పూర్తి చేసుకున్న చెన్నైవాసులు వ్యవసాయ భూములను వ్యవసాయతర భూములుగా మార్చడానికి ఈ ఆరుగురు సులూరుపేట ఆర్డీవో కిరణ్మయికి దరఖాస్తు చేసుకోవడంతో ఇన్ని వందల ఎకరాలు ఎలా సంక్రమించిందో విచారించాలని స్థానిక రెవెన్యూ శాఖను ఆదేశించడంతోపాటు ఈ అంశాన్ని జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో తీగలాగితే డొంక కదిలినట్టు వానెలూరు భూబాగోతం బట్టబయాలయాయి. పైగా చెన్నై వాసులకు అటవీ భూములు దాదాపు 300 ఎకరాలను దారాదత్తం చేయడంలో లక్షల రూపాయలు చేతులు మారినట్టు ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా దీనిపై జిల్లా అధికారులు స్పందించి వానెల్లూరు అటవీభూముల హంపట్కు సంబంధించి బరి తెగింపుకు పాల్పడిన బాధ్యులైన రెవిన్యూ అధికారులు,పెద్దోళ్ల పాత్ర పై సమగ్ర విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

**రెవిన్యూ సిబ్బందిపై చట్ట పరమైన చర్య తీసుకోవాలి**
**–కేవీపీస్ తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు దేశాండి అరుణాచలం**

సత్యవేడు మండలం లోని వానెల్లూరు, పీవీ పురం, కన్నవరంలో జరుగుతున్న భూ అక్రమాలు, రెవెన్యూ సిబ్బంది చేతివాటం మూలంగా ఇబ్బందులు పడుతున్న పేదలకు న్యాయం చేయాలనీ కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘము నుండి డిమాండ్ చేస్తున్నాము. శ్రీ సిటీకి కూత వేటు దూరంలో ఉన్న వానెల్లూరు పంచాయతీ పరిధిలో గతంలో పేదలకు ఇచ్చిన ప్రభుత్వ డీకేటీ భూములను బలవంతంగా రైతుల నుంచి తీసుకోవడానికి అగ్రిమెంట్లు వేసుకోవడం, దళితులు భూములు ఇతరలకు అమ్మడం చట్ట విరుద్ధము. వానెల్లరు పంచాయతీ సర్వే నెంబర్ 197 / 1 ఏ, 197 లలో ఉన్న అటవీ భూములను కొందరికి పట్టాలు ఇవ్వడం జరిగింది ఈ తంతు వ్యవహారం 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలో ఇక్కడ పనిచేసిన రెవెన్యూ అధికారులు, సిబ్బంది లక్షలాది రూపాయల లంచాలు తీసుకోని అక్రమాలకు పాల్పడారని అయన ఆరోపించారు. ఈ అక్రమాల వ్యవహారంలో సిబ్బంది చేతివాటం ఎక్కువగా ఉంది వారు ఎవరెవరు..? ప్రస్తుతం వారు ఎక్కడ విధులు నిర్వహిస్తున్నారు..? వారి మీద చర్యలు ఉంటాయా లేవా? అనే అంశాలపై వెంటనే జిల్లా కలెక్టర్ ప్రత్యేక దర్యాప్తు చేయించి సత్యవేడు మండల ప్రజలకు న్యాయం చేయాలనీ డిమాండ్ చేస్తున్నాము. వానెల్లూరు, పీవీ పురం, కన్నవరంలో ఒకే భూమి కీ ముగ్గురు పట్టాదారులు ఉన్నట్లు, ఒకే కుటుంబానికి 15 ఎకరాలు డీకేటీ భూములు ఉన్నాట్లు గత పది సంవత్సరాల నుండి అన్ని వార్త పత్రిక లో ప్రచురించిన భూములు అక్రమించుకొని అమ్ముకొన్న వారిపై గతంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం కాని ఇప్పుడు ఉన్న కూటమి తెలుగుదేశం ప్రభుత్వం చర్యలు తీసుకోలేదు. కూటమి తెలుగుదేశం ప్రభుత్వం కఠిన చర్య తీసుకో పోతే రెవెన్యూ శాఖతో కూటమి నాయకులకు వాటా ఉన్నాటే అని ప్రజలు భావిస్తారు అన్ని విమర్శ చేస్తున్నాము. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి భూ అక్రమ దారులు పై కఠిన చర్యలు తీసుకోని యడల అన్ని ప్రజా సంఘాలను, ప్రజాస్వామ్య వాదులను, అభ్యుదయ వాదులను కలుపుకొని భూమిలేని పేదలకు భూములు పంచుతామని హెచ్చరిస్తున్నాము.

**ఉమ్మడి తనిఖీ చేయడం జరిగినది**
**–త్రినాథ్ రెడ్డి, సత్యేవేడు అటవీ శాఖా అధికారి**

గతంలో మా దృష్టికి అటవీ భూముల సమస్య రావడంతో అప్పటి సర్వేయర్లతో బీట్ ఎఫ్ఆర్ఓలు కలిసి తనిఖీ చేసి 197–1, 197–4, 199–1, 200–1 లోని భూములు పూర్తిగా రిజర్వ్ అడవిలో కలిసి ఉన్నది అని తేలడం జరిగినది. సర్వే నెంబర్ 198 పూర్తిగా రిజర్వ్ అడవిలో కలిసి ఉన్నది అని తేల్చడం జరిగినది. ఈ సర్వే నెంబర్లలోని భూములలో ఏ పిఎఫ్ డి సి వారు దాదాపు 40 సంవత్సరాలుగా అక్కడ ప్లాంటేషన్ పెంచి హార్వెస్టింగ్ చేయబడుతున్నది. పై అధికారులకు ఈ విషయాన్ని తెలుపడం జరిగినది.



**విచారణ చేసి పై అధికారులకు పంపించడం జరిగినది**
**–రాజశేఖర్, సత్యేవేడు తహసీల్దార్**

సత్యవేడు మండలంలోని భూ సమస్యలపై గతంలో కలెక్టరేట్ నుండి సత్యవేడు తహసీల్దార్ కార్యాలయానికి వివరణ అందించామని కోరడం జరిగినది. వాటిపై సమగ్ర విచారణ చేసి కలెక్టరేట్ కార్యాలయానికి అందించడం జరిగినది. పై అధికారుల ఆదేశాల మేరకు తప్పు చేసిన రెవెన్యూ సిబ్బంది పై తగ్గ చర్యలు తీసుకుంటాము. భూ సమస్యలు మా దృష్టికి వస్తే ప్రజలకు అందుబాటులో ఉండి వాటిని వెంటనే పరిష్కరిస్తాము.

## సెకండ్ సెమిస్టర్ విద్యా బోధన పుస్తకాల పంపిణీ

**- ఎంఈఓలు రవీంద్రనాథ్, మునిసుబ్రమణ్యం ఆధ్వర్యంలో పుస్తకాలు పంపిణీ**





ప్రజాభూమిప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని మండల విద్యా కార్యాలయంలో ఎంఈఓ 1 రవీంద్రనాథ్, ఎంఈఓ 2 ముని సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో రెండవ సెమిస్టర్ విద్యా బోధన పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ పంపిణి కార్యక్రమంలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన హెడ్మాస్టర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థులకు పుస్తకాలు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని ఎంఈఓ రవీంద్రనాథ్ ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే ప్రతి విద్యార్థి చదువులో మెరుగైన ఫలితాలు సాధించేలా మార్గనిర్దేశం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ కంప్లెక్స్ చైర్మన్లు, సిఆర్పిలు, విద్యా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.పుస్తకాల పంపిణీ అనంతరం ఎంఈఓ రవీంద్రనాథ్ విద్యా సదుపాయాలను పరిశీలించారు. పాఠశాలల్లో హాజరు, బోధన నాణ్యతపై సమీక్ష కూడా చేపట్టారు.విద్యా రంగంలో మానవ వనరుల అభివృద్ధి ముఖ్యమని ఆయన తెలిపారు. మండలంలోని ఉపాధ్యాయులు తమ కర్తవ్యాన్ని నిబద్ధతతో నిర్వర్తించాలని కోరారు. అనంతరం ఎంఈఓ 2, మని సుబ్రహ్మణ్యం మండల కేంద్రంలోని, కనమనం బేడు పంచాయతీలో గల పాఠశాలను తనిఖీ నిర్వహించారు. అలాగే మధ్యాహ్న భోజన పథకాన్ని కూడా పరిశీలించారు.

## కోలా విశాలాక్షికి ఘన సన్మానం



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ : శ్రీకాళహస్తి దేవస్థానం ధర్మకర్త మండలి సభ్యురాలు కోలా విశాలాక్షికి బీజేపీ నేతలచే ఘన సన్మానం నిర్వహించారు. గురువారం బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ సతీమణి విశాలాక్షి ఇటీవల ధర్మకర్త మండలి సభ్యురాలిగా నియమితులైన సందర్భంగా తొట్టంబేడు మండల బీజేపీ అధ్యక్షులు ఏడం కృష్ణయ్య ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నేతలు కోలా దంపతులను అభినందించారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కొండేటి గోపాల్, జిల్లా ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రహ్మణ్యం రెడ్డి, సీనియర్లు కూనాటి నాగరాజు, మండల అధ్యక్షులు భగీర్తి వెంకటేష్, ఉపాధ్యక్షులు కందాటి మునిరాజా, రాజనాల పాపయ్య, చొక్కాని రవిచంద్ర, ఢిల్లీ బాబు, పుచ్చకాయల రమేష్ యాదవ్, కిషోర్ రెడ్డి, సజ్జా హరీష్, కుమార్, బిందు రాయల్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి పట్టణంలో పేట్రేగిపోతున్న గంజాయి ముఠా ఆగడాలు

**– వెంటనే అరికట్టాలని డిమాండ్**
**– భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి శ్రీరాములు హెచ్చరిక**
**– కార్మికుల అడ్డాల వద్ద కానిస్టేబుల్ నియామకం చేయాలని విజ్ఞప్తి**



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ : శ్రీకాళహస్తి పట్టణంలో గంజాయి ముఠా దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయని, భవన నిర్మాణ కార్మికులపై జరుగుతున్న దాడులను వెంటనే అరికట్టాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి శ్రీరాములు డిమాండ్ చేశారు గురువారం ఉదయం స్వర్ణముఖి నది వంతెన సమీపంలో కొంతమంది గంజా ముఠా వ్యక్తులు కార్మికులపై దాడి చేసి పలువురిని తీవ్రంగా గాయపరిచిన ఘటన తీవ్ర ఆందోళనకు గురిచేసిందని ఆయన తెలిపారు. ఇటువంటి సంఘటనలు ఒక్కరోజు వ్యవహారం కాదని, ఇప్పటికే అనేకసార్లు కార్మికులపై దాడులు జరగడం ఆందోళన కలిగిస్తున్నదన్నారు. సదరు దాడులకు కొంతమంది పెద్ద మేస్త్రీలు కూడా పరోక్షంగా కారణమవుతున్నారని ఆరోపించారు. కూలీ పనులతో కుటుంబాలను నెట్టుకొస్తున్న కార్మికులపై దాడులు అమానుషమని, పోలీసులు సకాలంలో చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గంజాయి ముఠాపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి, భవన నిర్మాణ కార్మికులకు రక్షణ కల్పించాలని పోలీసు అధికారులను కోరారు. ప్రతి ఉదయం కార్మికులు చేరే అడ్డాల వద్ద ఒక కానిస్టేబుల్ను నియమిస్తే ఇటువంటి రౌడీ మూకల నుంచి కూలీల భద్రత కాపాడవచ్చని ఆయన సూచించారు.

## మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ

ప్రజాభూమిప్రతినిధి(పాండు) – ఏర్పేడు

ఏర్పేడు మండల కేంద్రం నందు 30రోజుల శిక్షణ పొందిన మహిళలకు కుట్టు మిషన్ అందించారు. మహిళలు ఆర్థికంగా నిలబడటానికి టైలరింగ్ ఉపయోగపడుతుందని తాసిల్దార్ భార్గవి ఈ సందర్భంగా తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని 30 రోజుల టైలరింగ్ కోర్సు పూర్తి చేసిన మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎవరిపై ఆధారపడకుండా సమాజంలో వారు ఆత్మ అభిమానంతో బతకడానికి కుట్టు మిషన్ లాంటి చేతి పనులు ఉపయోగపడతాయని ఆమె తెలిపారు .ఈ కార్యక్రమానికి ముఖ్యాతిథిలుగా టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు పేరం నాగరాజ నాయుడు, అర్సిటి డైరెక్టర్ సురేష్, క్రిష్ణవేణి, గుణాయాదవ్, కేశినేని సుబ్రహ్మణ్యం, వెలుగు ఏపీఎం ఆదినారాయణ, రాచటి సుబ్రహ్మణ్యం, వై మనోహర్ నాయుడు తదితరులు పాలుగున్నారు.




## ప్రజలు మెచ్చిన నాయకునికి పెళ్లిరోజు శుభాకాంక్షలు



ప్రజాభూమి ప్రతినిధి కెవిబి పురం కెవిబి పుర మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు తెలుగుదేశం పార్టీలో కోనసాగుతు పార్టీ అభివృద్ధికి కోరకు అహర్నిశలు కష్టపడి పని చేస్తూ బోజ్జల గోపాలకృష్ణా రెడ్డి కి అత్యంత ప్రీతిపాత్రులుగా వుండి ఆ రోజు గోపాలన్న గెలుపు కోసం కృషి చేసి తర్వాత హేమలతమ్మ గెలుపు కోసం ప్రచారం చేసి గెలిపించారు. తదనంతరం తలారి ఆదిత్య ని సత్యవేడు శాసనసభ్యులుగా గెలుపు తను వంతు అండగా నిలిచారు. తర్వాత జెడి రాజశేఖర్ కోసం పని చేసారు. తర్వాత కోనేటి ఆదిమూలం గెలుపు కోసం కృషి చేసి గెలుపు కోసం పోరాడారు ప్రతిపక్షం లో పార్టీ అధ్యక్షులుగా కార్యకర్తలకు అండగా నిలిచారు లోకేష్ బాబు తలపెట్టిన యువగళం పాదయాత్రను ప్రారంబం నుంచి పాల్గొన్నారు. యువగళం పాదయాత్ర పిచ్చాటూరు తర్వాత కెవిబి పుర మండలం అడుగు పెట్టిన రోజు నుంచి శ్రీకాళహస్తి నియోజకవర్గం వరకు పాదయాత్ర ను దిగ్విజయంగా నాయకులను కార్యకర్తలను కలుపుకొని అంగారంగా వైభవంగా జరిపించారు. కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటూ పార్టీని బలోపేతం చేస్తూ ఈరోజు 50 వ పెళ్లి రోజు సందర్భంగా తిరుపతి పార్లమెంటు రైతు అధ్యక్షులు కనపర్తి గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో మండల జనసేన పార్టీ అధ్యక్షుడు వి. థామస్, బాలాజీ, విమల్ కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు కేక్ కట్ చేసి గజ మాలతో దుశ్శాలువాలుతో సన్మానం చేశారు.

## సూపర్ జిఎస్టీ - సూపర్ సేవింగ్స్ కార్యక్రమం



ప్రజాభూమి ప్రతినిధి – కోట

తిరుపతి జిల్లా కోట పట్టణం నందు తెలుగుదేశం పార్టీ నాయకులతో గూడూరు శాసనసభ్యులు డా.పాశిం సునీల్ కుమార్ కలసి డోర్ టూ డోర్ కార్యక్రమం నిర్వహించారు. ప్రజలకు కూటమి ప్రభుత్వం తగ్గించిన జిఎస్టి రేట్లను ప్రజలకు వివరిస్తూ జిఎస్టి కర పత్రాలను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సత్తివేడు ఇంచార్జ్ శ్రీపతి బాబు, తిరుపతి జిల్లా మైనారిటీ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్, తిరుపతి జిల్లా రైతు విభాగ కార్య నిర్వాహక కార్యదర్శి నెల్లూరు మోహన్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు దారా సురేష్, సీనియర్ నాయకులు శ్రీధర్ రెడ్డి, కోట మండలం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి తిరుమలశెట్టి కోటేశ్వరరావు, చిట్టి, వంశీ, నీలేష్, మరియు తెదేపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## వరదయ్యపాలెం ఓ ప్రవేటు కంపెనీ నిర్వాకం జీతాల కోసం రోదిస్తున్నా కార్మికులు



ప్రజాభూమిప్రతినిధి(గజేంద్ర) – వరదయ్యపాలెం

మూడు నెలలుగా వేతనాలు ఇవ్వకుండా చెమట చిందించిన కార్మికుల పొట్ట కొడతారా ఇదేమి దుర్మార్గమని అడిగితే కంపెనీ మూసేస్తారా అని కార్మికులు తమ ఆవేదనను వ్యక్తపరుస్తున్నారు. వివరాల్లోకెళి తే తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం కురుంజలంలోని భారత్ షూ కంపెనీ మేనేజర్, మ్యాన్ పవర్ కాంట్రాక్టర్ ల నిర్వాకంతో కంపెనీ ఎదుట మహిళా కార్మికులు జీతాలు రాక ధర్నా నిరసన చేస్తున్నారు. పొట్టకూటి కోసం కుటుంబ పోషణ కోసం కాయకష్టం చేసి రాత్రింబవళ్ళు పని చేసిన కార్మికుల జీవితాలతో షూ కంపెనీ యాజమాన్యం చెలగాటం ఆడుతున్నారు అని కార్మికులు తమ ఆవేదన తెలియజేస్తున్నారు. వరదయ్యపాలెం మండలం కురుంజలం వద్ద గల షూ కంపెనీలో గత మూడు నెలలగా పని చేసిన కార్మికులకు(మహిళలు) వేతనాలు ఇవ్వడం లేదని వాపోయారు, మా వేతనాలు ఇవ్వండి అని అడిగిన పాపానికి కంపెనీ మూసివేయడంతో కార్మికులు వీధినపడ్డామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కంపెనీ మేనేజర్, మ్యాన్ పవర్ కాంట్రాక్టర్ నిర్వాకంతో ఆగ్రహం చెందిన మహిళా కార్మికులు గురువారం నిరసనగా కంపెనీ ఎదుట ధర్నా చేసి ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా మహిళా కార్మికులు మాట్లాడుతూ తమకు మూడు నెలలగా వేతనాలు ఇవ్వకుండా, కంపెనీ మూసివేసి కార్మికుల పొట్ట కొడుతూ తమ జీవితాలతో ఆడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కంపెని మేనేజర్, మ్యాన్ పవర్ కాంట్రాక్టర్ కుమ్మక్కై కార్మికులని మానసికంగా వేధిస్తున్నారని, వారిని ప్రశ్నించే వారు లేకపోవడంతో వారు కార్మికుల చట్టాలను ఉల్లంఘిస్తూ తమ శ్రమతో పని చేయించుకుని తమ పొట్ట కొడుతున్నారని వారు కన్నీళ్ల పర్యంతమైనారు. కంపెనీ వ్యవహారాలపై పరిశ్రమల శాఖ కార్మికుల శాఖ అధికారులు పట్టించుకోక పోవడంతో కంపెనీ మేనేజర్ మ్యాన్ పవర్ కాంట్రాక్టర్ ఆగడాలు మితిమీరుతున్నాయని ఇకనైనా అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరుకుంటున్నారు.

## కాటూరు సహకార సంఘం చైర్మన్గా భాస్కర్ యాదవ్ ఎన్నిక



ప్రజాభూమిప్రతినిధి (చంద్రబాబు) – బుచ్చినాయుడుఖండ్రిగ

తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని కాటూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఎసిసిఎస్) చైర్మన్గా భాస్కర్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సభ్యులు ఆయనకు అభినందనలు తెలిపారు. చైర్మన్ పదవీ బాధ్యతలు స్వీకరించిన భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ, రైతుల సంక్షేమం, రుణ సౌకర్యాలు, ఎరువుల సమయానుకూల సరఫరా వంటి అంశాలపై ప్రధానంగా దృష్టి సారిస్తానని తెలిపారు. కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షుడు, సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

## తిరుపతి,చిత్తూరు 10

శుక్రవారం 10, అక్టోబర్ 2025


# జూ పార్క్‌లో మూగజీవుల ఆహారంలో అవకతవకలు

## - అధికారులు కాంట్రాక్టర్ కుమ్మక్కు, మూగజీవుల నోట్లో మన్ను

ప్రజాభూమి - తిరుపతి స్పెషల్ బ్యూరో:





తిరుపతి శ్రీ వేంకటేశ్వర జూ పార్క్‌లో మూగజీవులపై దయ చూపాల్సిన అధికారులు, వారి కడుపు నింపాల్సిన ఆహార కాంట్రాక్టర్ లు తాము లాభాలు గడించడంలో మునిగిపోయారు. మూగజీవుల ఆహారంలో విస్తృతమైన అవకతవకలు చోటు చేసుకుంటున్నాయనే విషయం వెలుగులోకి వచ్చింది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, పార్క్‌లో జంతువులకు సరఫరా చేసే మాంసం, కూరగాయలు, పండ్లు, ధాన్యాలు తగిన ప్రమాణాలు పాటించకుండానే తీసుకురావడం జరుగుతోంది. కొన్నిసార్లు పాడైన ఆహారాన్ని కూడా జంతువులకు అందిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అధికారులు మాత్రం వీటిని గమనించకుండా, కాంట్రాక్టర్‌తో కుమ్మక్కై కళ్ళు మూస్తున్నట్లు అనేక ఆరోపణలు లేకపోలేదు. జంతువుల ఆరోగ్యం క్షీణించిందని, కొన్ని మూగ జీవులు తరచూ జ్వరం, వాంతులు వంటి సమస్యలు తలెత్తుతున్నాయని సమాచారం. కానీ ఈ అంశాలపై ఎవరూ చర్యలు తీసుకోవడం లేదని ఉద్యోగులు గుసగుసలాడుతున్నారు. జూ పార్క్‌కి వచ్చే పర్యాటకులు కూడా జంతువులు బలహీనంగా, నిస్సత్తువగా కనిపిస్తున్నాయని వ్యాఖ్యానిస్తున్నారు. మూగజీవుల నోట్లో మన్ను వేస్తున్నారా? అని ప్రశ్నిస్తున్న సామాజిక సంస్థలు ఈ వ్యవహారంపై పూర్తి స్థాయి విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నాయి. ఇక మరోవైపు, పార్క్‌లో ఉన్న పలు అధికారులు ఈ కాంట్రాక్టు వ్యవహారంలో లాభాల కోసం ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా భాగస్వాములుగా ఉన్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత కొన్ని నెలలుగా ఆహార సరఫరా టెండర్లలో పారదర్శకత లేదని, నిబంధనలు ఉల్లంఘించారన్న ఆరోపణలపై ఫిర్యాదులు వచ్చినా. పై అధికారులు నిశ్శబ్దంగా ఉన్నారు. మూగజీవుల ప్రాణాలతో ఆటలాడుతున్న ఈ అవకతవకలపై ప్రభుత్వ స్థాయిలో తక్షణ విచారణ జరిపి, దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ పర్యావరణ కార్యకర్తలు, జంతు ప్రేమికులు కోరుతున్నారు. మరిన్ని కథనాలు రేపటి సంచికలో

# అంగన్వాడీ వ్యవస్థను బలోపేతం చేస్తాం

## - ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్ :





శ్రీకాళహస్తిలో 8వ రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమాలు ప్రతిపాదిత ప్రణాళిక ప్రకారం అంగన్వాడీ కేంద్రాల్లో గురువారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. అంగన్వాడీ కేంద్రాల మహిళా సిబ్బందితో కలిసి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, స్థూల కాయం నివారణ, చెక్కర నూనెల వినియోగం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, బాల్య దశ సంరక్షణ, పోషణపై అవగాహన కల్పించారు. పిల్లల పౌష్టికాహార పరిస్థితులపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ, స్థానిక ప్రజలకు తల్లిదండ్రులకు సలహాలు అందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు చిన్నారుల ఆరోగ్యానికి, సరిగా పెరుగడానికి కీలకమైన కేంద్రాలు. వీటిని మరింత బలోపేతం చేస్తూ, పోషణ అవగాహన కార్యక్రమాలను ప్రతీ గ్రామంలో నిర్వహించడం మా ప్రాధాన్యత అని పేర్కొన్నారు.

# నాయుడుపేట రైల్వే స్టేషన్ నేమ్ బోర్డు లేకపోవడంపై దృష్టి పెట్టండి

ప్రజాభూమిప్రతినిధి - నాయుడుపేట రూరల్





తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలో ఉన్నటువంటి రైల్వే స్టేషన్ వద్ద ప్రస్తుతానికి నేమ్ బోర్డు లేకపోవడం తో ప్రయాణికులకు చాలా ఇబ్బందులు పడుతున్నారు. రైల్వే స్టేషన్ పేరు స్పష్టంగా కనిపించకపోవడం వల్ల ప్రయాణికులకు ఇబ్బందులు కలుగుతున్నాయి. ప్రజల సౌకర్యాలు మెరుగుపరచడం కోసం సంబంధిత రైల్వే అధికారులు వెంటనే నేమ్ బోర్డ్ ఏర్పాటు చేయాలని స్థానికులు, ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే నాయుడుపేట రైల్వే స్టేషన్ లో కనీస వసతులను కల్పించాలని రైల్వే శాఖ వీటిపై దృష్టి పెట్టాలని, ప్రయాణికులు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. సూళ్లూరుపేట రైల్వే స్టేషన్ అమృత భారత స్టేషన్ పథకం కింద ఆధునీకరణ పునరుద్ధరణకు లోనైంది ఈ స్టేషన్ను 2025 మే 22న ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్ అధికారికంగా ప్రారంభించారు. స్టేషన్ కొత్త రూపంతో ఆలయాన్ని పోలిన నిర్మాణ శైలి ఆధునిక సౌకర్యాలతో రూపొందించబడింది ప్రయాణికుల కోసం స్టేషన్ బాహ్యంగాను లోపలిదనికి అనుగుణంగాను మెరుగు చేసిన సదుపాయాలు ఉన్నాయి. అదేవిధంగా నాయుడుపేట రైల్వే స్టేషన్ కూడా ఆధునికరించి సుందరంగా తీర్చిదిద్దాలని నాయుడుపేట పట్టణవాసులు ప్రయాణికులు కోరుతున్నారు.

# అంగన్వాడీ వ్యవస్థను బలోపేతం చేస్తాం : ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

ప్రజాభూమిప్రతినిధి - తొట్టంబేడు




శ్రీకాళహస్తిలో తొట్టంబేడు అంగన్వాడీ కేంద్రాల పరిధిలో 8వ రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమాలను ప్రణాళికల ప్రకారం నిర్వహించాలనే కార్యక్రమంలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ లతో కలిసి స్థూలకాయం నివారణ, చెక్కర, నూనెల వినియోగం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను ప్రోత్సహించడం, బాల్య దశ సంరక్షణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు ఐసిడిసి అధికారులు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల పై అవగాహన కల్పించాలి -జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్

- ప్రజలకు తగు జాగ్రత్తలపై అవగాహన కల్పించాలి
- సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలలు, కళాశాలలలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి
- ఎంపిడిఓ లు, మున్సిపల్ కమీషనర్ లు బాధ్యతగా ఉండాలి
- లైన్ డిపార్టుమెంటు అధికారులు క్షేత్ర స్థాయి పర్యటనలో ఉండాలి

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:



జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాటశాలలు, కళాశాలలు, వసతి గృహాలు, పాలిటెక్నిక్, ఐటిఐ కళాశాలలలో పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు పట్ల ముందస్తు జాగ్రత్తలు, నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు ఆర్ డి ఓ లు, మున్సిపల్ కమిషనర్ లు, ఎంపీడీవో లు, ఈ ఓ పి ఆర్ డి లు, పిహెచ్ సి, సిహెచ్ సి, ఏరియా ఆసుపత్రుల సూపెరింటెండెంట్ లు, ఆర్డబ్ల్యూఎస్ ఎ ఈ, డి డి, ఈ ఈ, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ లు, సానిటరీ సెక్రటరీ, వార్డు సెక్రటరీ, పంచాయతీ సెక్రటరీ, వసతి గృహాల వార్డెన్లతో జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గడిచిన సంవత్సరంలో కొన్ని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలోని పిల్లలు వాంతులు, విరోచనాల బారిన పడ్డారని తెలిపారు. ఆ సంఘటనలు దృష్టిలో ఉంచుకొని మళ్ళీ పునరావృతం కాకుండా అన్ని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలలు, ఇంటర్మీడియట్, పాలిటెక్నిక్ పాఠశాలలో పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు పట్ల ముందస్తు జాగ్రత్తలు పాటిస్తూ నివారణకు ప్రజలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. సంబంధిత అధికారులు బాధ్యతగా, మందస్తు జాగ్రత్త లు పాటిస్తూ అందరూ సమన్వయంగా పని చేయాలన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాటశాలలో మరుగుదొడ్లు, నీటి సంపులు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. పాటశాలలోని విద్యార్థులు తరచుగా వ్యాధులకు గురి అవుతుంటే ఉపాధ్యాయులు వెంటనే వారిని గుర్తించి సమీప ఆసుపత్రికి తీసుకు వెళ్ళి చికిత్స అందించాలని తెలిపారు. మధ్యాహ్నం భోజనంలో వారికి సరైన సమయానికి భోజనం అందేలా మరియు విద్యార్థులకు విద్యార్థులకు భోజనానికి ముందు చేతులు పరిశుభ్రంగా ఉంచుకునేలా వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. అలాగే వసతి గృహాలలో పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. వసతి గృహాల సమీపంలో ఏదైనా పెళ్ళిళ్ళు జరిగినా, మిగిలిన భోజనాలు పిల్లలకు అందకుండా చూడాలని, తద్వారా పిల్లలు రోగాల భారిన పడకుండా ఉండే అవకాశం ఉంటుందని తెలిపారు. వసతి గృహాలలో చెత్త పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు సంబంధిత అధికారుల ద్వారా శుభ్రంగా వార్డెన్లు దృష్టి పెట్టాలన్నారు. ప్రతి రెండవ శనివారం హెల్త్ చెక్ అప్ కార్యక్రమాన్ని నిర్వహించాలని తద్వారా పిల్లల యొక్క ఆరోగ్య స్థితిగతి తెలుసుకొనవచ్చని తెలిపారు. ఫస్ట్ ఎయిడ్ బాక్సు ని వార్డెన్లు తమ దగ్గరే ఉంచుకోవాలని తెలిపారు. ఈ విషయం పై సంబందిత సంక్షేమ శాఖ వసతి గృహాల వార్డెన్లు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. మంచినీటి పైపు లైన్లను లీకేజీ లేకుండా ఎప్పటికప్పుడు తగిన చర్యలు చేపట్టాలని, చేతి బోరు, బోర్ వెల్స్ ను ఎప్పటికప్పుడు తనిఖీ చేయడమే కాకుండా నీటి నాణ్యతను కూడా పరిశీలన చేయించాలని తెలిపారు. జిల్లాలో నీటి ద్వారా సంక్రమించే వ్యాధులు నివారించడానికి మరియు నీటిని శుద్ధి చేయడానికి పంచాయతీ సెక్రటరీలు క్లోరినేషన్ చేయాలన్నారు. ఎం పి డి ఓ లు తరచుగా సమీప వసతి గృహాలు, ఆసుపత్రులను తనిఖీ చేసి అక్కడ పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని తెలిపారు. వసతి గృహాలలోని పిల్లలకు బయట తిండి అందకుండా పలు జాగ్రత్తలు ఎంపీడీవోలు తీసుకోవాలన్నారు. జిల్లాలో డయేరియా లేదా మలేరియా వంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక అవగాహన మరియు హెల్త్ క్యాంపులు నిర్వహిస్తూ వ్యాధులు నివారణ దిశగా కృషి చేయాలన్నారు. ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు. గ్రామ మరియు మండలాల్లోని పాటశాలలు, వసతి గృహాలలోని విద్యార్థులకు వాంతులు, విరోచనాలు వంటి కేసులు తరచుగా వస్తుంటే సంబందిత పిహెచ్ సి, సిహెచ్ సి, ఏరియా ఆసుపత్రులలో సూపరింటెండెంట్‌లు వారికి సకాలంలో చికిత్స అందించడంతో పాటు సంబందిత జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి సమాచారాన్ని తెలియజేయాలన్నారు. చికిత్స అందించడంతో పాటు ఇలాంటి కేసులు తరచుగా రావడానికి గల కారణాలను తెలుసుకొని సంబందిత లైన్ డిపార్టుమెంటు అధికారులతో సమన్వయము చేసుకోవాలన్నారు. పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు ప్రభలకుండా ఎంపిడిఓ లు, మున్సిపల్ కమీషనర్ లు బాధ్యతగా ఉండాలన్నారు. సంబందిత లైన్ డిపార్టుమెంటు అధికారులు వారి పరిధిలో క్షేత్ర స్థాయి పర్యటన క్రమం తప్పకుండా ఉండాలి. అప్పుడే జిల్లాలో ఇలాంటి కేసులు పునరావృతం కాకుండా చూడవచ్చని తెలిపారు. రానున్న వర్షాకాలం నేపథ్యంలో జిల్లాలోని అన్ని చెరువులను ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవాలని, రిలీవ్ సెంటర్ లను ముందుగా గుర్తించి పెట్టుకోవాలన్నారు. పాఠశాలు, కళాశాలలో పాత బడిన, పెచ్చులూడే దశలో ఉన్న భవనాలను గుర్తించాలనీ పిల్లలను సురక్షిత భవనంలోకి మార్చేలా మందస్తు జాగ్రత్త చేపట్టాలని తెలిపారు. వర్షాకాలం మొదలైన వెంటనే సంబంధిత మండలాల తాసిల్దారులు డైలీ రిపోర్టులను ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఓ సుశీల దేవి, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి విక్రమ్ కుమార్ రెడ్డి, డి.ఈ ఓ కెవి ఎన్ కుమార్, డిఎంహెచ్ ఓ బాల కృష్ణ నాయక్, అంబేద్కర్ గురుకుల పాటశాల జిల్లా సమన్వయకర్త పద్మజ సంబందిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల పోరాట విజయం

## -మినీ వర్కర్ల అభినందన సభలో సిఐటియు నేతలు

ప్రజాభూమిప్రతినిధి - తిరుపతి




మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా కావడానికి అంగన్వాడీలు చేపట్టిన రాజీలేని పోరాటాలే కారణమని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి వ్యాఖ్యానించారు. వేమన విజ్ఞాన కేంద్రంలో గురువారం నాడు మినీ వర్కర్ల అభినందన సభలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. లక్ష మందికి పైగా ఉన్న అంగన్వాడీల పట్ల గత ప్రభుత్వం అనుసరించిన అమానవీయ విధానాల ఫలితంగా ఎన్నికలలో తగిన మూల్యం చెల్లించుకుందని గుర్తు చేశారు. 42 రోజుల అంగన్వాడీల పోరాటం సందర్భంగా గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విధించిన తీవ్ర నిర్బంధం పెను శాపమై తరువాతి ఎన్నికలలో అధికారానికి దూరం చేసిందని గుర్తు చేశారు. కార్మికులు కష్టజీవులు పట్ల అమానవీయంగా ప్రవర్తించే ఎవరికైనా ఈ దుస్థితి తప్పదని చరిత్రను కందారపు మురళి గుర్తు చేశారు. 16 నెలల కూటమి ప్రభుత్వంలో అంగన్వాడీల సమస్యలు కొన్ని పరిష్కారం అయ్యాయని అందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నామని అన్నారు. ప్రధాన సమస్య వేతనాల పెంపు విషయం ఇంకా నిర్ణయం చేయకపోవడం సమంజసం కాదని కందారపు మురళి అన్నారు. ఎన్నికలకు ముందు అంగన్వాడీలు ఏర్పాటు చేసుకున్న శిబిరాల వద్దకు టిడిపి నేతలు పోటీపడి వచ్చి మద్దతు ప్రకటించారని తాము అధికారంలోకి వస్తే వేతనాలు పెంచుతామని పలుమార్లు ప్రకటించారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అంగన్వాడీలను ఉద్దేశించి కుప్పం, వెంకటగిరి సభలలో అనేక ప్రకటనలు చేశారని తాము అధికారంలోకి వస్తూనే అంగన్వాడీలకు సంతృప్తికరమైన వేతనాలు ఇస్తామని చెప్పిన విషయాన్ని కందారపు మురళి గుర్తు చేశారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ లు అధికారంలోకి వచ్చాక ఒక్కసారి కూడా అంగన్వాడీలను పలకరించటం కానీ వారి సమస్యలపై చర్చించడం కానీ చేయకపోవడం సమంజసమేనా? అని ప్రశ్నించారు. పనిగంటలు పెంచడంలో ఉన్న శ్రద్ధ వేతనాలు పెంచడంలో చంద్రబాబు ప్రభుత్వానికి ఎందుకు లేదని సూటిగా ప్రశ్నించారు. అంగన్వాడీల ప్రధాన డిమాండ్ వేతనాల పెంపుపై ప్రభుత్వం ప్రకటన చేయని పక్షంలో మరో చారిత్రక పోరాటం ఆంధ్ర రాష్ట్రంలో ప్రారంభమవుతుందని ఆ పరిస్థితిని కొని తెచ్చుకోక ముందే చంద్రబాబు ప్రభుత్వం సానుకూలంగా స్పందించి వేతనాలు పెంచాలని కందారపు మురళి డిమాండ్ చేశారు. ఈ విజయోత్సవ సభకు అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పద్మలీల అధ్యక్షత వహించగా జిల్లా ప్రధాన కార్యదర్శి యస్ వాణిశ్రీ, రాజేశ్వరి, ఇంద్రాణి, నిర్మల, నాగభూషణమ్మ, ధనమ్మ, ప్రభావతి, నాగరాజమ్మ, మోహనమ్మ, సౌజన్య తదితరులు ప్రసంగించారు. అంగన్వాడి సిబ్బందికి వేతనాలు పెంచే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే పెద్ద ఎత్తున పోరాటం చేపట్టాలని, రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు పోరాట పద్ధతులను నిర్ణయించుకోవాలని సమావేశం నిర్ణయించింది. ఈ విజయోత్సవ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు సిఐటియు నేతలు ఎస్. పుల్లయ్య, దాసరి జనార్ధన్ టి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొని మద్దతు ప్రకటించడమే కాకుండా విజయాన్ని సాధించిన మిని అంగన్వాడి వర్కర్లను అభినందించారు.

# ఘనంగా మనోహర్ చౌదరి జన్మదిన వేడుకలు..!

## -శుభాకాంక్షలు తెలిపిన కూటమి నేతలు..

ప్రజా భూమి ప్రతినిధి ,చంద్రగిరి:



చంద్రగిరి నియోజకవర్గ పరిధిలో ని, సి. మల్లవరంకు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మనోహర్ చౌదరి జన్మదిన వేడుకలు బుధవారం సాయంత్రం అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. కాలూరు క్రాస్‌లో నిర్వహించిన ఈ వేడుకకు పెద్ద సంఖ్యలో కూటమినాయకులు, కార్యకర్తలు, అభిమానులు మనోహర్ చౌదరి కి పూలమాలలు వేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆయన ఆయన పార్టీకి చేసిన కృషి, ప్రజా సేవలు, నాయకత్వ లక్షణాలను కొనియాడుతూ పలువురు ప్రసంగించారు. తెలుగుదేశం పార్టీకి అంకితభావంతో పనిచేస్తున్న మనోహర్ చౌదరి పార్టీ బలోపేతానికి పునాది వేశారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, యువత, మహిళలు పాల్గొని ఆనందోత్సాహాలతో వేడుకను విజయవంతం చేశారు.

# జిల్లా అత్యవసర సమావేశాన్ని విజయవంతం చేయండి

## -తిరుపతి జిల్లా కో - ఇన్చార్జ్ మంగళపూరి సురేష్ మాదిగ

ప్రజాభూమి ప్రతినిధి - గూడూరు టౌన్



తిరుపతి జిల్లా గూడూరు టౌన్ నందు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి పై జరిగిన దాడిని ఖండిస్తూ 13వ తేది తిరుపతి జిల్లా కలెక్టరేట్ ముందు నిరసన ప్రదర్శన. 17వ తేది మండల కార్యాలయం ముందు జరుగు నిరసన ప్రదర్శనను జయప్రదం చేయడం కోసం తిరుపతి జిల్లా అత్యవసర సమావేశం రేపు అనగా 10/10/2025 సాయంత్రం 4 గంటలకు గూడూరులో జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ తిరుపతి జిల్లా ఇంచార్జ్ వర్ల దేవదాస్ మాదిగ హాజరు కానున్నారు. కావున జిల్లా కో ఇన్చార్జులు మరియు మండల ఇన్చార్జిలు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, ఎంఈఎఫ్ నాయకులు కార్యకర్తలు తప్పని సరిగా ఈ కార్యక్రమానికి హాజరు కావాలని పిలుపునిచ్చారు...

# సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, ధర్మ దేవతతో సమానం

ప్రజాభూమి ప్రతినిధి - కోట

తిరుపతి జిల్లా కోట మండలం, విద్యానగర్ నందు పంటరంగం కళ్యాణ్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ.. భారతదేశ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్ గవాయి పై జరిగిన ఘటన పై తీవ్రంగా ఖండిస్తున్న సమాజ చైతన్య సమితి అధ్యక్షులు డాక్టర్ యు.రామకృష్ణ ఎక్స్.కమిషనర్ ఏ.పీ.కృష్ణ సీనియర్ ఫార్మసీ ఆఫీసర్ అని ఉన్నతమైన న్యాయ వ్యవస్థ పీఠం పై ఉన్న న్యాయమూర్తి పై ఒక న్యాయవాది, విచక్షణ జ్ఞానం లేకుండా న్యాయ దేవతతో సమానమైన జస్టిస్ బి.ఆర్. గవాయి పై తమ బూట్ విసరడం అమానుష్కర్మని వారు తెలియజేశారు. ఇలాంటి న్యాయవాది ఏ న్యాయ వ్యవస్థలో పని చేయకూడదని వానికి కఠినమైన శిక్షలు విధించాలని సమాజ చైతన్య సమితి వారు వెల్లడించారు. నైతిక విలువలు, రాజ్యాంగ విలువలు, ధర్మ వ్యవస్థ విలువలు, తెలియని ఈ న్యాయవాదిని బార్ అసోసియేషన్ నుంచి తొలగించి అతని పై కఠినమైన శిక్షలు విధించాలని, వారు కోరారు. యావత్ భారతదేశం తలదించుకునేలా ప్రవర్తించిన ఈ న్యాయవాది పై ఏ శిక్ష విధించినా తక్కువేనని వారు భావించారు. భారతదేశంలో వైద్య వ్యవస్థ, న్యాయ వ్యవస్థ, విద్య వ్యవస్థ, చాలా విలువలతో కూడిన వ్యవస్థలని, డాక్టర్ రామకృష్ణ తెలియజేశారు. న్యాయస్థాన వ్యవస్థ విలువలు తెలిసి కూడా ఆ న్యాయవాది చేసిన అవమానం భారతదేశ న్యాయ స్థానాలు తలదించుకునేలా ఉన్నదని తెలిపారు. ఇలాంటి న్యాయవాది పై రాజకీయాలకు అతీతంగా కులమతాలకు అతీతంగా ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని వారు తెలియజేశారు. సుప్రీంకోర్టులోనే ఇలా జరిగితే క్రింది స్థాయి కోర్టులలో న్యాయం ఏమి జరుగుతుంది. గ్యారెంటీ ఏమున్నదని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సమాజ చైతన్య సమితి సమావేశంలో డాక్టర్ యు.రామకృష్ణ, టి.కృష్ణ, పంట్రంగం వసంత్, పి కోటేశ్వరరావు, బి.రంగనాథ్, డి ప్రతాప్, ఎన్.ప్రసన్న కుమార్, శ్రీనివాసరావు, పాల్గొన్నారు...



# ప్రజాభూమి

తిరుపతి, చిత్తూరు 11

శుక్రవారం 10, అక్టోబర్ 2025


# కోట్ల భూమి కబ్జా కలకలం

- జాతీయ రహదారి పక్కన కోట్ల రూపాయల ప్రభుత్వ భూమి ఆక్రమణ
- నెలబల్లి గ్రామంలో ప్రభుత్వ పశువుల మేత భూమిపై రెవెన్యూ అధికారులే మౌన సాక్షులా..?
- హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసిన అధికారులు.... బోర్డులు రాత్రికి రాత్రే అదృశ్యం
- వీఆర్వో బదిలీ అని తెలిసిన వెంటనే యంత్రాల దండయాత్ర
- కోట్ల విలువ చేసే భూమిపై జెసిబీలు, డోజర్లు దూసుకెళ్లిన తీరుతో గ్రామస్తుల ఆగ్రహం
- అధికారుల అండతో ఆక్రమణ జరుగుతోందన్న అనుమానాలు
- భూమి ఆక్రమణ వెనుక ముడుపుల మాయాజాలం
- రైల్వే ట్రాక్ అవతల మరో 20 ఎకరాలు ఆక్రమణలో చిక్కుకున్న ప్రభుత్వ భూమి
- హెచ్చరిక బోర్డులు ఎక్కడ?.. జెసిబీలు ఎక్కడినుండి వచ్చాయి..?








ప్రజాభూమిప్రతినిధి – దొరవారిసత్రం

దొరవారిసత్రం మండలంలోని నెలబల్లి గ్రామం రుక్కు డాబా వెనుక వైపు జాతీయ రహదారి పక్కన ఉన్న ప్రభుత్వ పశువుల మేత భూమి (పిఓపి) సర్వే నంబరు 7లో సుమారు 7 ఎకరాల భూమిని కొందరు ప్రభావశీలులు ఆక్రమించి సాగుకు సిద్ధం చేశారు. గతంలో తహసీల్దారు శైలాకుమారి ఆదేశాలతో రెవెన్యూ అధికారులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. కానీ ఇప్పుడు ఆ బోర్డులు కనుమరుగై, అదే భూమిలో యంత్రాలు దూసుకెళ్లాయి.

**వీఆర్వో బదిలీ అని సమాచారం ఆక్రమణకు ప్రారంభం...**

స్థానికుల ప్రకారం, వీఆర్వో రమేష్ బదిలీ అవుతాడు అని సమాచారం తెలియగానే ఆక్రమణదారులు తమ పని మొదలుపెట్టారు. జెసిబీలు, ట్రాక్టర్లు, డోజర్లతో భూమిని చదును చేసి సాగుకు సిద్ధం చేశారు.బోర్డులు తీసిన మరుక్షణం యంత్రాలు వచ్చాయి. ప్రభుత్వ భూమి ఒక్క రోజులోనే మార్చేశారు అని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ముడుపులు ఇచ్చేశాం, మాకు అడ్డు ఎవరు లేరు...**

గ్రామంలో వినిపిస్తున్న గుసగుసల ప్రకారం, ఆక్రమణదారులు తెగ హర్షంగా ముడుపులు ఇచ్చేశాం... ఎవ్వరూ ఆపలేరు అని బహిరంగంగానే మాట్లాడుతున్నారట. జాతీయ రహదారి ఆనుకుని కోట్ల రూపాయల విలువ కలిగిన ప్రభుత్వ భూమి ఇలా నల్లధనానికి బలి అవుతుండటంపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది.

**రైల్వే ట్రాక్ అవతల కూడా ఆక్రమణ వంజా...**

ఇదే కాకుండా రైల్వే ట్రాక్ అవతల వైపు కూడా మరో 20 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించి వరి నాట్లు వేసినట్టు సమాచారం. ఇంత జరుగుతున్నా అధికారులు చూస్తూ చూస్తూ ఉన్నారు. రెవెన్యూ శాఖ మౌనం ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది...

**తహసీల్దారు శైలాకుమారి వివరణ ఇలా**

ఈ వ్యవహారంపై దొరవారిసత్రం తహసీల్దారు శైలాకుమారి వివరణ అడగగా విషయం మా దృష్టికి వచ్చింది. ఇప్పటికే ఆర్ఐ, వీఆర్వోలను పంపించాం. వారి రిపోర్ట్ ఆధారంగా కఠిన చర్యలు తీసుకుంటాం. హెచ్చరిక బోర్డులు తొలగించి సాగు చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం అని తెలిపారు.

**హెచ్చరిక బోర్డులు తీసేసి భూమిని చదును చేశారు కదా?**

దీనికి తహసీల్దారు సమాధానమిస్తూ .అవును, అది సీరియస్ అంశం. దానిపై పూర్తిగా వివరాలు సేకరిస్తున్నాం. నివేదిక రాగానే చట్టపరమైన చర్యలు తీసుకుని, ఆక్రమణదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం అని స్పష్టం చేశారు









**ప్రజల ప్రశ్నలు... అధికారుల మౌనం**

హెచ్చరిక బోర్డులు ఎవరూ తీసేశారు.ఆక్రమణదారులు ఏ ధైర్యంతో యంత్రాలు తెచ్చారు ముడుపులు ఇచ్చేశామని బహిరంగంగా మాట్లాడుతున్న వారిపై ఎందుకు చర్యలు లేవు? ప్రజలు జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, సూళ్లూరుపేట ఆర్డీవో తక్షణం జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు ఇలా నిశ్శబ్దంగా చూస్తే రేపు ప్రతి ఎకరం దోచేస్తారు. ఇప్పుడే చర్యలు తీసుకోకపోతే రెవెన్యూ శాఖ విశ్వాసం ప్రజల్లో పూర్తిగా కూలిపోతుంది. ప్రజలు అంటున్నారు.

## జనసేన నాయకులు తీసుకువెళ్లిన గిరిజనుల సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే

### - గిరిజన సమస్యలు వెలుగులోకి తెచ్చి నందుకు అభినందించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



ప్రజాభూమిప్రతినిధి– తొట్టంబేడు

గిరిజనుల అభివృద్ధి కొరకు కూటమి ప్రభుత్వం అనే లక్ష్య సాధన దిశగా జనసేన నాయకులు గిరిజన కాలనీల లో పర్యటనలో భాగంగా తొట్టంబేడు మండలం పొయ్య పంచాయతీలోని ఎస్టీ కాలనీలో సందర్శించినప్పుడు అక్కడ ఉన్న గిరిజనులు చెప్పినటువంటి సమస్యలు పై గురువారం జనసేన నాయకులు ఎమ్మెల్యేను కలిసారు.సదరు సమస్యలను చూసి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి స్పందించి, వెంటనే అధికారులుతో మాట్లాడడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వయంగా నేను కూడా గిరిజన కాలనీ మొత్తాన్ని పరిశీలించి అక్కడికక్కడే వాళ్ల సమస్య పరిష్కరిస్తాను అని తెలిపారు. అక్కడ ఉన్న పిల్లలు అందరిని కూడా బడివైపు వెళ్లే దిశగా నేను కృషి చేస్తాను అని ఎమ్మెల్యే హమి ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జనసేన నాయకులును ఉద్దేశించి మీలాంటి జనసేన యువత ఇటువంటి సమస్యలు గుర్తించి తీసుకురావడం చాలా గొప్ప విషయం అని అభినందించారు. ఎక్కడ ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకొని రండి ఏ సమయం అయినా పర్వాలేదు నా లక్ష్యం సమస్యలను పరిష్కరించడమే అని భరోసా ఇచ్చారు.ఎమ్మెల్యే తో పాటు జనసేన నాయకులు పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, తేజ, గ్రంథం శీను, ఆరిఫ్, నక్క ప్రసాద్, లక్ష్మణ్, నవీన్, దినేష్, ప్రదీప్ కుమార్, నాగరాజు, చందు,

## ఏపీ ప్రధాన కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**సచివాలయంంలోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలపైన సమీక్షా సమావేశం నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్**

ప్రజాభూమిబ్యూరో – తిరుపతి

ఏపీ సచివాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి గురువారం సాయంత్రం సానుకూల ప్రజా దృక్పథం,ఏజెంట్ స్పేస్ కోసం డాక్యుమెంట్ అప్‌లోడ్, సీజనల్ వ్యాధులు,డ్రగ్స్ పంపిణీ, ఆసుపత్రులలో పారిశుధ్యం, ఆసుపత్రులలో రోగ నిర్ధారణ సేవలు, ప్రధాన మంత్రి ఆదర్శ్ గ్రామ యోజన (పిఎమ్ఎజివై) పురోగతి,ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ రిలీఫ్ మొత్తం చెల్లింపుపై సమీక్ష,ఎస్సి కార్పొరేషన్ కొనుగోలు చేసిన వాహనాన్ని తొలగించడం, పెన్షన్ల పునః మూల్యాంకనం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ సమీక్ష నిర్వహించగా తిరుపతి జిల్లా నుండి జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తో కలసి జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి విక్రమ్ కుమార్ రెడ్డి, డి ఏం అండ్ హెచ్ ఓ బాలకృష్ణ నాయక్, డి సి హెచ్ ఎస్ ఆనందమూర్తి, పౌర సరఫరాల శాఖ అధికారి రాజు, డిఆర్డిఏ పిడి శోభన్ బాబు, ఏ.పి ఎస్.పి డి.సి.ఎల్ అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ మూలస్థాన ఎల్లమ్మ తల్లి కి 7,49,000/-ఆదాయం..!



ప్రజా భూమి ప్రతినిధి ,చంద్రగిరి!

చంద్రగిరి గ్రామ దేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ దేవస్థానం నందు బుధవారం హుండీ ద్వారా వచ్చిన ఆదాయమును లెక్కించగా రూ"7,49,398/- లువచ్చిందని ఆలయ కార్యనిర్వాహణాధికారి కే. మమత తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూశ్రీ మూలస్థాన ఎల్లమ్మ తల్లి దేవస్థానము నందు గత 85 రోజులుగాభక్తులు హుండీ సమర్పించిన కానుకలనుఆలయ చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో దేవాదాయ శాఖ తనిఖీదారు పి. వణిరాజా శయాన సమక్షంలోపరకామణి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా హుండీ ద్వారా రూ"7,49,398/–లు వచ్చినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు మొగిలి గోపాలరెడ్డి ,భారతి, పాపమ్మ ,మునిరత్నమ్మ ,ఆలయ సిబ్బంది,గ్రామీణ బ్యాంకు సిబ్బంది,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారని ఆలయ కార్యనిర్వహణాధికారి కే. మమత తెలిపారు.

## డ్రైవర్ మృతి చెందడంతో సంతాపం



ప్రజాభూమి ప్రతినిధి – రాపూరు

మండలం పరిధిలో నే ఏపూరు గ్రామంకు చెందిన లెక్కల ఈశ్వర్ రెడ్డి అనారోగ్యం కారణంగా చికిత్స నిమిత్తం నెల్లూరు హాస్పిటల్‌కి వెళ్ళగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందడంతో రాపూరు కార్ స్టాండ్‌లో యూనియన్ డ్రైవర్లు చిత్రపటానికి పూల మాలలు వేసి సంతాపం తెలియజేశారు.

## ఘనంగా పాపకన్ను రాజశేఖరరెడ్డి ప్రథమ వర్ధంతి



ప్రజాభూమి ప్రతినిధి – రాపూరు

మండలం పరిధిలో నే వేపినాపి గ్రామం నందు పాపకన్ను రాజశేఖరరెడ్డి ప్రథమ వర్ధంతి ని గురువారం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో మాజీ పార్లమెంట్ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి,ఎమ్మెల్సీ మేరీగా మురళీధర్,పాపకన్ను మధుసూదన్ రెడ్డి,పాపకన్ను దయాకర్ రెడ్డి, పాపకన్ను వేణుగోపాల్ రెడ్డి, మరియు పాపకన్ను కుటుంబ సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని మాజీ సమితి అధ్యక్షుడు పాపకన్ను రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించారు.

## సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం

### రాజకీయ పార్టీలు, వర్గాల మధ్య విభేదాలు రెచ్చగొట్టే విధంగా పోస్టింగ్స్

### 15 రోజుల రిమాండ్ విధించిన కోర్టు

ప్రజా భూమి ప్రతినిధి – తిరుపతి నేర విభాగం

ప్రభుత్వ పని తీరు పై మరియు ప్రభుత్వ ప్రముఖ నాయకుల పై అసత్య మరియు దూషణాత్మక సమాచారాన్ని సోషల్ మీడియా ట్విట్టర్ వేదికగా ప్రచారం చేస్తున్న వ్యక్తిని తిరుపతి పోలీసులు అరెస్ట్ చేశారు. తిరుపతి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు ఎదుట హాజరు పరచగా న్యాయమూర్తి 15 రోజుల రిమాండ్ విధించారు. కదిరి టౌన్ మరియు మండలం, సత్య సాయి జిల్లాకు చెందిన కౌలేపల్లి అంజాద్ ఖాన్ వృత్తి వ్యాపారం. సదరు వ్యక్తి సత్య సాయి జిల్లాలోని కదిరి నియోజకవర్గానికి చెందినవాడు. సోషల్ మీడియాలో ఫేక్ ప్రొఫైళ్ళను సృష్టించి వాటి ద్వారా ఇతర రాజకీయ పార్టీలు వర్గాల మధ్య విభేదాలు రెచ్చగొట్టే విధంగా ప్రముఖ నాయకుల గౌరవం దెబ్బతీయడమే కాకుండా వారి మనోభావాలు దెబ్బతీసే విధంగా పోస్టులు చేస్తున్నాడు. అందులో భాగంగా తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బి.ఆర్. నాయుడు, తెలుగుదేశం పార్టీ మంత్రి నారా లోకేష్, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కుటుంబ సభ్యులు గురించి కూడా అసత్య ప్రచారం జరిపినట్లు దర్యాప్తులో తేలింది. ఈ అంశాల పై అందిన ఫిర్యాదుల మేరకు తిరుపతి వెస్ట్ పోలీస్ స్టేషన్‌లో పలు కేసులు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా ముద్దాయిని కదిరి సబ్ జైలు నుండి పిటి వారెంట్ ద్వారా తీసుకుని వచ్చి 9వ తరికన తిరుపతి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు ఎదుట హాజరు పరచగా న్యాయమూర్తి 15 రోజుల రిమాండ్ విధించారు...

## బాలుకు లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు



ప్రజాభూమి ప్రతినిధి – తొట్టంబేడు

తిరుపతి జిల్లా తొట్టంబేడు మండలంలో దిగువ సాంబయ్య పాళెం ఫౌండేషన్ స్కూల్ లో పని చేస్తున్న ఉపాధ్యాయులు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కయ్యూరు. బాల సుబ్రహ్మణ్యం జీవిత సాఫల్య పురస్కారం కు ఎంపికయ్యారు. విద్య, కళలు, సాహిత్యం మొదలగు రంగాల్లో అందిస్తున్న విశిష్ట సేవలకు గాను ఈ అవార్డుకి ఎంపిక చేసినట్టు వే.ఫౌండేషన్ అధ్యక్షుడు పైడి.అంకయ్య సమాచారం అందించారు. ఈ నెల 12వ తేది తిరుపతి మహతి కళాక్షేత్రంలో జరిగే వే.ఫౌండేషన్ 12 వార్షికోత్సవం సందర్భంగా ఆయన కు లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డు ఇవ్వనున్నారు...

## తిరుపతి తుడా గౌరవాన్ని గ్లోబల్ స్థాయికి చేర్చిన దివాకర్ రెడ్డి

### తుడా అభివృద్ధి ప్రాజెక్టులకు అంతర్జాతీయ ఒప్పందం

### తుడా చరిత్రలో నూతన అధ్యాయానికి నాంది




ప్రజాభూమిప్రతినిధి – తిరుపతినగరం

తిరుపతి తుడా పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్ ప్రణాళికలు, అంతర్జాతీయ నిధుల సమీకరణ చర్యలు ఇప్పుడు ప్రపంచ వేదికపై ప్రతిధ్వనించాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా తిరుపతి తుడాను గ్లోబల్ మాప్‌పై నిలబెట్టిన నాయకులు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, తుడా చైర్మన్, టిటిడి బోర్డు ఎక్స్అఫిషియో సభ్యులు డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి. భారత రాజధాని న్యూ ఢిల్లీలో జరిగిన అరిసె సిటీస్ ఫోరం 2025 లో స్పీకర్‌గా పాల్గొని ప్రపంచ దేశాల ప్రతినిధులు, కమిషనర్లు, గ్లోబల్ సంస్థల అధికారుల ముందుకు తుడా అభివృద్ధి ప్రణాళికలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా తుడా అభివృద్ధి ప్రాజెక్టులకు ఫైనాన్స్ టెక్నికల్ సపోర్ట్ కోసం గ్లోబల్ ప్రతినిధులతో ఒప్పందం కుదుర్చుకున్నారు. ప్రపంచ స్థాయిలో ఇలాంటి ఒప్పందం కుదుర్చుకున్న ఏకైక నాయకుడిగా చరిత్రలో నిలిచారు. తిరుపతి తుడా పరిధిలో ఉన్న తొమ్మిది నియోజకవర్గాల అభివృద్ధికి గ్లోబల్ సంస్థల సహకారం లభించనుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తిరుపతి తుడాకు ఇది అరుదైన గౌరవమని ప్రముఖులు అభినందించారు. ప్రజలతో మమేకమై, పేదల జీవితాల్లో వెలుగులు నింపిన సేవామూర్తి, ఆరోగ్య ప్రదాత, దివ్యచేతన కలిగిన నాయకుడు డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డికు శ్రీవారి ఆశీస్సులు ఎల్లవేళలా లభించాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

## ప్రతి కుటుంబానికి ఆరోగ్య భద్రత కల్పిద్దాం


### - పి హెచ్ సి సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బాలు

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ :

ప్రతి కుటుంబానికి ఆరోగ్య భద్రత కల్పిద్దామని శ్రీరామ్ నగర్ కాలనీ యు పి హెచ్ సి సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బాలు అన్నారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ 2.0 తగ్గించిన సందర్భంగా పట్టణంలోని శ్రీరామ్ నగర్ కాలనీ యు పి హెచ్ సి సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బాలు సిబ్బందితో కలిసి అవగాహన ర్యాలీ గురువారం నిర్వహించారు. జీఎస్టీ సవరణలతో ఆరోగ్యానికి సంబంధించిన మెడిసిన్స్, మెడికల్ కిట్లు ధరలు తగ్గించి ప్రజలందరి ఆరోగ్య భద్రత కల్పించడం కోసం కృషిచేసిన భారత ప్రధాని నరేంద్ర మోడీ, ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి బీమా, ఆరోగ్యానికి సంబంధించి ఆపరేషన్ కిట్లను, తదితర వస్తువులను తగ్గించడంతో ఆపరేషన్ ఖర్చులు కూడా తగ్గుతాయని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## దేవస్థానం ధర్మకర్త మండలి సభ్యురాలు కోలా విశాలాక్షికి ఘన సన్మానం



ప్రజాభూమి ప్రతినిధి – తొట్టంబేడు

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి ధర్మకండలి సభ్యులుగా నియమితులైన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ కోలా.వైశాలికి బిజెపి తొట్టంబేడు మండల అధ్యక్షులు ఎమ్.కృష్ణయ్య ఆధ్వర్యంలో ఘన సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కొండేటి.గోపాల్, జిల్లా ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రహ్మణ్యం రెడ్డి, సీనియర్లు కూనాటి.నాగరాజు, మండల అధ్యక్షులు భగీర్తి.వెంకటేష్, మండల ఉపాధ్యక్షులు కందాటి మునిరాజా, రాజనాల, పాపయ్య, చొక్కాని.రవిచంద్ర, ఢిల్లీ.బాబు, పుచ్చకాయల.రమేష్ యాదవ్, కిషోర్ రెడ్డి, సజ్జా.హరీష్, కుమార్, బిందు.రాయల్, అనిల్ తదితరులు పాల్గొన్నారు...

# ప్రజాభూమి

## తూర్పుగోదావరి 12

**శుక్రవారం , 10 అక్టోబర్, 2025**


## ఏరియా ఆసుపత్రిలో గర్భిణీలకు పాలు,రొట్టె పంపిణీ.

ప్రజాభూమి ,రామచంద్రపురం.



రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిలో శ్రీ పోలిశెట్టి లక్ష్మిసుబ్బారావు మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు,జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీపోలిశెట్టి చంద్రశేఖర్ ,సూచన మేరకు గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పాలు ,రొట్టెలు పంపిణీ చేశారు. ఈమేరకు గురువారం రామచంద్రపురం ఏరియా హాస్పిటల్లోపట్టణ జనసేన నాయకుల పర్యవేక్షణలో, ప్రతి నెల 9వ తేదీన పంపిణీ చేసే విధంగా పాలు,రొట్టెలు,యధావిధిగా గురువారం గర్భిణీస్త్రీలకు, బాలింతలు తోపాటు,పలువురు ఇతర రోగులకు సైతం అందించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజు, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్,పట్టణ జనసేన కౌన్సిలర్ అంకం శ్రీనివాస్, పెదబాబు, వెల్ల సురేష్, పలువురు జనసేన శ్రేణులు పాల్గొన్నారు

## అట్టహాసంగా ప్రారంభమైన మండల స్థాయి క్రీడా పోటీలు





ప్రజాభూమి,కాజులూరు.


స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కాజులూరు మండల స్థాయి బాలుర క్రీడా పోటీల ఎంపికలు గొల్లపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్లో అట్టహాసంగా ప్రారంభమైయ్యాయి. ఈపోటిలను ఎంపిడివో జె. రాంబాబు ప్రారంభించారు. కాజులూరు మండల పరిధిలోగల అన్నీ ఉన్నత పాఠశాలల నుండి సుమారు 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. విజేతలు త్వరలో కాకినాడలో జరిగే డివిజన్ స్థాయి పోటీలలో పాల్గొంటారని మండల స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ జి సునీల్ కుమార్ ఈసందర్భంగా తెలిపారు. ఈసందర్భంగా గొల్ల పాలెం గ్రామానికి చెందిన వడ్డి శ్రీను 5 వేల రూపాయల స్పోర్ట్స్ కిట్ క్రీడాకారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్కూల్ అభివృద్ధికి సహకారం అందిస్తున్న దాతలను ఎంపిడివో రాంబాబు చేతులు మీదుగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో ఎంఇవో2 జాన్ , గ్రామ సర్పంచ్ ప్రసన్న మౌనిక, హెచ్ ఎం సుశీలా మణి , సొసైటీ చైర్మన్ అంగర కృష్ణ ,స్కూల్ చైర్మన్ శివ శంకర్,రామారెడ్డి , అంగర శ్రీను తోట కృష్ణ , నక్క శ్రీను ,దీవెన మెడికల్స్ వెంకన్న బాబు , సోమలమ్మ ,మాజీ సర్పంచ్ %ూ% బాబురావు ,పలివెల రాజు, అత్తిలి వెంకట రమణ,చిన్నా డాక్టర్ , సెక్రటరీ రవి ప్రసాద్, మండల పీడీ లు తదితరులు ఈ క్రీడా పోటీల్లో పాల్గొన్నారు

## జీఎస్టీపై ఈతకోట గ్రామంలో అవగాహనా సదస్సును నిర్వహించిన అధికారులు

ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.



రావులపాలెం - ఇటీవల కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన జీఎస్టీ 2.0 గురించి మండలం పరిధిలోని ఈతకోట గ్రామంలోని విలేజ్ హెల్త్ క్లినిక్ గ్రామీణ ఆరోగ్య కేంద్ర వద్ద గురువారం గ్రామ పంచాయతీ కార్యదర్శి మాడుగుల సుందర రామలక్ష్మణశర్మ అధ్యక్షతనతో నూతన జీఎస్టీపై అవగాహనా సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎమ్ శ్రీనివాసరావు. ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి శర్మ మాట్లాడుతూ కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు నూతన జీఎస్టీలో అనేక వస్తులపై జీఎస్టీని తగ్గించి అమల్లోకి తీసుకోచ్చాయన్నారు. తగ్గిన జీఎస్టీ వివరాలను ప్రజలకు తెలియపరచి జీఎస్టీ 2.0తో ఎంతో ప్రయోజనం చేకూరనుందని ప్రజలకు వాటిపై అవగాహనా కల్పించి వినియోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా బీజేపీ కొత్తపేట అసెంబ్లీ కో కన్వీనర్ గంద్రోతు వీరగోవిందరావు మాట్లాడుతూ దేశ ప్రజలపై ఆర్థిక భారాన్ని తగ్గిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. ఆర్థికశాఖ మంత్రి నిర్మల సీతారామన్ జీఎస్టీని నాలుగు స్లాబులను సవరించి రెండు స్లాబులకు పరిమితం చేయడం ఎంతో ముఖ్యమైన నిర్ణయమన్నారు. ఈ సంస్కరణల వల్ల ప్రజలకు అవసరమైన వస్తు సేవలు తక్కువ ధరలకు అందుబాటులోకి రావడం ప్రధాన విజయంగా నిలుస్తుందన్నారు. ప్రజలకు ప్రధాని మోదీ కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని ఆయన వివరించారు. పేదల సంక్షేమం వ్యవసాయం వ్యాపారం సాధారణ వినియోగదారులకు ఆర్థిక ఉపశమనం కలుగుతుందన్నారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న సేవలు గురించి తెలియజేశారు. కేంద్రంలోను, రాష్టంలోను ఎన్డియే ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం, ప్రజల భారాన్ని తగ్గించే దిశగా ముందుకు సాగుతున్నాయన్నారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల కోసం పనిచేస్తున్నాయని తగ్గిన జీఎస్టీపై ప్రజలకు తెలిసేలా దుకాణాల షాపుల వద్ద బోర్డులను ఏర్పాటు చేయించి పూర్తి స్థాయిలో ప్రజలకు ఈ విధానం చేరువయ్యేలా అధికారులందరు కృషి చేయాలన్నారు. మనమంతా స్వదేశీ వస్తువులనే ప్రోత్సహించి కొనుగోలు చెయ్యాలన్నారు. వైద్యురాలు ఎమ్ఎల్ హెచ్.పి. సుభాషిణి వైద్య ఆరోగ్య సేవలు, మందుల గురించి తగ్గింపు జీఎస్టీపై మాట్లాడారు. అనంతరం నిచ్చినకోళ్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతీష్టాతామ్మకంగా తీసుకొచ్చిన జీఎస్టీలో భీమాపై జీఎస్టీ పూర్తిగా మినహాయింపు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సెక్రటరీ గుత్తుల అమృతవర్షిణి, వెల్ఫేర్ అసిస్టెంట్లు పడాల రాము, ఎస్. సుచిత, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రెడ్డి దీలీప్, గ్రామ మహిళా పోలీస్ ఉమెన్ చైల్డ్ వెల్ఫేర్ అసిస్టెంట్ బేబీ, ఎఎన్ఎమ్ ఎమ్ ఇందిర ప్రియదర్శని, ఎమ్ మౌనిక, పి. లావణ్య, హెల్త్ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఏరియా ఆసుపత్రిలో బాణాసంచా మృతదేహాల పరిశీలన

### ఎనిమిదికి చేరుకున్న మృతుల సంఖ్య

### మృతుల కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటాం

### రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

ప్రజా భూమి,రామచంద్రపురం.



డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాయవరం శ్రీ లక్ష్మి గణపతి బాణాసంచా కేంద్రంలో జరిగిన అగ్ని ప్రమాదంలో మృతి చెందిన పార్థివ దేహాలను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ గురువారం రామచంద్రపురంలోని ఏరియా ఆసుపత్రిలో పరిశీలించారు. బాణా సంచా పేలుడు ఘటనలో మృతుల సంఖ్య ఎనిమిదికి చేరు పోవడం పట్ల మంత్రి సుభాష్ విచారం వ్యక్తం చేశారు. అక్కడ ఉన్న మృతుల కుటుంబ సభ్యులతో మాట్లాడి ఓదార్చారు. ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్, పోలీస్ అధికారులను ఆదేశించారు. అనంతరం మంత్రి సుభాష్ మీడియాతో మాట్లాడుతూ బాణాసంచా కేంద్రం వద్ద శాంపిల్స్ సేకరించి విజయవాడ ఫోరెన్సిక్ ల్యాబ్ కు తరలించామన్నారు. బాణాసంచా తయారీకి సంబందించిన అన్ని జాగ్రత్తలు తీసుకున్నప్పటికి ఈ ప్రమాదం జరగడం, ఈ ప్రమాదం లో యజమానితో సహా ఎనిమిది మంది మృతి చెందడం దురదృష్టకరమని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు.



## రామచంద్రపురంలో జీఎస్టీ సూపర్ సేవింగ్ పై అవగాహన ర్యాలీ.

ప్రజాభూమి,రామచంద్రపురం





రామచంద్రపురం పట్టణంలో అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు సూపర్ జి.ఎస్.టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ బి.వి.వి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈమేరకు గురువారం జిల్లా వ్యాప్తంగా ప్రతి ప్రాథమిక, అర్బన్ ఆరోగ్య కేంద్రంలో నందు, విలేజ్ హెల్త్ క్లినిక్ నందు, ప్రైవేట్ హాస్పిటల్ నందు జిల్లా వ్యాప్తంగా 412 జి ఎస్ టి సూపర్ సేవింగ్స్ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. మందులు, వైద్య పరికరాలపై జిఎస్.టి రేటు తగ్గించడం వలన ప్రజలకు కొంత మేర సోమ్ములు ఆదా అవుతుందని, ఆరోగ్య సంరక్షణ మరింత సులభంగా ఉంటుందని , 33 రకాల లైఫ్ సేవింగ్ మందులు గతంలో 12% జి ఎస్ టి ఉండేదని , ప్రస్తుతం జి ఎస్ టి జీరో చేశారని, ఇతర మందులు మరియు వైద్య పరికరాలు, కళ్ళజోళ్ళు, కాంటాక్ట్ లెన్స్, మొదలగు వాటిపై గతంలో 12% జి ఎస్ టీ ఉండేదని ఇప్పుడు 5% తగ్గించారని తెలిపారు. వ్యక్తిగత ఆరోగ్య భీమా గతంలో 18% జి ఎస్ టి ఉండేదని ప్రస్తుతం ఆరోగ్య భీమా కు జి ఎస్ టి తీసివేశారని అందువల్ల తక్కువ అమౌంట్ తో ఆరోగ్య భీమా పొందవచ్చునని తెలిపారు. ప్రభుత్వం కల్పించిన ఈ జి ఎస్ టి తగ్గింపులను ఉపయోగించుకుని ప్రజలు ఆరోగ్య సంరక్షణ పొందాలని తెలిపారు. తదుపరి మోడరన్ వీధి వరకు ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో జిల్లా స్టాటిస్టికల్ ఆఫీసర్ వీరబాబు ,, డాక్టర్ డి హేమ సుధీర్, డివిజనల్ సూపర్వైజర్ జి కమల్ శేషు, సూపర్వైజర్ బి మరియమ్మ మరియు మెడికల్ షాప్ యజమానులు, ఇన్సూరెన్స్ కంపెనీ వారు, ఆరోగ్య సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు. అలాగే సూపర్ జీఎస్ టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో రామచంద్రపురం నందు జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ బి వి వి సత్యనారాయణ , జిల్లా స్టాటిస్టికల్ ఆఫీసర్ వీరబాబు అవగాహన సదస్సు, ర్యాలీలో పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా వాడపల్లి బ్రహ్మోత్సవాలు

**భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు.- కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.**

ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.



ఆత్రేయపురం - కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి 13వ వార్షిక బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలియజేశారు. విశేష సంఖ్యలో



తరలివచ్చే భక్తజనానికి స్వామివారి దర్శనం సులభతరంగా ఉండేలా ప్రజా ప్రతినిధులు, అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్నారని ఆయన తెలిపారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా శానిటేషన్ సవ్యంగా జరిగేలా, తాగునీరు, అన్న ప్రసాదం అందరికీ అందే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. కళ్ళు మిరిమిట్లు గొలిపేలా బ్రహ్మాండమైన లైటింగ్ ఏర్పాట్లు జరిగాయన్నారు. స్వామి వారి ఆలయాన్ని వివిధ రకాల పుష్పాలతో అలంకరించడం జరిగిందన్నారు. అనేక రకాల సాంస్కృతిక కార్యక్రమాలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరగనున్నాయని తెలిపారు. గత సంవత్సరం కంటే విశేష సంఖ్యలో ఈ సంవత్సరం భక్తులు తరలి రానున్నారని ఆయన వ్యాఖ్యానించారు. స్త్రీ శక్తి పథకంలో భాగంగా మహిళలు ఉచిత బస్సు పథకాన్ని వినియోగించుకుంటూ అశేష సంఖ్యలో తరలివస్తారని తెలిపారు. కొత్తపేట నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుంచి ఉచిత బస్సులు ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతిరోజు సాయంత్రం ఐదు గంటలకు గ్రామాల్లో బస్సులు బయలుదేరి వాడపల్లి తరలి వస్తాయన్నారు. తిరిగి రాత్రి 8 గంటలకు ఈ బస్సులు వాడపల్లి నుంచి బయలుదేరుతాయని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. తిరుమలలో ఏ విధంగా అయితే బ్రహ్మోత్సవాలు వాహన సేవలు నిర్వహిస్తారో అదేవిధంగా వాడపల్లిలో సైతం వాహన సేవలు బ్రహ్మోత్సవాల్లో నిర్వహించనున్నారని అక్కడికి వెళ్లి దర్శించుకోలేని వారంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కొత్తపేట నియోజకవర్గంలోని భక్తులు ప్రజలు వాడపల్లి తరలివచ్చి స్వామివారిని దర్శించుకోవాలని కోరారు. ఎక్కడెక్కడ నుంచో తరలివచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## పెద్దేవం గ్రామంలో గేదెల ఆకస్మిక మరణాలపై పరిశీలన నివారణ చర్యలు ప్రారంభం : కలెక్టర్ కీర్తి చేకూరి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



తూర్పు గోదావరి జిల్లా తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామంలో గేదెల ఆకస్మిక మరణాల ఘటనపై జిల్లా యంత్రాంగం సమగ్ర పరిశీలన చేపట్టినట్లు , పశు సంవర్ధక శాఖ నిపుణుల బృందాలు గ్రామంలో స్థల పరిశీలన నిర్వహించి, నమూనాలను సేకరించి ప్రయోగశాలల పరిశీలనకు పంపినట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రాథమిక నివేదికల ప్రకారం, పరాన్నజీవి వ్యాధులు మరియు వైరల్ ఇన్ఫెక్షన్‌ల సమ్మేళనమే ప్రధాన కారణంగా గుర్తించబడిందని, బాధిత పశువులకు అవసరమైన వైద్య సహాయం, డీవార్మింగ్ మరియు కీటక నియంత్రణ చర్యలు తక్షణమే ప్రారంభించబడినట్లు ఆమె తెలిపారు. గ్రామంలోని పశువులందరికీ ఉచిత వైద్యం, సలహాలు అందించేందుకు మొబైల్ వెటర్నరీ టీమ్‌లను పంపినట్లు పేర్కొన్నారు. జిల్లాలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు పశు సంవర్ధక శాఖ పర్యవేక్షణను బలోపేతం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. రైతులు తమ పశువుల్లో ఏవైనా అనారోగ్య లక్షణాలు గమనించిన వెంటనే సమీప వెటర్నరీ వైద్యుడు లేదా గ్రామ సచివాలయ సిబ్బందికి సమాచారం ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. జిల్లా యంత్రాంగం పశువుల ఆరోగ్య రక్షణ, రైతుల ఆర్థిక భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ ప్రభుత్వానికి తగిన సిఫారసులు పంపిందని కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. పశువుల పెంపకం దారులు చెరువులు, బురద ప్రాంతాల్లో పశువులను మేపవద్దని, గొర్రెలు%-% మేకలతో కలిపి మేపకుండా జాగ్రత్తలు పాటించాలని జిల్లా పశు సంవర్ధక అధికారి టి. శ్రీనివాస్ రైతులకు సూచించారు. డీవార్మింగ్, టీకాలు, కీటక నియంత్రణ కార్యక్రమాలను నిరంతరంగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. రైతాంగం జిల్లా యంత్రాంగానికి సహకారం అందించాలని, పశువుల ఆరోగ్య సంరక్షణ సంబంధించి సూచనలు పాటించాలని విజ్ఞప్తి చేసారు.

## పేర్రాజు పంతులు కళాశాలలో జిఎస్టీపై సెమినార్



ప్రజాభూమి,రామచంద్రపురం.

కృతి వెంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామచంద్రపురం నందు జిఎస్టీ 2.0 ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.హెచ్. రామకృష్ణ ఆధ్వర్యంలో జీఎస్టీ వల్ల వచ్చే ఆర్థిక సంస్కరణలు ప్రయోజనాలు విద్యార్థులకు వివరించారు. గురువారం పరిశ్రమ ,వ్యాపారం, సూక్ష్మ మరియు చిన్న తరహా పరిశ్రమలు నూతన ఆవిష్కరణలు సంస్థలు మరియు ఉద్యోగితులపై నూతన జీఎస్టీ 2.0 ప్రభావం అనే అంశం మీద సెమినార్ నిర్వహించారు. ప్రముఖ టాక్స్ కన్సల్టెంట్ కాకినాడ బి.ఎస్. సీతాపతి విద్యార్థులను ఉద్దేశించి, జీఎస్టీ ప్రారంభానికి ముందు, ప్రారంభించిన తర్వాత ప్రస్తుతం వచ్చిన నూతన సంస్కరణలు విద్యార్థులకు సవివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఎకనామిక్స్ అధ్యాపకులు బి.రవికుమార్, కామర్స్ అధ్యాపకులు ఆర్.వెంకటేశ్వర్లు ,జి.ఎస్. దుర్గారావు, జే.రాజేష్ ,హిందీ విభాగాధిపతి డాక్టర్ ఎన్వి. రమణ పాల్గొన్నారు. అధ్యా పకులు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎస్పీ రాహుల్ మీనా ఐపీఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.



కొత్తపేట - డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాకు నూతన జిల్లా పోలీసు అధికారి (ఎస్పీ)గా బాధ్యతలు స్వీకరించిన రాహుల్ మీనా ని గురువారం అమలాపురం జిల్లా ప్రధాన పోలీసు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన కొత్తపేట నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సాలువాతో సత్కరించి, మొక్కను అందజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొత్తపేట నియోజకవర్గంలో శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజా సేవా కార్యక్రమాల బలోపేతం, అభివృద్ధి కార్యక్రమాల వేగవంతం వంటి అంశాలపై ఇరువురూ సానుకూలంగా చర్చించినట్లు సమాచారం. జిల్లాలో ప్రజల సహకారంతో శాంతి, అభివృద్ధి కలసి ముందుకు సాగాలని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆకాంక్షించారు.

## బాల్య వివాహాలపై లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు




ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.

రావులపాలెం - డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం. రావులపాలెం మండల కేంద్రమైన రావులపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ ఎస్ వి సూర్యనారాయణ రెడ్డి అధ్యక్షతన కొత్తపేట కోర్టు వారి ఆధ్వర్యంలో మండల లీగల్ సర్వీస్ కమిటీ వారు బాల్య వివాహాల పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలు, బాల్య వివాహాలు చేసుకునే, చేసే వారికి పడే శిక్షలు గురించి బాల్య వివాహాలు జరిగిన బాలికలకు ఉండే రక్షణ చట్టాల గురించి బాల్యవివాహాలు చేసుకునే యువత బంగారు భవిష్యత్తు పాడు చేసుకుంటున్నారని, లీగల్ అడ్వకేట్స్ వివరించారు. ఈ సభలో పాల్గొన్న అడ్వకేట్లు కాకర రాజారావు, అల్లూరు భాస్కరరావు, డి. బాల ప్రతాప్, వై .ఆదినారాయణ కాలేజీ సీనియర్ అధ్యాపకులు జీ.వి. వెంకట రమణ, జాషువ, పి.ఎల్.వి, నక్క కృష్ణ, సామాజిక కార్యకర్త, రావులపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## జిఎస్టి పై ఆసుపత్రి నందు అవగాహన సదస్సు

ప్రజా భూమి కాట్రేనికోన



కాట్రేనికోన మండలం ప్రభుత్వ వైద్యశాల వద్ద జన ఔషధములపై జిఎస్టి తగ్గించడం పట్ల ప్రజలకు అవగాహన కార్యక్రమం లో భాగంగా జిఎస్టి మీటింగ్ ఏర్పాటు చేసిన గవర్నమెంట్ హాస్పటల్ డాక్టర్ శ్రావ్య, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శేషుబాబు. కార్యక్రమానికిముఖ్యఅతిథిగా పాల్గొన్న బిజెపి జిల్లా ట్రెజరర్ గంధి నానాజీ మాట్లాడుతూ జిఎస్టి తగ్గించిన కేంద్ర ప్రభుత్వానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి ధన్యవాదాలు తెలుపుతూ పేద ప్రజలకు మందులపై తగ్గించిన జీఎస్టీ వల్ల ఎంతో మేలు జరుగుతుందని ఇకపై ఆరోగ్య సంరక్షణ సులభతరం అని సూపర్ గిఫ్ట్ ఇచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం అని ఆయన అన్నారు. అనేక రకములైన వస్తువులపై జిఎస్టి తగ్గించడం జరిగిందని ఈ జీఎస్టీ తగ్గించడం వలన ప్రజలపై భారం తగ్గటమే కాకుండా వారి ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచే విధంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ చర్యలు తీసుకోవడం జరిగిందని ఆయన అన్నారు అలాగే మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ కి ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రావ్య ,శేషుబాబు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, రమణమ్మ, హెల్త్ సూపర్‌వైజర్, రమాలీ మోహన్ హెల్త్ సూపర్‌వైజర్ మరియు హాస్పిటల్ సిబ్బంది మరియు ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు


Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at sri lakshmi narasimha artprinters, H.NO. 28-5-257,housing board colony, Anantapur-515001, Andhra Pradesh.and Published from H.NO. 28-5-257,housing board colony, ANANTAPUR-515001, Andhra Pradesh. Editor : A.RAMAMOHANREDDY.RNI NO:APTEL/2023/90641, Cell: 9502116677

## అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం శోచనీయం
### -ప్లకార్డులతో టిడిపి నిరసన



ప్రజాభూమి, హిందూపురం టౌన్

చిత్తూరు జిల్లా దేవరకొండలో వైసీపీ సర్పంచ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని కాల్చి ధ్వంసం చేయడం శోచనీయమని టిడిపి నాయకులు పేర్కొన్నారు. అంబేద్కర్ విగ్రహాన్ని కాల్చి ధ్వంసం చేయడానికి నిరసిస్తూ గురువారం సాయంత్రం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. అంతకు ముందు అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలలు వేసి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత విగ్రహాన్ని ధ్వంసం చేయాలని చూసిన సర్పంచ్ ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, టిడిపి జిల్లా అధ్యక్షులు వడ్డే అంజనప్ప, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ గంగాధర్, టిడిపి పట్టణ అధ్యక్షులు వెంకటేష్, కౌన్సిలర్లు సతీష్ కుమార్, నాగేంద్రమ్మ, రాఘవేంద్ర, డైరెక్టర్లు పరిమళ, రామాంజనమ్మ, వెంకటలక్ష్మి టిడిపి నాయకులు మోద శివ, అమర్నాథ్, ఆర్ఎంఎస్ షఫీ, డైమండ్ బాబా తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ పథకంపై అవగాహన




ప్రజాభూమి,లేపాక్షి

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన సూపర్ జిఎస్టి, సూపర్ సేవింగ్స్ పథకంపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన టిడిపి మండల కన్వీనర్ అభిలాష్, మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్, బిజెపి అధ్యక్షులు నరసింహమూర్తి లతోపాటు వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన ఉద్యోగులు హాజరయ్యారు. సందర్భంగా కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల వారికి ఉపయోగపడే విధంగా ప్రధాని నరేంద్ర మోడీ జీఎస్టీని అమలు చేయడం జరిగిందన్నారు. జీఎస్టీ తగ్గింపు వల్ల చిరు ఉద్యోగులకు, మధ్యతరగతి కుటుంబాల ప్రజలకు చాలా ఉపయోగకరంగా ఉందని వారు పేర్కొన్నారు. జీఎస్టీ తగ్గింపుపై కలిగిన లాభాలను ప్రతి ఉద్యోగి ప్రజలకు వివరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు గోవిందు, షేక్షావలి, డిష్ మంజు, నరసింహమూర్తి, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

## బాణాసంచా ప్రమాదాలు సంభవించకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలి.
### జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ తో కలిసి అధికారులతో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి టెలీకాన్ఫెరెన్స్.


ప్రజా భూమి ఏలూరు జిల్లా ప్రతినిధి,



రానున్న దీపావళి పండుగ సందర్భంగా జిల్లాలో ఎటువంటి బాణాసంచా ప్రమాదాలు సంభవించకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి జిల్లాలో బాణాసంచా ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యలు, బాణాసంచా అనధికార తయారీ, నిల్వలు, అమ్మకాల నియంత్రణపై జిల్లా పోలీసు సూపరింటెండెంట్ కె. ప్రతాప్ శివ కిషోర్ లతో కలిసి అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ, జిల్లాలో ఎక్కడా బాణాసంచా ప్రమాదాలు జరగకుండా రెవిన్యూ, పోలీసు, ఫైర్, తదితర శాఖల అధికారులతో తనిఖీ బృందాలను ఏర్పాటుచేసి, జిల్లాలో లైసెన్స్ కలిగిన బాణాసంచా తయారీ, నిల్వ, అమ్మకాల షాపులను తనిఖీ చేసి, అక్కడ భద్రతా ఏర్పాట్లు, పరిసరాలలో నివాసిత గృహాలను పరిశీలించి నివేదిక సమర్పించాలన్నారు. అనధికార బాణాసంచా తయారీ, నిల్వలు, అమ్మకాలపై నిఘా పెట్టి వాటిని నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదాలకు ఆస్కారం ఉండే అగ్ని, షార్ట్ సర్క్యూట్ వంటివి జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్త చర్యలను దుకాణాదారులకు తెలియజేసి, వాటిని వారు ఏర్పాటుచేసుకునేలా చూడాలన్నారు. బాణాసంచా అమ్మే షాపులకు తాత్కాలిక లైసెన్స్ లు జారీ సమయంలో ఆయా షాపుల షాపు యజమానులు షాపుల వద్ద ప్రమాద నివారణకు ఖచ్చితంగా చర్యలు తీసుకునేలా చూడాలని, సదరు షాపులవద్ద ప్రమాదాల నివారణకు ఏర్పాట్లను పరిశీలించాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో ప్రజలందరూ దీపావళి పండుగ జరుపుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇతర ప్రాంతాల నుండి ఏలూరు జిల్లాకు రవాణా అయ్యే బాణాసంచా పై ప్రత్యేక నిఘా ఏర్పాటుచేయాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ ప్రజా రవాణా వాహనాలలో బాణాసంచా తరలించకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్టీసీ, ప్రైవేట్ రవాణా వాహనాలను చెక్ పోస్ట్ ల వద్ద తనిఖీలు నిర్వహించాలని, అనధికారికంగా బాణాసంచా రవాణా చేసేవారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా పోలీసు సూపరింటెండెంట్ కె.ప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ, గతంలో ఊరు శివారు ప్రాంతంలో బాణాసంచా తయారీకి అనుమతులు ఇచ్చినప్పటికీ, ప్రస్తుతం ఆయా ప్రాంతాలలో నివాసిత గృహాలు వచ్చివుంటాయని , అటువంటి సమయంలో బాణాసంచా తయారీ కేంద్రాలను ఆ నివాసిత ప్రాంతాల నుండి తరలించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. బాణాసంచా తయారీ, నిల్వ, అమ్మకం ప్రదేశాలలో ఆకస్మిక ప్రమాదాల సమయంలో భద్రతకు నీరు, ఇసుక వంటివి అందుబాటులో ఉండేలా వారికి తెలియజేయాలన్నారు. బాణాసంచా తయారీ, నిల్వ కేంద్రాలు ఒకేచోట ఉన్న సమయంలోవాటిని దూరంగా ఉంచేలా యజమానులకు తెలియజేయాలన్నారు. డిఆర్ఓ వి.విశ్వేశ్వరరావు, డిఎంహెచ్ఓ డా. పి.జె. అమృతం, జిల్లాఅగ్నిమాపక శాఖాధికారి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం
### స్పోర్ట్స్ కోటలో ఉద్యోగాలు కల్పన డైరెక్టర్ - కొవ్వాస్ జగదీశ్వరి

ప్రజా భూమి, జీలుగుమిల్లి



గత వైసిపి పాలకులు రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయించి రాష్ట్రాన్ని అప్పుల కుప్పలుగా మార్చి వేశారని కూటమి అధికారంలో వచ్చిన నాటి నుంచి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తుందని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కోవాసు జగదీశ్వరి అన్నారు. ఈ ప్రభుత్వం మహిళా సంక్షేమం దిశగా దీపం-2 పథకం ద్వారా మూడు గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నామని ప్రతి విద్యార్థికి నగదును అందజేస్తున్నామన్నారు. అలాగే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించామని అది సూపర్ హిట్ అయిందని ఈ సందర్భంగా డైరెక్టర్ తెలియజేశారు, ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు పెట్టిన మొదటి సంతకం డీఎస్సీ నిర్వహించడం అపాయింట్మెంట్ ఇవ్వడం జరిగినది తెలియజేశారు. స్పోర్ట్స్ కోటాలో ప్రభుత్వ ఉద్యోగాలు కూడా ఇవ్వడం జరిగినది, క్రీడాకారులకు ప్రోత్సాహకాలు ఈ కూటమి ప్రభుత్వంలోనే జరిగిందని డైరెక్టర్ హర్షం వ్యక్తం చేశారు.

## బాణాసంచా తయారీ, అనధికారిక అమ్మకాలు వంటివి జరిపితే కఠిన చర్యలు తప్పవు...
### బాణాసంచా అక్రమ నిల్వలు, అక్రమ తయారీలు గమనించిన వారు 112 ఫోన్ తెలియచేయండి.జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్.

ప్రజా భూమి ఏలూరు జిల్లా ప్రతినిధి



ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ రానున్న దీపావళి పండుగ నేపథ్యంలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఉండేలాగా ప్రజలకు పలు సూచనలు మరియు సలహాలను ఇచ్చినారు. ఈ సందర్భంగా ఏలూరు జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ఎవరైనా అక్రమముగా ప్రభుత్వం వారి యొక్క అనుమతులు లేకుండా బాణసంచా టపాసులను ఇళ్ల వద్ద గాని అనుమతి లేని ప్రదేశాలలో గాని రక్షణలో లేకుండా తయారు చేయడం గానీ నిలవల చేయడం గానీ చేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని, గత సంవత్సరంలో ఏలూరు జిల్లాలో జరిగిన ఒక పెద్ద సంఘటన ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తెలియజేస్తూ, ఉల్లిపాయలు బాంబులను వళ్ళో పెట్టుకొని మోటార్ సైకిల్ ప్రయాణం చేయడం వలన జరిగిన ప్రాణ నష్టం గురించి ఈ సందర్భంగా తెలియ చేసినారు. పండుగలను ప్రజలందరూ ఆనందంగా జరుపుకోవాలని పండగలను పురస్కరించుకొని ప్రజలకు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్త లను ప్రజలు తీసుకోవాలని, ఎవరైనా అక్రమ బాణ సంచా తయారీ కేంద్రాలను గాని అమ్మకాలను చేయరాదని అటువంటి సమాచారాన్ని ప్రజలు డయల్ 112 కు సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి యొక్క వివరాలను గోప్యంగా ఉంచుతామని, ప్రతి ఒక్కరూ ముందు జాగ్రత్తలను తీసుకుంటూ పండగలను సంతోషంగా జరుపుకోవాలని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ప్రజలకు హితవు పలికారు.

## ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యునిగా ఎంపికైన డా. కోలాటి చిన పెద్దిరాజు



ప్రజాభూమి ప్రతినిధి, పాలకొల్లు.

పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్ ఉత్తర్వుల ప్రకారం పాలకొల్లు పట్టణానికి చెందిన టెలికాం విశ్రాంత ఉద్యోగి కోలాటి చిన పెద్దిరాజు ను పశ్చిమగోదావరి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులుగా ఎంపిక అయినట్లు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారిణి ఎన్. అరుణ నుండి నియామక పత్రం అందుకున్నట్లు పత్రికా ప్రకటనలో తెలియ జేయడమైనది. ఈ కమిటీ జిల్లా కలెక్టర్ చైర్మన్ గానూ, సాంఘిక సంక్షేమ అధికారి మెంబరు కార్యదర్శి గానూ, ఇతర జిల్లా అధికారులు, డివిజనల్ ఉన్నతాధికారులు సభ్యులుగా ఉండి, పశ్చిమ గోదావరి జిల్లా పరిధిలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన ప్రజా సమస్యలను , రెవెన్యూ, పోలీస్, సాంఘిక సంక్షేమ తదితర శాఖల ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తుందనీ , నెల నెలా కొన్నీ, ప్రతి 3నెలలకూ రివ్యూ సమావేశాలు నిర్వహించడం ద్వారా ఆయా వర్గాలకు చెందిన సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయవలసిన బాధ్యతలు ఈ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ (డి వి ఎం సి) కలిగి ఉంటుంది. దీనికి సంబంధించిన విధి విధానాలు త్వరలో జరుగనున్న తొలి సమావేశం లో తెలియజేయడం జరుగుతోంది అని విలేకరులకు తెలియ జేయడమైనది. తన ఎంపిక కు సహకరించిన, పాలకొల్లు హ్యాట్రిక్ ఎమ్మెల్యే, రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ నిమ్మల రామానాయుడు కి, జిల్లా కలెక్టర్, మరియు నర్సాపురం సబ్ డివిజనల్ రెవెన్యూ అధికారి దాసి రాజు కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియ జేయడమైనది.

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీలు అంగర రామ్మోహన్ , మేకా శేషుబాబు , ఎస్సీ కమిషన్ మాజీ సభ్యులు చెల్లెం ఆనంద ప్రకాష్ , ఏ ఎం సి చైర్మన్ కోడి విజయభాస్కర్ , మండల తహసిల్దార్ వై. దుర్గా కిషోర్ , టిడిపి నాయకులు గండేటి వెంకటేశ్వరరావు , పెచ్చెట్టి బాబు , పాముల రజిని కుమార్ , మహమ్మద్ జానీ తదితరులు కోలాటి పెద్దిరాజు ను ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఔషదాలు, జీవిత, ఆరోగ్య భీమాలపై జీఎస్టీ తగ్గింపుపై ప్రజలకు అవగాహన కలిగించాలి...
### వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించాలి... కలెక్టర్ కె. వెట్రిసెల్వి.

ప్రజా భూమి ఏలూరు జిల్లా ప్రతినిధి



ఔషదాలు, జీవిత, ఆరోగ్య భీమాలపై జీఎస్టీ తగ్గింపుపై ప్రజలకు పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి 'సూపర్ జీఎస్టీ... సూపర్ సేవింగ్స్' మూడవ వారం కార్యక్రమాల నిర్వహణపై అధికారులతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు వినియోగించే ఔషదాలతోపాటు, కొన్ని ప్రధాన ఔషదాలు, జీవిత, ప్రమాద, ఆరోగ్య భీమాలపై జీఎస్టీ పూర్తిగా తొలగించారని, వీటిపై ప్రజలకు పూర్తిగా అవగాహన కలిగించేందుకు జిలాల్లోని పిహెచ్సి, సిహెచ్సి, ఏరియా ఆసుపత్రులలోను, మండల కేంద్రాలలోను అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అదేవిధంగా జీఎస్టీ ఫలాలు ద్వారా సామాన్య ప్రజలకు ఏ విధంగా ఉపయోగం కలుగుతుంది అనే అంశంపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించాలన్నారు. నిర్వహించిన కార్యక్రమాలకు సంబందించిన ఫోటోలు, సమాచారం జీఎస్టీ వెబ్సైట్ లో పొందుపరచాలన్నారు. మునిసిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గంట వ్యవధిలో మహిళా దొంగను పట్టుకున్న పెదపాడు పోలీసులు

ప్రజా భూమి పెదపాడు ప్రతినిధి

దొంగతనం కేసును గంటలోనే ఛేదించి ముద్దాయిని అరెస్టు చేసి బంగారపు గొలుసు స్వాధీన చేసుకొన్న బాధితురాలికి అప్పజెప్పిన పెదపాడు పోలీసులు. గురువారం రాత్రి 2:00 గంటల సమయంలో పెదపాడు మండలం పెదపాడు గ్రామంలో, యాదవ నగర్‌కు చెందిన వృద్ధురాలు అడ్డగర్ల సీతారావమ్మ ఇంట్లో ఒంటరిగా నిద్రిస్తున్న సమయంలో దొంగతనం జరిగింది. 25-30 సంవత్సరాల వయస్సు గల ఒక గుర్తు తెలియని మహిళ ఇంట్లోకి చొరబడి, బలవంతంగా ఆమె మెడలో గల నాలుగు తులాల బరువున్న బంగారు గొలుసును దొంగలించినట్లు ఫిర్యాదుదారు సీతారావమ్మ పెదపాడు పోలీస్ స్టేషన్ను ఆశ్రయించింది. ఎస్సై కట్టా శారద సతీష్, బాధితురాలు ఇచ్చిన రిపోర్ట్ ఆధారంగా, స్పందించికేసు ఛేధించిన, బాధితురాలికి న్యాయం చేశారు.కేవలం ఒక్క గంట వ్యవధిలోనే ఎస్ఐ ,సిబ్బంది కేసును ఛేదించారు. ఈ దొంగతనానికి పాల్పడిన నిందితురాలు దండసు లక్ష్మి ( భర్త జగదీష్, 27 సం., కొండా డోరలు కులం, కొండపేట, పెదపాడు గ్రామం)ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితురాలి వద్ద నుండి దొంగిలించబడిన బంగారు గొలుసును రికవరీ చేసి, ఫిర్యాదుదారు సీతా రావమ్మ సురక్షితంగా అందజేశారు.





## ప్రభుత్వాసుపత్రిలో సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ పై అవగాహన




ప్రజాభూమి, హిందూపురం టౌన్

పట్టణంలో స్థానిక ప్రభుత్వాసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డీఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ సూపర్ జీఎస్టీ ప్రజల ఆరోగ్యానికి పెద్ద ఊరట అని, ఆరోగ్యం, జీవితం కోసం సూపర్ ఆదా అని పేర్కొన్నారు. భారత ప్రభుత్వం జీఎస్టీ 2.0 సంస్కరణలు తీసుకొచ్చిందని తెలిపారు. ఆరోగ్య సేవలు చవకగా చేయడం, ప్రతి కుటుంబం బీమా సౌకర్యం పొందేలా చేయడం, ఈ జీఎస్టీ 2.0 సంస్కరణల వల్ల ప్రాణ రక్షక మందుల ధరలు తగ్గుతాయన్నారు. ఆరోగ్య, జీవిత బీమా తీసుకోవడం సులభం అవుతుందని, ఆస్పత్రులు, ల్యాబ్ లు, పరికరాలు చౌకగా తెచ్చుకోగలమని, సాధారణ మందులు, టెస్టింగ్ కిట్లు, ఔషధ తయారీ, బయో మెడికల్ వ్యర్థాల శుద్ధి, డ్రై ఫ్రూట్స్, డయాబెటిక్ ఫుడ్స్, కంటి ఆపరేషన్ పరికరాలు, వైద్య పరికరాల పైన 12% నుండి 5% వరకు తగ్గింపు ఉందన్నారు. 36 ప్రాణ రక్షక మందులపై పూర్తిగా జీఎస్టీ రద్దు, బీమాపై పన్ను పూర్తిగా రద్దు, జీవిత ఆరోగ్య బీమాపై జీఎస్టీ పూర్తిగా రద్దు అంటే ప్రతి పాలసీపై నేరుగా 18% ఆదా అవుతుందన్నారు. దీని వలన ఆరోగ్య రంగంలో పన్ను విధానం సులభతరమని, ఔషధ పరీక్ష రంగాల వ్యయాలు తగ్గుతాయని, దేశీయ ఉత్పత్తికి ప్రోత్సాహం లభిస్తుందని పేర్కొన్నారు. వినియోగదారులకు ధరల్లో తగ్గింపు స్పష్టంగా కనిపిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డ్రగ్ ఇన్స్ పెక్టర్ మాధవి, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ శ్రీదేవి, ఆర్.ఎం. ఓ. లక్ష్మీ రామ్ నాయక్, డ్రగ్ అండ్ కెమిస్ట్ అసోసియేషన్ సిబ్బంది, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లలను రక్షించుకుందాం...
### -బాలికా సంరక్షణ దినోత్సవ ర్యాలీ - మానవహారం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఆడపిల్లలను రక్షించుకోవడం, చదివించుకోవడం మన బాధ్యత అని వక్తలు పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని కస్తూరి బా గాంధీ పాఠశాల, ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలిక దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మున్సిపల్ చైర్మన్ డీఈ రమేష్ కుమార్, టూ టౌన్ సీఐ కరీం, ఐసిడిఎస్ సిడిపిఓ వరలక్ష్మి లు పాల్గొనగా, పట్టణంలో బాలికా సంరక్షణ పై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికల సంక్షేమం కోసం, వారి చదువుల కోసం భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన పథకం బేటీ బచావో, బేటీ పఢావో పథకాన్ని తీసుకు వచ్చిందని, పథకం యొక్క ప్రాథమిక లక్ష్యం యువతులను రక్షించడం, ఆదుకోవడం, విద్యను అందించడమన్నారు. దీనిపట్ల సమాజంలో అవగాహన పెరగాలన్నారు. బాల్య వివాహాలను నివారించడం, భ్రూణహత్యలను నివారించడం, గృహ హింసతో పాటు సంబంధిత శారీరక, మానసిక వేధింపుల నుంచి ఆడపిల్లలకు భద్రత కల్పించాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తాం
### -వార్డు పర్యటనలో మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

పట్టణంలోని నింకంపల్లి ప్రాంతంతో పాటు నేతాజీ నగర్ ప్రాంతాలలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు. గురువారం వార్డు పర్యటనలో భాగంగా మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునతో కలిసి చైర్మన్ ఆయా ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజల నుండి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ, స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సహకారంతో పట్టణ సమగ్రాభివృద్ధి కోసం రూ. 92 కోట్లు నిధులు మంజూరు కావడం జరిగాయన్నారు. ఈ నిధులతో ఆయా ప్రాంతాలలో ప్రజలకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ముస్తాక్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జే.పి.కే రాము, టిడిపి నాయకులు డైమండ్ బాబా, జబీవుల్లా, మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మదన్ కుమార్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జనార్ధన్, శానిటరీ ఇన్స్ పెక్టర్ నిజాముద్దీన్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ అంబికా

ప్రజాభూమి, అనంతపురము



ఇటీవల నూతన జిల్లా కలెక్టర్గా బాధ్యతలు చేపట్టిన ఓ.ఆనంద్ కు అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతపురం జిల్లా పరిషత్ ప్రాంగణంలోని డి పి ఆర్ సి సమావేశ భవనంలో జరిగిన దిశా సమావేశం అనంతరం నూతన కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన అనంతరం, జిల్లాకు సంబంధించి పలు రకాల అభివృద్ధి కార్యక్రమాలు, వివిధ సమస్యలపై కలెక్టర్కు ఎంపీ వివరించారు.

# ప్రజాభూమి

జనరల్ 14

శుక్రవారం , 10 అక్టోబర్, 2025


## తపాలా సేవలను వినియోగించుకోవాలి

### -ఘనంగా ప్రపంచ తపాలా దినోత్సవం

ప్రజాభూమి, హిందూపురం టౌన్




ప్రజల సౌకర్యార్థం తపాలా శాఖ అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ప్రధాన తపాల కార్యాలయ పర్యవేక్షకులు విజయ్ కుమార్ సూచించారు. గురువారం ప్రపంచ తపాలా దినోత్సవాన్ని పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ, 1874వ సంవత్సరం నుండి అక్టోబర్ 9వ తేదీన ప్రపంచ తపాల దినోత్సవం జరుపుకోవడం జరుగుతోందన్నారు. ఈ ఏడాది లోకల్ సర్వీసెస్ గ్లోబల్ రిచ్ గా గుర్తించడం జరిగిందన్నారు. హెడ్ పోస్టు మాస్టర్ మార్కండేయులు మాట్లాడుతూ, ఈ ఏడాది నుండి పోస్టల్ సేవలు, కార్యకలాపాలపై అవగాహన పెంచడానికి వివిధ కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు. ఇందులో భాగంగా పురవీధుల గుండా పోస్టల్ వాక్ చేయడం జరిగినది చెప్పారు. ఇందులో ప్రధాన తపాలా కార్యాలయ, డివిజన్ తపాలా కార్యాలయ సిబ్బందితో తపాలా పథకాలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించడం జరిగిందన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో భాగంగా ప్రధాన తపాలా కార్యాలయంలో ఉన్న ఆధార్ కేంద్రం ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు వారం రోజులు ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. అదే విధంగా ప్రజలకు ఎక్కువ వడ్డీ ఇచ్చే అనేక పథకాలు తపాలా కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయన్నారు. అన్ని వర్గాలకు, అన్ని వయసుల వారికి వేరువేరుగా పథకాలను భారత తపాలా శాఖ అమలు చేస్తున్నట్లు తెలిపారు. తపాలా శాఖ అమలు చేస్తున్న ఆయా పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తపాలా కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులపై కక్ష కట్టిన కూటమి ప్రభుత్వం

### -బలవంతపు భూ సేకరణ ఆపకపోతే ఆందోళనలో తీవ్రతరం చేస్తాం

### -ఆందోళనలో వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త దీపికా వేణురెడ్డి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



రైతుల సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయం అంటూ గొప్పలు చెబుతూ రైతులపై కూటమి ప్రభుత్వం కక్ష కట్టిందని వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త దీపికా వేణురెడ్డి ఆరోపించారు. హిందూపురం రూరల్ మండలంలో బలవంతపు భూ సేకరణను వ్యతిరేకిస్తూ వైసిపి ఆధ్వర్యంలో గురువారం ఆర్.అండ్.బి అతిథి గృహం నుంచి తహసిల్దార్ కార్యాలయం వరకు రైతులతో కలిసి వైసిపి నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపి, తహసిల్దార్ వెంకటేష్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా దీపికా వేణు రెడ్డి మాట్లాడుతూ, రైతుల నుంచి బలవంతంగా భూసేకరణ కార్యక్రమాన్ని చేపట్టడం ఎంతవరకు న్యాయమన్నారు. 2013 భూ సేకరణ చట్టం అనుసరించి గ్రామాల్లో గ్రామసభలను నిర్వహించి, రైతుల సమ్మతిస్తే మార్కెట్ ధర కన్నా అదనంగా మూడు నుంచి నాలుగు శాతం అధికంగా ధరను రైతులకు ఇచ్చి భూమిని తీసుకోవాల్సి ఉంది. అయితే ఈ చట్టాన్ని కూటమి ప్రభుత్వం విస్మరించి బలవంతంగా భూములను లాక్కోవడం ఎంతవరకు న్యాయమన్నారు. వెంటనే భూసేకరణ ఆపివేయాలని అన్నారు. లేనిపక్షంలో హిందూపురం రూరల్ మండలంలోని చలివెందల, రాచపల్లి, మీనకుంటపల్లి, బాలంపల్లి, చెర్లోపల్లి, జంగాలపల్లి, మలుగూరు, బీరేపల్లి గ్రామాల్లో ఉన్న రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు ధనాపురం వెంకటరామిరెడ్డి, వైసీపీ మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుమతి రెడ్డి తోపాటు వైసీపీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య, ఆరోగ్యం, పోషణకు కూటమి ప్రభుత్వం కృషి

### పేద విద్యార్థుల విద్య, సంక్షేమంపై సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :



అంబేద్కర్ గురుకులాలు, ఎస్సి సంక్షేమవసతి గృహాల్లో వాటర్ ఇన్ లైన్ క్లోరినేషన్, సివేజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్స్ ఏర్పాటుకు టాటా ట్రస్ట్ ముందుకొచ్చింది. గురువారం నాడు వెలగపూడి సచివాలయంలో టాటా ట్రస్ట్ ప్రతినిధులు రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డా. డోలా బాల వీరాంజనేయస్వామితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకులాలు, ఎస్సి సంక్షేమవసతి గృహాల్లో వాటర్ ఇన్ లైన్ క్లోరినేషన్, సివేజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్స్ ఏర్పాటు, గురుకులాలు, వసతి గృహాల్లో వంట మనుషులకు నాణ్యమైన ఆహారం తయారీపై శిక్షణ, జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్ కి టెక్నికల్ సపోర్ట్ కి టాటా ట్రస్ట్ సహకారం అందించే అంశంపై సుదీర్ఘంగా చర్చించారు. కుప్పం, కొండపి నియోజకవర్గాల్లోని గురుకుల పాఠశాలల్లో పైలట్ ప్రాజెక్ట్ గా సివేజ్ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని మంత్రి స్వామి కోరారు. ఈ సందర్భంగా మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ..... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సాంఘిక సంక్షేమ శాఖలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామన్నారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య , ఆరోగ్యం, పోషణకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పేద విద్యార్థుల విద్య, సంక్షేమంపై సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ పెట్టారని తెలిపారు. పేద విద్యార్థుల అభ్యున్నతే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు.

## జిల్లా వ్యాప్తంగా అగిన ఆర్టీసీ అద్దె బస్సులు...!!!

### -ఇబ్బందులు పడిన ప్రయాణికులు

### -డిఎం హామీ ఇచ్చిన సమ్మె విరమించని డ్రైవర్లు

### - అద్దె బస్సు డ్రైవర్లకు అండగా నిలచిన సిఐటియే నాయకులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



కడప జిల్లా ఆళ్లగడ్డ డిపోకు చెందిన అద్దె బస్సు డ్రైవర్ మహమ్మద్ ను గుడిపాడు వద్ద కె. హేమవర్ధన్ రాయితో తలపై దాడికి పాల్పడ్డాడు. ఈ దాడికి నిరసనగా గురువారం శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా అద్దె బస్సు డ్రైవర్లు నిరసనకు దిగి, బస్సులు నిలిపివేశారు. దీంతో హిందూపురం డిపోలో ఉన్న 35 బస్సులతో పాటు శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా 119 అద్దె బస్సులు ఒక్కసారిగా ఆగాయి.



దీంతో వివిధ ప్రాంతాల ప్రయాణికులు సకాలంలో బస్సులు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఒక్కసారిగా బస్సులను నిలిపి వేయడంతో ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు పడుతారని, మీ సమస్యలను పరిష్కరిస్తామని డిఎం శ్రీకాంత్ డ్రైవర్లకు సూచించినప్పటికి డ్రైవర్లు సమ్మె విరమించ లేదు. ఈ విషయం తెలుసుకున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు జెడ్ పి శ్రీనివాసులు, ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు హరి, జంగాలపల్లి పెద్దన్న, సిఐటియూ పట్టణ కన్వీనర్ రాములు అక్కడికి చేరుకొని వారితో సమస్యలను అడిగి తెలుసుకున్నా రు. అనంతరం వారు మాట్లాడుతూ, స్టేజీ లేకపోయినా అపమని అడిగితే డ్రైవర్ అపలేదని దాడి చేయడం దారుణమన్నారు. అద్దె బస్సు డ్రైవర్లపై జరిగే దాడుల గురించి డిపో అధికారులు, బస్సుల యజమానులు సైతం ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. అద్దె బస్సు డ్రైవర్లకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. అద్దె బస్సుల డ్రైవర్లకు ఆర్టీసీ అధికారులు భద్రత కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అద్దెబస్సు డ్రైవర్లను అర్టీసి డ్రైవర్లుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని స్వాగతిస్తున్నామని, అందుకు తగ్గట్లు నూతన బస్సులను ప్రవేశ పెట్టాలని కోరారు. డ్రైవర్లకు ప్రభుత్వ ఆర్టీసీ డ్రైవర్లతో పాటు వేతనాలు ఇవ్వాలని, పిఎఫ్. ఇఎస్ఐఐ కల్పించాలని, బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేసే దానికి డ్రైవర్లకు ఐడెంటిటీ కార్డు ఇవ్వాలని కోరారు. డ్రైవర్లు మాట్లాడుతూ, బస్సు పరిమితి 55 సీట్లు ఉంటే 70 నుండి 80 మంది వరకు ప్రయాణికులు ఉంటారని, దీంతో పాటు హిందూపురం-అనంతపురం మధ్యలో 11 స్టేజిలు ఉంటే అదనంగా మరో 15 నుంచి 20 స్టేజీలు ఉంటాయని, ఈ నేపథ్యంలో బస్సులకు మైలేజీలు ఎక్కడి నుంచి వస్తాయన్నారు. ఆర్టీసీ అధికారులు తమకు ఏమి సంబంధం లేదని చెబుతారని, అయితే చిన్న తప్పు చేసినా చర్యలు మాత్రం తీసుకొంటామని వేధిస్తారన్నారు. ఈ మధ్యనే కర్నూలు జిల్లా ఆత్మకూరు వద్ద అర్టీసీ డ్రైవర్ పై దాడికి పాల్పడ్డారని, పెనుకొండ వద్ద బస్సు అపక పోవడంతో డ్రైవర్లపై ప్రయాణికులు తీవ్ర దుర్భాషాలాడుతున్నారు. అలాగే పలుచోట్ల చిన్నచిన్న విషయాలకు కూడా డ్రైవర్ల పై ప్రయాణికులు విరుచుకుపడుతున్నారు. 55 మంది బస్సులో ప్రయాణించాల్సి ఉండగా 100, 120 మంది ప్రయాణికులు బస్సులలో ఎక్కుతున్నారని, ఏమైనా జరిగితే డ్రైవర్ పై కేసులు పెడుతున్నారని, దీంతో తమ కుటుంబాలు వీధిన పడుతున్నాయని, తమకు భద్రత కల్పించేంతవరకు బస్సులు తీయమన్నారు.

ఇబ్బందులు పడిన ప్రయాణికులు

హిందూపురం డిపోలో 35 అద్దె బస్సులు, 55 ఆర్టీసీ బస్సులు ఉన్నాయి. ఒక్కసారిగా 35 బస్సులు అగిపోయాయి. దీంతో ప్రధానంగా హిందూపుర -కదిరి, హిందూపురం-అనంతపురం, హిందూపురం-ధర్మవరం తదితర ప్రాంతాలకు వెళ్లాల్సిన ప్రయాణికులు బస్సులు లేక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఆర్టీసీ బస్టాండ్ అవరణలో పూర్తి స్థాయిలో కుర్చీలు లేక పోవడంతో బయట అరుగు మీద చంటి బిడ్డలను కూర్చోబెట్టుకున్నారు. వృద్ధులు ఎక్కువ సేపు నిలబడక వారి బ్యాగుల మీద ఎండలోనే కూర్చోన్నారు. ఇదే విధంగానే శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా ఒక్కసారిగా 119 అద్దె బస్సులు అగి పోవడంతో వివిధ ప్రాంతాలకు వెళ్లాల్సిన ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

## అక్టోబరు 12 నుండి 14వ తేదీ వరకు శ్రీ కోదండరామాలయంలో పవిత్రోత్సవాలు..!

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:



చంద్రగిరిలోని శ్రీ కోదండరామస్వామి వారి ఆలయంలో అక్టోబరు 12 నుండి 14వ తేదీ వరకు పవిత్రోత్సవాలు వైభవంగా జరుగనున్నాయి. అక్టోబరు 11న సాయంత్రం 6 గంటలకు అంకురార్పణతో ఈ ఉత్సవాలు శాస్త్రోక్తంగా ప్రారంభమవుతాయి.వైదిక సంప్రదాయం ప్రకారం జాతాశౌచం, మృతాశౌచం వంటి వేళల్లో ఆలయ ప్రవేశం నిషిద్ధం. అయినా యాత్రికుల వల్లగానీ, సిబ్బంది వల్ల గానీ దోషాలు జరుగుతుంటాయి. వాటివల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా నివారించేందుకు పవిత్రోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. ఈ పవిత్రోత్సవాలలో ఆలయ శుద్ధి, పుణ్యాహవచనం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు.అక్టోబరు 12వ తేదీ ఉదయం 7 నుండి 9 గంటల వరకు చతుస్థానార్చన, పవిత్రప్రతిష్ఠ, సాయంత్రం వైదిక కార్యక్రమాలు జరుగనున్నాయి.

అక్టోబరు 13న ఉదయం 7 నుండి 9 గంటల వరకు యాగశాలలో వైదిక కార్యక్రమాలు, ఉదయం 9 నుండి 10 గంటల వరకు పవిత్రసమర్పణ, సాయంత్రం పవిత్ర హెూమాలు నిర్వహిస్తారు. అక్టోబరు 14న ఉదయం 10.30 గంటలకు మహా పూర్ణాహూతి, కుంభప్రోక్షణ, పవిత్ర విసర్జన, స్నపన తిరుమంజనం, చక్రస్నానం సాయంత్రం 6 గంటలకు వీధి ఉత్సవం నిర్వహించనున్నారు.గృహస్తులు(ఇద్దరు) రూ.200/- చెల్లించి పవిత్రోత్సవాల ఆర్జితసేవలో పాల్గొనవచ్చు. గృహస్తులకు ఒక పవిత్రం, స్వామివారి తీర్థప్రసాదాలు బహుమానంగా అందజేస్తారు.

### చిన్న శంకర్ల పూడి అభయాంజనేయ స్వామికి గుడికి గ్రానైట్ వేయడానికి ఎమ్మెల్యే సత్య ప్రభ లక్ష 25 వేల రూపాయలు ఆర్థిక సహాయం.

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



ప్రత్తిపాడు మండలంలోని చిన శంకర్లపూడి గ్రామంలో భక్తి నిర్మాణం జరుగుతున్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి ఆలయం అభివృద్ధి కార్యక్రమాలకు శాసన సభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా తమ ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆలయ నిర్మాణంలో భాగంగా గ్రానైట్ వేయుటకు అవసరమైన నిధుల కోసం ఎమ్మెల్యే ముందుకు వచ్చి, రూ.1,25,000/- (ఒక లక్ష ఇరవై ఐదు వేల రూపాయలు) సహాయం అందజేశారు. ఈ మొత్తం పెద శంకర్లపూడి గ్రామంలోని టీడీపీ కార్యాలయంలో, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యుల సమక్షంలో అందజేశారు..ఆ సందర్భంలో కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలుపుతూ, ఆమె చూపిన దాతృత్వం, భక్తి భావం మరియు ఆలయ నిర్మాణం పట్ల చూపిన ప్రోత్సాహానికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఐ & పి ఆర్ డైరెక్టర్ గా విశ్వనాథన్ నియామకం

అమరావతి ప్రజాభూమి,



రాష్ట్ర సమాచారశాఖ డైరెక్టర్ గా కేఎస్ విశ్వనాథన్ ను ప్రభుత్వం నియమించింది. గతంలో ఈ పోస్టులో పనిచేసిన హిమాన్షశుక్లాను నెల్లూరు జిల్లా కలెక్టర్ గా బదిలీ చేయడంతో.. ఆయన స్థానంలో తాత్కాలికంగా ప్రఖరైజైన్ కు బాధ్యతలు అప్పగించింది.అయితే..కీలకమైన సమాచారశాఖ డైరెక్టర్ గా మరో యువ అధికారిని ప్రభుత్వం నియమించింది.

## శ్రీ రాట్నాలమ్మ అమ్మవారి దేవస్థానం నూతన ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం

### ప్రమాణ స్వీకార మహెూత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే చింతమనేని

దెందులూరు ప్రజా భూమి ప్రతినిధి:



రాట్నాలకుంట లోని శ్రీ రాట్నాలమ్మ అమ్మవారి దేవస్థానంలో జరిగిన నూతన ఆలయ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆధ్యాత్మిక సేవా భావన పెంపొందేలా పలు చర్యలు చేపట్టడంతో పాటు ఆలయ అభివృద్ధికి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు చేపట్టిన ప్రత్యేక చర్యలను వివరించారు. అదేవిధంగా ఎంతో ఆధ్యాత్మిక పేరు కలిగిన రాత్నాలకుంట గ్రామం దగ్గర గత వైసీపీ ప్రభుత్వంలో మూడు షిఫ్టుల్లో కోడిపందాలు, మూడు షిఫ్టులో పేకాట శిబిరాలు నడిపి అసాంఘిక కార్యక్రమాలు విచ్చలవిడిగా నిర్వహించిన వైసీపీ నాయకుల తీరును ప్రజల సమక్షంలో నిలదీశారు.

ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కి ఆలయ నూతన కమిటీ చైర్మన్ మన్నే శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కమిటీ బృందం మరియు స్థానిక ప్రజాప్రతినిధులు కూటమి నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం అంతరాలయంలోని శ్రీ రాట్నాలమ్మ అమ్మవారికి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రత్యేకంగా కుంకుమ పూజలు నిర్వహించారు. పూజల అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలను, చిత్రపటాలను, ఆలయ అర్చకులు నిర్వాహకులు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కి అందజేసి శాలువాలతో సత్కరించారు.ఆలయ మండపంలో నూతన ట్రస్ట్ బోర్డు సభ్యుల చేత ఎమ్మెల్యే ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "త్వరలో శ్రీరాట్నాలమ్మ దేవస్థానం ఆధ్వర్యంలో పేద జంటలకు సామూహిక వివాహాలు నిర్వహిస్తాం అని, ఎన్ని వందల మందికి అయినా, ఉచితంగా తాళిబొట్టు అందిస్తాం, కుల మతాలకు అతీతంగా వారి వారి సాంప్రదాయ పద్ధతుల్లో హిందువులకు వేద పండితుల ఆధ్వర్యంలో, ముస్లింలకు మౌజాన్ ఆధ్వర్యంలో, క్రైస్తవ జంటలకు పాస్టర్ ల అధ్వర్యంలో ఖర్చు మొత్తం మేమే భరించి అంగరంగ వైభవంగా సామూహిక కల్యాణాలు జరిపిస్తాం అని తెలిపారు. తమ బిడ్డల పెళ్లి ఖర్చుల కోసం ఆందోళన చెందే పేద తల్లిదండ్రులకు, వారి కుటుంబాలకు అండగా ఉంటాం అని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. ఉసురు తగిలి జగన్ ఈరోజు పతనమయ్యారని ఎమ్మెల్యే తెలిపారు.తన విజయంలో తన పాత్ర నామ మాత్రమే అని గతంలో వైసిపి నాయకులు చేసిన రాక్షస అరాచక అక్రమ పాలలను చూసి గ్రామ గ్రామాల ప్రజల స్వచ్ఛందంగా తరలివచ్చి తమ సొంత చెమటను రక్తాన్ని చిందించి సంపాదించిన ప్రతి రూపాయిని ఖర్చు చేస్తూ ప్రతి ఒక్క గ్రామస్తులు తానే ఒక చింతమనేని ప్రభాకర్ అనే విధంగా ఓట్లను అభ్యర్థిస్తూ ఎన్నికల ప్రచారాలు నిర్వహించి తనకు ఇంత గొప్ప విజయాన్ని అందించారు అని ఈ విషయం ప్రతి ఒక్కరు కూడా గమనించాలని తెలిపారు.శ్రీ రాట్నాలమ్మ అమ్మవారి ఆలయాన్ని అభివృద్ధి చేయడం కోసం 2014 19 సాయి సమయంలో అప్పటి దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు సహకారంతో ఆలయ అభివృద్ధికి శంకుస్థాపన నిర్వహించడం జరిగిందని ఆనాటి నుంచి ఆలయ అభివృద్ధి ముందుకు సాగడానికి అన్ని విధాల దోహదపడుతున్నామని తెలిపారు. అదేవిధంగా ఇప్పుడు కూడా అమ్మవారి ఆలయాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తూ భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందించే లక్ష్యంగా ఒక నిజాయితీ గలిగిన వ్యక్తిని ట్రస్ట్ బోర్డు చైర్మన్గా మెంబర్లుగా నియమించడం జరిగిందని తెలిపారు.

రత్నాల కుంట వచ్చే భక్తులకు ట్రాఫిక్ సమస్య కొంత ఇబ్బందికరంగా మారిందని అందుకు పరిష్కరించేందుకు నూతన మార్గాన్ని ఏర్పాటు చేయడానికి 24 గంటల్లో శంకుస్థాపన కార్యక్రమం చేయడంతో పాటు రాబోయే మరో 20 రోజుల్లో గ్రావెల్ పోసి రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపడతామని అదేవిధంగా ఆలయం వద్ద రద్దీని నియంత్రించేందుకు ప్రత్యేకమైన భారీకేడ్ల విధానాన్ని కూడా అమలు చేయబోతున్నట్లు, అతి తక్కువ ధరలకే షెడ్లను భక్తులకు అందిస్తూ ఆలయం వద్ద ఆధ్యాత్మిక చింతన తప్ప వ్యాపార వాణిజ్య ఆలోచన దృక్పథాన్ని తొలగించేందుకు కృషి చేస్తామని దెందులూరు ఎమ్మెల్యే ప్రభాకర్ తెలిపారుఈ సందర్భంగా 16 లక్షల రూపాయలను వెచ్చించి అమ్మవారికి వెండి తాపడం చేయించిన దెందులూరు మండలం సోమవరపాడు గ్రామ వాస్తవ్యులైన అన్నే శివకృష్ణ ని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో దెందులూరు ఏఎంసి చైర్మన్ శ్రీమతి గారపాటి రామసీత , బీజేపీ జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్ , పలు కార్పొరేషన్ల డైరెక్టర్లు, నామినేటెడ్ పదవుల గ్రహీతలు సహా పలువురు ప్రజా ప్రతినిధులు, సహకార సొసైటీల చైర్మన్లు, మండల పార్టీల అధ్యక్షులు, గ్రామ పార్టీల అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇన్చార్జిలుతో పాటు పలువురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఈ నెల 13-19 వరకు షాపింగ్ ఫెస్టివల్

### - సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు

### - జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాల్లో భాగంగా ఈ నెల 13-19వ తేదీ వరకు విజయవాడలో షాపింగ్ ఫెస్టివల్ నిర్వహించనున్నామని.. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సమన్వయ శాఖల అధికారులు కృషిచేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అన్నారు.గురువారం కలెక్టర్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జేసీ ఇలక్కియ.. జాయింట్ కమిషనర్ (జీఎస్టీ) ఎస్.ప్రశాంత్ కుమార్‌తో కలిసి వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు చేకూరే ప్రయోజనాలపై పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని.. ఇందులో భాగంగా జీఎస్టీ తగ్గుదల ప్రభావమున్న వస్తువుల స్టాళ్లతో షాపింగ్ ఫెస్టివల్ నిర్వహించడం జరుగుతుందన్నారు. డీఆర్‌డీఏ, యూసీడీ ద్వారా కూడా కొన్ని స్టాళ్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సరైన వేదిక గుర్తింపు, స్టాళ్ల ఏర్పాటుకు అవసరమైన సౌకర్యాల కల్పన, సాంస్కృతిక కార్యక్రమాలు తదితరాలను ప్రణాళికాయుతంగా చేపట్టి కార్యక్రమం సజావుగా జరిగేలా చూడాలని జేసీ ఇలక్కియ ఆదేశించారు.సమావేశంలో డీఈవో యూవీ సుబ్బారావు, జిల్లా పరిశ్రమల అధికారి పి.వెంకటరావు, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, యూసీడీ పీవో పి.వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.




Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at sri lakshmi narasimha artprinters, H.NO. 28-5-257,housing board colony, Anantapur-515001, Andhra Pradesh.and Published from H.NO. 28-5-257,housing board colony, ANANTAPUR-515001, Andhra Pradesh. Editor : A.RAMAMOHANREDDY.RNI NO:APTEL/2023/90641, Cell: 9502116677